ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, డిసెంబర్ 10, 2025 | సంపుటి - 22 | సంచిక 79 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

# రాష్ట్ర అభివృద్ధికి ఊతం

## సీఎం రేవంత్ సమక్షంలో కంపెనీల ఒప్పందాలు

- రెండో రోజు పెట్టుబడుల వెల్లువ
- ఫుడ్ ప్రాసెసింగ్ డేటాసెంటర్లు
- ఫార్మా సెక్టార్ క్లీన్ ఎనర్జీ లో భారీ ప్రాజెక్టులు
- సీఎం కార్యాలయం వెల్లడి

## రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు



**తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు.**

**తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూరాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటించాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి.**

**హైదరాబాద్,డిసెంబర్9(నినాదం):**

తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ రెండో రోజు భారీ పెట్టుబడులు సమకూరాయి. వివిధ కంపెనీలు తమ పెట్టుబడులను ప్రకటించాయి. ఈ మేరకు సిఎం రేవంత్ సమక్షంలో పలు ఒప్పందాలు సాగాయి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుస సమావేశాలతో సీఎం రేవంత్‌రెడ్డి బిజీ బిజీగా ఉన్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్, గ్రూప్ ప్రెసిడెంట్ రాకేశ్ స్వామి సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్‌షా గోద్రెజ్ సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్ఎంసీజీ, రియల్‌ఎస్టేట్, ఆయిల్‌పామ్ విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి కనబరిచింది.

## సినీ పరిశ్రమలకు అండదండలు

### అన్ని రకాల సౌకర్యాల కల్పనకు సిద్ధం

2

### సినీ ప్రముఖులతో భేటీలో సీఎం రేవంత్ రెడ్డి

# అందుబాటులో గృహ నిర్మాణ విధానం - 2047

- ప్రతి కుటుంబానికి సొంతిల్లు ప్రభుత్వ సంకల్పం
- గృహ నిర్మాణంపై సమగ్ర విధానం రూపకల్పన
- ఔటర్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రోడ్డు మధ్యలో అఫర్డ్ బుల్ హౌసింగ్
- రాష్ట్రంలో ప్రాంతాల వారీగా వ్యూహాలు
- సమ్మిట్‌లోసరికొత్త ఆలోచనలకు స్వాగతం పలికిన
- రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఉన్నతమైన ప్రమాణాలతో నివసించేందుకు అనువైన సొంత ఇంటి వసతిని కల్పించాలన్నది ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలకు అనువుగా ఉండే ధరల్లో ఉండేట్లుగా ఒక సమగ్ర విధాన రూపకల్పనకు తెలంగాణా రైజింగ్ 2047 – గ్లోబల్ సమ్మిట్ చక్కటి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

# నన్ను కూర్చోబెట్టేది ఎవరు?

**మా వల్లే వందేమాతరానికి అన్యాయం**
**కాంగ్రెస్‌వి బుజ్జగింపు రాజకీయాలు**
**ప్రతిపక్షాలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్**
**లోక్‌సభలో సహనం కోల్పోయిన రక్షణ మంత్రి**



2

**న్యూఢిల్లీ,డిసెంబర్9(నినాదం):**

లోక్‌సభలో 'వందేమాతరం' గీతంపై జరిగిన చర్చ తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. చర్చ సందరరేగా తన ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగలడంతో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ''నన్ను కూర్చోబెట్టేది ఎవరు? ఎవరు కూర్చోబెడతారు?'' అంటూ వారిపై విరుచుకుపడ్డారు. ''ఏం మాట్లాడుతున్నారు మీరు... కూర్చోండి!'' అని గట్టిగా హెచ్చరించారు. స్పీకర్ ఓం బిర్లా జోక్యం చేసుకుని సభ్యులను శాంతపరచాల్సి వచ్చింది.

# జపాన్‌లో భారీ భూకంపం

- రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు
- భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు
- సునామీ హెచ్చరికలు జారీ!



**హొక్కైడో, డిసెంబర్9(నినాదం):**

జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోదైంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి.

6

# తెలంగాణలో చలి పంజా

- గణనీయంగా పెరిగిన చలి తీవ్రత
- సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు



**హైదరాబాద్,డిసెంబర్9(నినాదం):**

తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ఠ ఉష్ో?గ్రతలు సాధారణం కంటే 3–4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష' ఉష్ణోగ్రత సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి.

6

# ప్రయాణికుల సమస్యలపై ఆరాతీయండి

- ఉన్నతాధికారులకు కేంద్ర మంత్రి ఆదేశం
- ఇండిగో సంక్షోభంపై మంత్రి రామ్మోహన్ దృష్టి
- ఎయిర్‌పోర్టులకు ప్రత్యేక బృందాల తరలింపు
- కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం



**న్యూఢిల్లీ, (నినాదం):**

ఇండిగో విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల కార్యకలాపాలపై 24 గంటల సమీక్షను ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులను ప్రధాన విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన వెల్లడించారు.

2

# స్కూళ్లకు 6 రోజుల సెలవు

ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం నిర్ణయం



# భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

- మైక్రోసాఫ్ట్ సిఇవో సత్య నాదెళ్ల ప్రకటన
- ప్రధాని మోడీతో భేటీలో పలు అంశాలపై చర్చ
- స్వాగతించిన ప్రధాని

**న్యూఢిల్లీ,డిసెంబర్9(నినాదం):**

2



మైక్రోసాఫ్ట్ అధినేత సత్య నాదెళ్ల మంగళవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడిన ఇండియాలో పెడుతున్నట్లు సత్య నాదెళ్ల ప్రకటించారు. ఇది భారతదేశ ఆశయాలకు మద్దతు ఇస్తుందని చెప్పారు. భారతదేశ ఎఐ ఫస్ట్ ఫ్యూచర్' నిర్మించేందుకు, డెవలప్ చేసేందుకు శ్రీ17.5 బిలియన్లు అంటే రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టడానికి కట్టుబడి ఉన్నట్లు వెల్లడిరచారు. భారతదేశం ఎఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు సత్యానాదెళ్ల ప్రధాని నరేంద్రమోడీకి థాంక్స్ చెప్పారు. ఆసియాలోనే మైక్రోసాఫ్ట్ అతిపెద్ద పెట్టుబడి లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన చెప్పారు. మోడీతో మీటింగ్ గురించి నాదెళ్ల ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'భారతదేశ ఏఐ అవకాశంపై స్ఫూర్తిదాయకమైన సంభాషణలకు ప్రధాని నరేంద్రమోడీకి ధన్యవాదాలు, దేశ ఆశయాలకు మద్దతు ఇవ్వడానికి, ఇండియా ఏఐ ఫస్ట్ ఫ్యూచర్‌కు అవసరమైన మౌలికసదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను నిర్మించడంలో సహాయపడటానికి జాశ్రీ17.5 బిలియన్ల పెట్టుబడి నిబద్ధతకు కట్టుబడి ఉన్నామని అన్నారు.

# గులాబీలో పంచాయితీ

- నందాతండాలో బిఆర్ఎస్ వర్సెస్ బిఆర్ఎస్..
- పార్టీ బలం నాకంటే నాకంటూ ఇద్దరు అభ్యర్థుల పోటాపోటీ..
- బలరాంకు మద్దతుగా మాజీ మంత్రి వనమా..
- జయరాంకు మద్దతుగ జిల్లా అధ్యక్షులు రేగా ప్రచారం!?
- గందరగోళంలో కార్యకర్తలు.. ఓటు ఎటో తెలియక అయోమయం..
- పక్క పార్టీలకు ప్లస్ కానున్న పంచాయితీ!

6



**రెండు వేరు వేరు పార్టీల మధ్య పోటీ ఉండడం సహజం.. కానీ ఈ పంచాయతీలో మాత్రం ఒకే పార్టీ అభ్యర్థుల మధ్య వార్ నడుస్తోంది. రెండు కోతుల కొట్లాటలో పిల్లికి పండుగ అయినట్టు సొంత పార్టీ అభ్యర్థుల పంచాయితీ పక్క పార్టీలకు ప్లస్ కానున్నదా..!! అంటే అవుననే సమాధానాలు నందాతండా పంచాయతీ నుండి వినిపిస్తున్నాయి. అధికారం కోల్పోయి డీలా పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల వేళ కలిసికట్టుగా ఉండి పార్టీ సంస్థాగత నిర్మాణం పటిష్టం చేయాల్సింది పోయి పంతాలకు పోయి పరువు తీసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.**

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్9(నినాదం):**

చుంచుపల్లి మండల పరిధిలోని నందాతండా పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతు నాకంటే నాకంటూ ఇద్దరు అభ్యర్థులు బరిలో నిలిచి ముమ్మరంగా ప్రచారం సైతం చేసుకుంటున్నారు. మాలోత్ బలరాంకు మాజీ మంత్రి వనమా మద్దతు నిచ్చి ప్రచారం సైతం చేయగా, మరొక అభ్యర్థి మూడు జయరాం కు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నేడు ప్రచారం చేయనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో మరోసారి పంచాయతీ ఎన్నికల సాక్షిగా వనమా వర్సెస్ రేగా విభేదాలు బయటపడ్డాయని సొంత పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.

# రెవెన్యూ సేవలను మరింత సులభతరం

- రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు
- ఆటో మ్యుటేషన్ జరగాల్సిందే
- 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి
- రెవెన్యూ అధికారులతో సమీక్షలో సిఎం చంద్రబాబు
- పాస్‌పోర్ట్ తరహా కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి

5

రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధి కారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు.



# ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

- ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్
- విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన

**మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు.**

5

# శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం ఏర్పాటు

# సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

- ఓటమి భయంతో ఘాతుకం
- సంగారెడ్డి జిల్లాలో ఘటన

2

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ తీవ్ర ఒత్తిడితో కూడిన వాతావరణంలో సాగుతోంది. ఈ క్రమంలో పలుచోట్ల విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. సంగారెడ్డి, రంగారెడ్డి జిల్లాల్లో ముగ్గురు అభ్యర్థులు మృతి చెందగా, సిద్దిపేట జిల్లాలో ఓ అభ్యర్థిపై కేసు నమోదైంది. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిప్పడ్‌పల్లి గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్న సీహెచ్ రాజు (36) ఆత్మహత్య చేసుకున్నారు.



## స్కూళ్లకు 6 రోజుల సెలవు

**హైదరాబాద్,డిసెంబర్9(నినాదం):**

తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల కారణంగా పాఠశాలలకు వరుస సెలవులు లభించనున్నాయి. ఎన్నికల పోలింగ్ కేంద్రాలను పాఠశాలల్లో ఏర్పాటు చేస్తుండటంతో, ప్రభుత్వం పలు దఫాలుగా సెలవులు ప్రకటించింది. దీంతో ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలోని విద్యార్థులు, ఉపాధ్యాయులకు సుమారు ఆరు రోజుల పాటు విరామం దొరకనుంది. తొలి విడత పోలింగ్ నిర్వహణ, ఏర్పాట్ల కోసం జనవరి 10, 11 తేదీల్లో పాఠశాలలకు సెలవులు ఇస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. ఇక రెండో విడత ఎన్నికల పోలింగ్ జనవరి 13, 14 తేదీల్లో జరగనుండగా, ఆ రోజులు రెండో శనివారం, ఆదివారం కావడంతో అవి సాధారణ సెలవులుగా కలిసివచ్చాయి. అనంతరం మూడో విడత పోలింగ్ సందరరేగా జనవరి 16, 17 తేదీల్లో కూడా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయడం, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడం కోసం ఈ నిర?యం తీసుకున్నారు. మరోవైపు, పోలింగ్ జరిగే ప్రాంతాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో పాటు కార్మికులకు సైతం వేతనంతో కూడిన సెలవు ఇవ్వాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.

## సినీ పరిశ్రమలకు అండదండలు

**హైదరాబాద్,డిసెంబర్9(నినాదం):**

స్క్రిప్ట్‌తో వస్తే సినిమా పూర్తి చేసుకుని వెళ్లేలా రాష్ట్ర ప్రభుత్వం సినీ పరిశ్రమని ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందని టాలీవుడ్ ప్రముఖులకు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో మంగళవారం సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో సినీ ఇండస్ట్రీ అభివృద్ధికి కావాల్సిన అన్నిరకాల సౌకర్యాలను కల్పించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఫ్యూచర్ సిటీలో స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని ఈ సందర్భంగా వారికి సీఎం వివరించారు. 24 క్రాఫ్ట్స్‌లో సినిమా ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా స్థానికులకు శిక్షణ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని వారికి సీఎం రేవంత్ సూచించారు. ఫ్యూచర్ సిటీలో స్టూడియోలను ఏర్పాటు చేసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ వివరించారు. సీఎం రేవంత్‌తో సమావేశమైన వారిలో చిరంజీవి, అజయ్ దేవగన్ అల్లు అరవింద్, సురేష్ బాబు, దిల్ రాజు, నటులు జెనీలియా, అక్కినేని అమలతోపాటు పలువురు టాలీవుడ్, బాలీవుడ్ ప్రముఖులు ఉన్నారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితోపాటు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. సోమవారం ప్రారంభమైన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 నేటితో అంటే.. మంగళవారంతో ముగియనుంది.

## నన్ను కూర్చోబెట్టేది ఎవరు?


సోమవారం లోక్‌సభలో 'వందేమాతరం' అంశంపై చర్చ జరిగింది. ఈ సందరరేగా రాజ్‌నాథ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తన బుజ్జగింపు రాజకీయాల కోసం జాతీయ గీతమైన 'వందేమాతరం'ను ముక్కలు చేసిందని తీవ్ర ఆరోపణలు చేశారు. జవహర్‌లాల్ నెహ్రూ కాలం నుంచే ఈ అన్యాయం మొదలైందని విమర్శించారు. వందేమాతరం గీతానికి జరిగిన అన్యాయం కేవలం ఒక పాటకు మాత్రమే కాదని, యావత్ స్వతంత్ర భారత ప్రజలకు జరిగిందని ఆయన అన్నారు. అంతకు ముందు, ప్రధాని నరేంద్ర మోదీ ఈ చర్చను ప్రారంభిస్తూ వందేమాతరం 150 ఏళ్లు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మకమని అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ఈ గీతం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. వందేమాతరం వందేళ్లు పూర్తి చేసుకున్న సమయంలో కాంగ్రెస్ దేశంలో ఎమర్జెన్సీ విధించి రాజ్యాంగాన్ని అణచివేసిందని విమర్శించారు. ఈ చర్చపై కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ వాద్రా స్పందించారు. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలను ద ృష్టిలో పెట్టుకునే బీజేపీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చిందని, ప్రజా సమస్యల నుంచి ద ృష్టి మళ్లించే ప్రయత్నమే ఇదని ఆరోపించారు. నెహ్రూను విమర్శించడానికి సమయం కేటాయించడం మానేసి, ప్రజా సమస్యలపై పార్లమెంట్‌లో చర్చించాలని ఆమె సూచించారు.

## సర్పంచ్ అభ్యర్థి ఆత్మహత్య

ఎన్నికల్లో ఓడిపోతాననే ఆందోళనతో, నమ్మినవాళ్లే ప్రచారానికి రావడం లేదన్న మనోవేదనతో ఆయన చెట్టుకు ఉరేసుకుని మరణించారు. ఆదివారం రాత్రి తోటి అయ్యప్ప స్వాములతో తన ఆవేదన పంచుకోగా, వారు ధైర్యం చెప్పినప్పటికీ సోమవారం ఉదయం ఆయన విగతజీవిగా కనిపించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మరో ఘటనలో రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలం మంచర్లగూడలో 8వ వార్డుకు పోటీ చేస్తున్న పల్లె లత (42) ప్రచారం నిర్వహిస్తుండగా గుండె నొప్పితో కుప్పకూలిపోయారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కన్ను మూశారు. అలాగే, సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలో 8వ వార్డు అభ్యర్థి కొత్తొల్ల పద్మారావు (50) ఆదివారం రాత్రి ప్రచారం ముగించుకుని ఇంటికి వెళ్లారు. అర్ధరాత్రి నిద్రలోనే గుండెపోటుతో మ ృతి చెందారు. ఆయన మరణంతో ఆ వార్డులో పోటీలో ఉన్న అభ్యర్థుల సంఖ్య రెండుకు చేరిందని, ఎన్నికలకు ఎలాంటి ఆటంకం లేదని అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం వంగపల్లిలో సర్పంచ్ అభ్యర్థి చల్ల కమలాకర్ రెడ్డి బాండ్ పేపర్‌పై హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారని పేర్కొంటూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినందుకు ఆయనపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడిరచారు.

## భారత్‌లో రూ. 1.5 లక్షల కోట్లు పెట్టుబడి

గూగుల్, అమెజాన్ కూడా భారత్‌లో డేటా సెంటర్లు, ఏఐ హబ్‌ల ఏర్పాటులో బిలియన్ డాలర్లు పెట్టుబడులు పెడుతున్నట్లు ప్రకటించాయి. అక్టోబర్‌లో గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ ప్రధాని మోడీతో భేటీ అయ్యారు. ఏపీలోని విశాఖపట్నంలో ఏఐ హబ్ కోసం 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి ప్రణాళికను వెల్లడిరచారు. ప్రముఖ టెక్నాలజీ సంస్థ మైక్రోసాఫ్ట్ భారత్‌లో భారీ పెట్టుబడి పెట్టనుంది. భారత్ తన ఏఐ లక్ష్యాలను చేరుకోవడానికి 17.5 బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టనున్నట్లు కంపెనీ సీఈఓ సత్య నాదెళ్ల ప్రకటించారు. ప్రధాని నరేంద్రమోదీతో మంగళవారం భేటీ అయిన ఆయన.. ఈ పెట్టుబడి గురించి ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. భారత్‌లో ఏఐ అవకాశాలపై స్ఫూర్తిదాయక సంభాషణ తమ మధ్య జరిగిందని పేర్కొంటూ ప్రధాని మోదీతో ఉన్న చిత్రాన్ని పోస్ట్ చేశారు. దేశ ఏఐ ఆశయాలకు మద్దతుగా పెద్దమొత్తంలో పెట్టుబడి పెట్టనున్నట్లు సత్యానాదెళ్ల ప్రకటించారు. ఇది ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి అని పేర్కొన్నారు. భారత్‌లో కృత్రిమ మేధ రంగానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, నైపుణ్యాలు, సామర్థ్యాలను అందించేందుకు ఈ నిధులను వినియోగిస్తామన్నారు. రాబోయే నాలుగేళ్లలో (2026`29) మధ్య ఈ మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టనున్నట్లు మైక్రోసాఫ్ట్ తన ప్రకటనలో పేర్కొంది. ఈ ఏడాది జనవరిలో ప్రకటించిన 3 బిలియన్ డాలర్లకు ఈ పెట్టుబడి అదనమని తెలిపింది. మైక్రోసాఫ్ట్ పెట్టుబడి ప్రకటనపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఏఐ విషయంలో భారత్ పట్ల ప్రపంచం ఆశావాదంతో ఉందన్నారు. సత్యనాదెళ్లతో ఫలవంతమైన చర్చ జరిగిందని తెలిపారు. ఆసియాలోనే అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా భారత్‌ను ఎంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశ యువత ఈ గొప్ప అవకాశాన్ని అందిపుచ్చుకుంటుందని, ఏఐ అపారశక్తిని సృజనాత్మకంగా ఉపయోగించుకుంటుందని ఆకాంక్షించారు.



# అందుబాటులో గృహ నిర్మాణ విధానం-2047

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఉన్నతమైన ప్రమాణాలతో నివసించేందుకు అనువైన సొంత ఇంటి వసతిని కల్పించాలన్నది ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ , సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ముఖ్యంగా అన్ని వర్గాల ప్రజలకు అనువుగా ఉండే ధరల్లో ఉండేట్లుగా ఒక సమగ్ర విధాన రూపకల్పనకు తెలంగాణా రైజింగ్ 2047 – గ్లోబల్ సమ్మిట్ చక్కటి వేదిక అని ఆయన పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా మంగళవారం నాడు 'అఫర్డ్ బుల్ హౌసింగ్ పాలసీ ఫర్ అర్బన్ ఫ్యూచర్ – తెలంగాణా మోడల్ 2047' అనే అంశంపై జరిగిన సదస్సులో మంత్రి కీలక ఉపన్యాసం చేశారు. పెరుగుతున్న పట్టణీకరణతో పాటు, విస్తృతమవుతున్న గృహ అవసరాలను దృష్టిలో ఉంచుకుని దేశానికి ఆదర్శంగా ఉండేలా ఆర్థికంగా సాధ్యమైన, పర్యావరణ పరిరక్షణకు అనుగుణమైన, సాంకేతికత ఆధారిత అంశాలు ఉండేలా సమగ్రమైన పాలసీని రూపొందిస్తున్నామని వివరించారు. తెలంగాణా సమగ్ర అభివృద్ధి కి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరించనున్న విధానాలు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రోల్ మోడల్ గా నిలుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రం లో ఇప్పటివరకు అమలైన గృహ కార్యక్రమాల ద్వారా సాధించిన పురోగతిని వివరిస్తూ గతంలో ఇందిరమ్మ పథకం ద్వారా సుమారు 42 లక్షల ఇండ్లను నిర్మించగా, ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమంలో సుమారు 3.5 లక్షల ఇళ్ల నిర్మాణాలు వివిధ నిర్మాణ దశల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు. అంతే కాకుండా మధ్య తరగతి కుటుంబాల కోసం హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ తదితర సంస్థల ద్వారా సుమారు ఒక లక్ష ఇళ్లు నిర్మించినట్లు వివరించారు. అయినా కూడా రాష్ట్రంలో గృహాల డిమాండ్ మరియు సరఫరా మధ్య భారీ అంతరం ఉందని, ఈ అంతరాన్ని పూడ్చడానికి, వ్యక్తిగత పథకాలకు పరిమితం కాకుండా, ప్రభుత్వ లక్ష్యానికి మూలస్తంభం లాంటి తెలంగాణ–2047ను ఆదాయంతో సంబంధం లేకుండా ఒక సమగ్ర గృహ నిర్మాణ విధానాన్నిరూపొందిస్తున్నామని ప్రకటించారు. పట్టణ ప్రాంతాల అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి, సమతుల్యతతో కూడిన "గృహ నిర్మాణ తెలంగాణ నమూనా 2047" వైపు చారిత్రక అడుగు వేస్తున్నాం. ఈ నమూనా తప్పనిసరిగా ఆర్థికంగా లాభదాయకంగా, సామాజికంగా సమ్మిళితంగా, పర్యావరణపరంగా బాధ్యతాయుతంగా, సాంకేతికత ఆధారితంగా ఉండాలని తమ ప్రభుత్వం సంకల్పించిందన్నారు. ప్రభుత్వ ప్రవేట్ భాగ్యస్వామ్యంతో ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్యలో పేద మధ్యతరగతి ప్రజల కోసం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ తరహాలో ఇళ్ల ను నిర్మించాలన్న ఆలోచన చేస్తున్నాము. తెలంగాణను మూడు ప్రధాన ప్రాంతాలుగా విభజించి వ్యూహాలను రూపొందించామని తెలిపారు. తెలంగాణ కోర్ అర్బన్ ప్రాంతం (TCUR)మురికివాడల యథాస్థితి పునరాభివృద్ధి;
ఐటీ కారిడార్లలో అందుబాటు అద్దె గృహ నిర్మాణం;
రవాణా కారిడార్ల వెంబడి గృహాల ఏర్పాటు.
పరి–అర్బన్ ప్రాంతం (PUR)ప్లాన్డ్ టౌన్‌షిప్‌లు;
భారత్ సిటీ వంటి గ్రీన్‌ఫీల్డ్ శాటిలైట్ టౌన్‌లు;
పారిశ్రామిక ప్రాంతాలలో కార్మికుల గృహ వసతి.
రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు (RoS)చిన్న/మధ్య తరహా టౌన్‌షిప్‌లు;
పారిశ్రామిక పార్కులు, లాజిస్టిక్స్ హబ్‌లతో అనుసంధానించబడిన అద్దె/కార్మికుల గృహ నిర్మాణం ప్రధాన వ్యూహాలుగా తయారుచేశాం. అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రమైన అఫర్డ్ బుల్ హౌజింగ్ పాలసీ ఆవశ్యకత చాలా ఉన్నదన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కొత్తగా రూపొందించనున్న అఫర్డబుల్ హౌసింగ్ పాలసీలో ఇటీవల ప్రకటంచిన క్యూర్, ప్యూర్, రేర్ జోన్లకు అనుగుణంగా అనుసరించాల్సిన విధానాలను నిర్దేశించనున్నామని వెల్లడించారు. ఈ సెమినార్ లో ప్రపంచ బ్యాంకు ప్రతినిధి అభిజిత్ శంకర్ రే, రాంకీ సి ఎం డి నంద కిషోర్, హడ్ కో ఎం డి వి. సురేష్ , credai ప్రెసిడెంట్ జి. రామ్ రెడ్డి, ASBL సీఈఓ అజితేష్, CBRE ప్రతినిధి ప్రీతం మెహెరా తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం



మరోవైపు సుమధుర గ్రూప్, టీసీసీఐ తైవాన్ గ్రూప్ తెలంగాణ ప్రభుత్వంతో ఎంఓయూలు కుదుర్చుకున్నాయి. రాష్ట్రం రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్ సంస్థ ముందుకొచ్చింది. కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ (సీఆర్‌డీఎంవో) నిర్మాణానికి రూ. వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనుంది. ఈ మేరకు ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్‌డీ సెంటర్ కోసం ఫెర్టిస్ ఇండియాతో తెలంగాణ ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. రెండు దశల్లో ఫెర్టిస్ ఇండియా రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. మరోవైపు ఫుడ్ అండ్ బేవరేజెస్ యూనిట్`2 విస్తరణకు కేజేఎస్ ఇండియా ఒప్పందం కుదర్చుకుంది. ఫ్రీజ్` డ్రైడ్ కాఫీ ప్లాంట్ నిర్మాణానికి వింటేజ్ కాఫీ అండ్ బేవరేజెస్ ఒప్పందం కుదుర్చుంది. ఫుడ్ అండ్ ఎఫ్‌ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్, ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు కైన్స్ టెక్నాలజీ ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. రూ.9 వేల కోట్లు పెట్టుబడి పెట్టేందుకు జేసీకే ఇన్‌ఫ్రా, మూడు దశల్లో రూ.2,500 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా, 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వెలోన్ నెక్సస్, హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్ ఏర్పాటుకు ఏజీపీ గ్రూప్ ఒప్పందం కుదుర్చుకున్నాయి. రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్లు ఏఐ`రెడీ డేటా పార్క్ ప్రకటించింది. రూ.2 వేల కోట్ల పెట్టుబడి పెట్టనున్న అరబిందో ఫార్మా, పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యుల్స్ ఇండియా పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించాయి. ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది.. బ్యాక్‌టు బ్యాక్ మీటింగ్‌లు, వరుసగా మౌ సంతకాలతో రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పలు కంపెనీలతో చర్చలు జరిపారు. రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రావడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం కానుంది. ఈ పెట్టుబడులతో కొత్త సంస్థలు.. భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా రాబోతున్నాయి.. అయితే, పెట్టుబడుల సంఖ్య మరింత పెరగనుంది.

### రెండో రోజు పెట్టుబడుల వెల్లువ

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో రెండో రోజు వివిధ కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. వారితో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగాలు పెంపునకు వచ్చిన భారీ ప్రాజెక్టులు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఫుడ్ ప్రాసెసింగ్, డేటా సెంటర్లు, ఔషధ రంగం, క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్ వంటి విభాగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయి. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. ఇన్‌ఫ్రాకీడిసి పార్క్స్ 150 ఎకరాల్లో 1గిగావాట్ సామర్థ్యం గల భారీ డేటా పార్క్ అభివృద్ధి చేపట్టుందుకు రూ. 70 వేల కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చింది. జెసీకేఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ రూ.9 వేల కోట్ల పెట్టుబడితో పెద్ద స్థాయి డేటా సెంటర్ల నిర్మాణం చేపడుతోంది. దీంతో సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఏజీపీ గ్రూప్ మొత్తం రూ.6,750 కోట్ల పెట్టుబడితో 1గిగావాట్ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. బయోలాజికల్ ఈ లిమిటెడ్ (బీఈ) టీకాలు, పరిశోధన`అభివృద్ధి, తయారీ సేవల విస్తరణలో భాగంగా రూ.3,500 కోట్ల కొత్త పెట్టుబడి ప్రకటించింది. గత పెట్టుబడితో కలిపి మొత్తం రూ.4 వేల కోట్లు అవుతుంది. 3 వేలకు పైగా ఉద్యోగాలు రాబోతున్నాయి.ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.2 వేల కోట్ల పెట్టుబడితో తెలంగాణలో అధునాతన ఆహారం?వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. దీంతో 800 పైగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. స్థిర వ్యవసాయానికి అవసరమైన పోషకాలు, బయో ఉత్ప్రేరకాలు తయారీకి రూ.200 కోట్ల పెట్టుబడి ప్రతిపాదించారు.వింటేజ్ కాఫీ అండ్ బెవరేజెస్ లిమిటెడ్ ఫ్రీజ్?డ్రైడ్ కాఫీ ప్లాంట్ స్థాపనకు రూ.1,100 కోట్ల పెట్టుబడితో యూనిట్ ఏర్పాటు చేయనుంది. దీని ద్వారా వెయ్యి మంది వరకు ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. రిలయన్స్ కన్స్యూమర్ ప్రోడక్ట్స్ లిమిటెడ్ రూ.1,500 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయబోయే యూనిట్ ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఎలక్ట్రానిక్ తయారీ సేవల విస్తరణలో కేన్స్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ రూ.1,000 కోట్లకు పైగా పెట్టుబడి ప్రతిపాదించింది.ఆర్సీటీ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మూడు విడతల్లో రూ.2,500 కోట్ల పెట్టుబడులు పెట్టనుంది. దీంతో 1,600 కి పైగా ఉద్యోగాలు లభించనున్నాయి. పర్వ్యా గ్రూప్ 50 మెగావాట్ల సామర్థ్యం గల గ్లోబల్ కెపాసిటీ, ఏఐ ఆధారిత డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 3 వేల మందికి ఉపాధి వచ్చే అవకాశం ఉంది.అరబిందో ఫార్మా రూ.2 వేల కోట్లతో విస్తరణ చేపట్టి 3వేలకి పైగా ఉద్యోగాలు సృష్టించనున్నారు.హెటెరో సంస్థ మందుల తయారీ యూనిట్ల విస్తరణకు రూ.1,800 కోట్ల పెట్టుబడి ప్రకటించింది. దీంతో 9వేలకి పైగా ప్రత్యక్ష?పరోక్ష ఉద్యోగాలు సృష్టించనున్నారు.గ్రాన్యూల్స్ ఇండియా రూ.1,200 కోట్ల పెట్టుబడితో 2,500?3 వేల మందికి ఉపాధి కల్పించనుంది. భారత్ బయోటెక్ రూ.1,000 కోట్ల పెట్టుబడితో పరిశోధన, అభివృద్ధి, తయారీ సేవల కోసం ఆధునిక కేంద్రం ఏర్పాటు చేస్తోంది. దీంతో 200లకు పైగా ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఆహార పానీయాల తయారీ విస్తరణలో కేజేఎస్ ఇండియా రూ.650 కోట్ల పెట్టుబడికి ముందుకొచ్చింది. ఈ యూనిట్ ద్వారా 1,551 మందికి ఉపాధి దొరకనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ రాష్ట్రంలో పాల ఉత్పత్తి విస్తరణకు రూ.150 కోట్ల పెట్టుబడితో 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ యూనిట్ ద్వారా 300 మందికి ఉద్యోగావకాశాలు రానున్నాయి. ఆక్వెలాన్నెక్సస్ లిమిటెడ్ తెలంగాణలో క్లీన్ ఎనర్జీ ఆధారంగా 50 మెగావాట్ల నెట్ జీరో ఉద్గారాల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. పర్యాటక రంగంలో రూ.7,045 కోట్ల భారీ పెట్టుబడులు రానున్నాయి ప్రత్యక్షంగా 10 వేల మందికి,పరోక్షంగా 30 వేల మందికి ఉపాధి లభించనుంది. ఫుడ్ లింక్ ఎఫ్‌అండ్‌బీ హోల్డింగ్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.3,000 కోట్లు పెట్టుబడులతో ముందుకొచ్చింది. డ్రీమ్‌వాలీ గోల్ఫ్ అండ్ రిసార్ట్స్ ? రూ.1,000 కోట్లతో నిర్మించనున్నారు. సారస్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,000 కోట్లు పెట్టుబడులు వచ్చాయి. అట్మాస్పియర్ కోర్ హోటల్స్ (మాల్దీవులు) రూ.800 కోట్లు, కేఈఐ గ్రూప్ (కామినేని గ్రూప్) ? రూ.200 కోట్లు, పోలిన్ గ్రూప్ (టర్కీ), మల్టీవర్స్ హోటల్స్ రూ.300 కోట్లు, ఫ్లుడ్రా ఇండియా (స్పెయిన్) ? రూ.300 కోట్లు, శ్రీ హవిషా హాస్పిటాలిటీ అండ్ ఇన్‌ఫ్రాస్టక్చర్ ? రూ.300 కోట్లు, రిధిరా గ్రూప్ ? రూ.120 కోట్లు, సలామ్ నమస్తే దోసా హట్ (ఆస్ట్రేలియా), విశాఖ రిక్రియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ ? రూ.25 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిల్మ్ అండ్ యానిమేషన్ ఐఫా ఉత్సవం, ఏథెన్స్ ఈవెంట్ల భాగస్వామ్యం ద్వారా రాష్ట్రానికి రూ.550?600 కోట్ల ఆర్థిక లాభం చేకూరనుంది. టిడబ్ల్యూఐ గ్రూప్ ప్రపంచంలోనే తొలి ప్లగ్`ఇన్ హైబ్రిడ్ మోటార్‌బైక్ తయారీ కేంద్రం తెలంగాణలో ఏర్పాటు. రూ.1,100 కోట్లు పెట్టుబడితో 500 మందికి ఉద్యోగాల కల్పన అవకాశాలు రానున్నాయి. మహీంద్రా అండ్ మహీంద్ర జహీరాబాద్ యూనిట్ విస్తరణకు నాలుగేళ్లలో రూ.500 కోట్లకు పైగా పెట్టుబడికి ముందుకొచ్చింది. ఇండియా ఎక్స్ ట్రీమ్ అడ్వెంచర్20 ఎకరాల్లో ఎక్స్ ట్రీమ్ స్పోర్ట్స్, అడ్వెంచర్, ఈ`స్పోర్ట్స్ అరేనా. మొత్తంగా రూ.500 కోట్లు పెట్టుబడి పెట్టింది. బయోవరం టిష్యూ ఇంజినీరింగ్, రెజెనరేటివ్ మెడిసిన్, సెల్?జీన్ థెరపీకి ప్రత్యేక కేంద్రం రూ. 250 కోట్లు పెట్టుబడులు పెట్టనుంది. జ్యూరిక్ ఇన్సూరెన్స్ ఇండియాలో తొలి గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఉఅఅ) కోసం హైదరాబాద్‌ను ఎంపిక చేసుకుంది. మూడేండ్లలో దశలవారీగా విస్తరించనున్నారు. కెనడియన్ ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ కామర్స్ తమ తొలి భారతీయ సంస్థను హైదరాబాద్‌లో స్థాపించ నున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌ను గ్లోబల్ ఇంజినీరింగ్ సైబర్ హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పేర్కొంది. మాక్సిమస్ (అమెరికా) గ్లోబల్ పబ్లిక్ సెక్టార్ టెక్నాలజీ?ఆపరేషన్స్ హబ్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నారు. జీఎంఆర్ స్పోర్ట్స్ ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ లో భాగంగా శాటిలైట్ స్పోర్ట్స్ సిటీ అభివృద్ధి చేయనున్నారు. అనలాగ్ ఏఐ (అలెక్స్ కిప్‌మాన్) హైదరాబాద్‌లో గ్లోబల్ పరిశోధన?ప్రోటోటైపింగ్ ల్యాబ్ ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఆల్ట్ మిన్ బ్యాటరీ ముడి పదార్థాల తయారీ కేంద్రం ప్రతిపాదించారు. అజయ్ దేవగన్ ఫిల్మ్ స్టూడియోలో స్టూడియోలు, వీఎఫ్ ఎక్స్, వర్క్ షాప్‌లు వంటి ఫిల్మ్ ఎకోసిస్టమ్‌ను పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నారు. దీంతో యువతకు ఉపాధి అవకావాలు పెరగనున్నాయి. తెలంగాణ,యూఏఈ,ఆఫ్రికా పెట్టుబడి భాగస్వామ్యాల కోసం చర్చించారు. బహుళరంగ పెట్టుబడి డెస్క్ ఏర్పాటుకు ఎంఓయూ చేసుకునేందుకు పరిశీలించారు. బ్లాక్‌స్టోన్ ఆసియా డేటా సెంటర్లు, లాజిస్టిక్స్ పార్కులు, కమర్షియల్ స్పేస్‌లలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. సత్వ గ్రూప్ సమగ్ర పట్టణ అభివృద్ధి, స్టూడెంట్?సీనియర్ లివింగ్ ప్రాజెక్టులపై చర్చించారు.బ్రిగేడ్ గ్రూప్ సమగ్ర టౌన్‌షిప్ ప్రతిపాదనపై చర్చ. ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్‌పై ప్రభుత్వం ఆసక్తి కనబరిచింది. సుమధుర గ్రూప్ కొత్త టౌన్‌షిప్, మధ్యతరగతి నివాస సముదాయాల ప్రతిపాదించారు. విజ్జీ హోల్డింగ్స్ మల్టీ ఒమిక్స్, డిజిటల్ ట్విన్, ప్రిసిషన్ హెల్త్ పరిశోధన కోసం ఆధునిక కేంద్రం ప్రతిపాదించారు. రపంచ స్థాయి క్రీడా ఈవెంట్లు ఫిఫా ఏఐఎఫ్‌ఎఫ్ ఫుట్‌బాల్ అకాడమీ టాలెంట్ అభివృద్ధికి ప్రపంచ స్థాయి అకాడమీ హైదరాబాద్‌లో స్థాపించనున్నారు. తెలంగాణను గ్లోబల్ హాకి హబ్ గా మార్చేందుకు హాకీ మహిళల వరల్డ్ కప్ క్వాలి 2026 ను 8 దేశాలు పాల్గొనే అంతర్జాతీయ పోటీని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్నారు. 18 దేశాలు పాల్గొనే ఏషియారోయింగ్ ఛాంపియన్‌షిప్ 2026 నిర్వహించనున్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ చెస్ ఫెస్టివల్ 2026 ప్రపంచంలోనే అతిపెద్ద చెస్ ఉత్సవం కానుంది.

## సాంబారు పాత్రలో పడి బాలుడి దుర్మరణం

**పెద్దపల్లి జిల్లా గురుకులంలో ఘటన**

హైదరాబాద్ :
నాలుగేళ్ల బాలుడు ప్రమాదవశాత్తూ వేడి సాంబారు పాత్రలో పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ కన్నుమూశాడు. తెల్లారితే బాబు పుట్టిన రోజు వేడుక జరుపుకోవాల్సిన తరుణంలో కొడుకు మరణించడంతో తల్లిదండ్రులు శోక సంద్రంలో మునిగిపోయారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకులంలో ఈ విషాద సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు, బాలుడి తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం.. మంచిర్యాల జిల్లా కోటపల్లికి చెందిన మొగిలి మధుకర్ మల్లాపూర్ గురుకుల హాస్టల్ లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హాస్టల్ లోని సిబ్బంది కోసం కేటాయించిన క్వార్టర్స్ లో ఉంటున్నాడు. ఆదివారం సాయంత్రం హాస్టల్ లో విద్యార్థుల కోసం మధుకర్ సాంబారు సిద్ధం చేశాడు. మిగతా వంటకాలు సిద్ధం చేస్తుండగా మధుకర్ కొడుకు మోక్షిత్ (4) అక్కడే ఆడుకుంటున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తూ మోక్షిత్ సాంబారు పాత్రలో పడిపోయాడు. సాంబార్ వేడిగా ఉండడంతో మోక్షిత్ కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే మోక్షిత్ ను కరీంనగర్ ఆసుపత్రికి అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ బాలుడు చికిత్స పొందుతూ రాత్రి మ ృతి చెందాడు. సోమవారం మోక్షిత్ బర్త్ డే కావడంతో ఆదివారం సాయంత్రం ధర్మారం వెళ్లాలని మధుకర్ భావించాడు. వంట పనులు త్వరగా పూర్తిచేసుకుని కొడుకు పుట్టిన రోజు కోసం కొత్త దుస్తులు, కేకు, ఇతర సామాగ్రి తీసుకురావాలని అనుకున్నాడు. ఇంతలోనే ఈ దురెటన చోటుచేసుకుంది. పుట్టిన రోజున ఆనందోత్సాహాలతో గడపాల్సిన ఇంటికి బాలుడు విగతజీవిగా రావడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## రేణుకా చౌదరి శునకం వివాదంపై బీజేపీ సీరియస్

**రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేత**

**న్యూఢిల్లీ, నినాదం:**
కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరిపై వచ్చిన హక్కుల ఉల్లంఘన నోటీసును రాజ్యసభ ఛైర్మన్ ప్రివిలేజ్ కమిటీకి పంపించారు. పార్లమెంట్ ప్రాంగణంలోకి శునకాన్ని తీసుకువచ్చి వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ బీజేపీ సభ్యులు ఇచ్చిన నోటీసుపై విచారణ జరపాలని కమిటీని ఆదేశించారు. ఇటీవల పార్లమెంట్ సమావేశాల ప్రారంభం రోజున రేణుకా చౌదరి తన వాహనంలో ఓ శునకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆమె ప్రవర్తన సభా హక్కులను ఉల్లంఘించడమేనని ఆరోపిస్తూ బీజేపీ సభ్యులు బ్రిజ్ లాల్, ఇందు బాలగోస్వామి రాజ్యసభ ఛైర్మన్‌కు ప్రివిలేజ్ నోటీసులు అందజేశారు. ఈ నోటీసును పరిశీలించిన ఛైర్మన్, తదుపరి విచారణ నిమిత్తం హక్కుల కమిటీకి (ప్రివిలేజ్ కమిటీ) పంపారు. ఈ కమిటీ రేణుకా చౌదరి వ్యవహారంపై సమగ్రంగా విచారణ జరిపి, తన సిఫారసులతో కూడిన నివేదికను ఛైర్మన్‌కు సమర్పించనుంది. కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా ఈ వివాదంలో తదుపరి చర్యలు ఉండే అవకాశం ఉంది.

### శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు

హైదరాబాద్ : మరోసారి శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బాంబు బెదిరింపులు వచ్చాయి. విమానంలో బాంబు ఉందంటూ బెదిరింపు మెయిల్ వచ్చింది. బాంబు పేలకూడదంటే మిలియన్ డాలర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మెయిల్‌తో అప్రమత్తమైన శంషాబాద్ ఎయిర్‌పోర్టు అధికారులు.. ఐసోలేషన్ బే దగ్గర ఫ్లైట్‌ని ఉంచి పూర్తి స్థాయిలో తనిఖీలు చేపట్టారు. ఆ అనుమానాస్పద మెయిల్ న్యూయార్క్ నుంచి వచ్చినట్టు నిర్ధారించారు.

## వ్యక్తిగత వైరమే టారీఫ్ పెంపుకు కారణం

### రష్యా చమురు కొనుగోళ్లు కారణం కాదు
### ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ,డిసెంబర్9(నినాదం):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ పై భారీ మొత్తంలో సుంకాలు విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడమే కారణమని ట్రంప్ చెప్పినప్పటికీ అసలు కారణం మాత్రం ఇది కాదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లు కేవలం ఒక సాకు మాత్రమేనని, వ్యక్తిగత వైరమే అసలు కారణమని ఆయన చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం ఎంతగా పాకులాడారో అందరికీ తెలిసిందేనని ఆయన గుర్తుచేశారు. శాంతి బహుమతి పొందడానికి ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను తానే ఆపానంటూ ట్రంప్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే భారత్, పాక్ మధ్య అణు యుద్ధాన్ని నిలువరించినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. ఇరు దేశాలనూ టారిఫ్ లతో బెదిరించి కాల్పుల విరమణకు అంగీకరించేలా చేశానని ప్రచారం చేసుకున్నారు. ఈ ప్రచారానికి పాక్ వంతపాడగా.. భారత్ మాత్రం ఎప్పటికప్పుడు ఖండిరచింది. పాకిస్థాన్ సైన్యం ప్రాధేయపడడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రధాని మోదీ పలు సందరాల్లో స్పష్టం చేశారు. ఈ విషయంలో అమెరికా సహా మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు క్రెడిట్ ఇవ్వలేదనే ఆగ్రహంతో భారత్ పై ట్రంప్ కక్ష పెంచుకున్నారని, ఆ కోపంతోనే భారీగా టారీఫ్ లు విధించారని రఘురామ్ రాజన్ ఆరోపించారు. ఈ విషయంలో ట్రంప్ ప్రచారానికి వంత పాడడం ద్వారా పాక్ ప్రయోజనం పొందిందని చెప్పారు. పాకిస్థాన్ పై 19 శాతం టారీఫ్ లు విధించిన ట్రంప్.. భారత్ పై మాత్రం 50 శాతం సుంకాలు వడ్డించడానికి ఇదే కారణమని చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లు అమెరికాకు ఎప్పుడూ ప్రధాన సమస్య కాదని రఘురామ్ రాజన్ చెప్పారు. తాజాగా హంగేరీలో విక్టర్ ఓర్బన్ రష్యా నుంచి చమురు కొనుగోలుపై ట్రంప్ మినహాయింపు ఇవ్వటాన్ని ఆయన ఉదాహరణగా పేర్కొన్నారు.

IN THE COURT OF HONBLE I ADDL JUNIOR CIVIL JUDGE-Cum- V ADDITIONAL METROPOLITAN MAGISTRATE ::MEDCHAL-MALKAJGIRI DISTRICT At: L B Nagar
O.S. NO: 1346 OF 2025
Between:
PURUSHOTHAM THYAGARAJ& OTHERS ......Plaintiffs 1 to 5
And
THE TAHSILDAR GHATKESAR MANDAL & ALL CONCERNED ......Defendants 1 & 2

To All Concerned
That the above-named plaintiff was filed the above suit for declaration to declare them as Class I Legal Heirs of deceased in respect of suit schedule property toLate Smt P. PREMA @ PREMA KUMARI, who died intestate on. 11.09.2023. Against you and another, said suit is posted on 24.12.2025 for objections. If any person or persons is /are having any objections may appear before the Hon'ble Court on dtd 24.12.2025 at 10:30 AM. Either in person or through an Advocate. Failing which the matter will be decided as per law in your Absence.

SCHEDULE OF PROPERTY:-
All that the piece and parcel of the open plot no. 1152, in survey no. 15, admeasuring area 244.00 square yards, or 203.98 square. Meters, situated at Salarjung Kancha village, under Parvathapur Gramapnchayat, Ghatkesar mandal, Medchal-Malkajgiri district (then Rangareddy district), Under S.R.O Ghatkesar and bounded by: North: Plot no 1151,South: Plot no 1153,East: Plot no 1169,West: 30' Wide Road.

//By Order of the court//
Y BHARATH Advocate.
Ho.No: 2-81/59/43 Dwarakanagar phase 1, Chengicherla, Hyderabad 500098, Ph:9618214652, Email: ybharath716@gmail.com

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల డివిజన్ జీడిమెట్ల గ్రామంలో సుమారు కోటి రూపాయల నిధులతో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌళిక వసతుల కల్పనలో భాగంగా సుమారు కోటి రూపా యలతో చేపట్టనున్న జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం నుంచి హనుమాన్ దేవాలయం వరకు చేపట్టనున్న ప్రధాన రహదారి సీసీ రోడ్డు పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించి సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్ సీనియర్ నాయకులు కుంట సిద్దిరాములు, కాలే నాగేష్ , సుధాకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ ముది రాజ్, అనిల్, సమ్మయ్య నేత, కాలే గణేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, బాల మల్లేష్, కుంట వేణు, నారాయణ, జయం చారి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశీస్సులు ఉంటే జీవితంలో అన్నీ ఉన్నట్లే

**రవికుమార్ యాదవ్**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం)** : అమ్మ ఆశీస్సులు ఉంటే జీవితంలో అన్నీ ఉన్నట్లేనని బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్అన్నారు. మంగళవారం మియాపూర్ డివిజన్, స్టాలిన్ నగర్ కాలనీలో వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కాలనీ వాసుల ఆహ్వానం మేరకు బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంద ~రూ సుఖసంతో షాలతో , ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి ఆకాంక్షించారు. మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను రేపటి తరానికి తెలియజేస్తూ ప్రతి కార్యక్రమం నిర్వహించడం చాలా అభినంద నీయమని అన్నారు. కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రభాకర్, రమేష్, ముకేష్, శంకర్, దత్తపాణి, చంద్రమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, నవీన్ యాదవ్, రాము, హరి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9, 2009 చారిత్రక ప్రకటన కాంగ్రెస్ పార్టీ ఘనత

**డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి**



**హైదరాబాద్, డిసెంబర్9 (నినాదం)** : డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, నేటికి సరిగ్గా పదహారేళ్ల క్రితం 2009 డిసెంబర్ 9న, నాటి కేంద్ర హోంమంత్రి పి. చిదంబరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు చేసిన చారిత్రక ప్రకటనను ఈ రోజున యావత్ తెలంగాణ ప్రజలు గర్వంతో, కృతజ్ఞతాభావంతో స్మరించుకుంటున్నారని తెలిపారు. ఈ చారిత్రక నిర్ణయం వెనుక నాటి యూపీఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ దృఢమైన, ధైర్యశాలి నాయకత్వం గౌరవనీయ ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ సమర్థవంతమైన పాలనా దక్షత కీలక పాత్ర పోషించాయని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల వేదన, ఆకాంక్షలను లోతుగా అవగాహన చేసుకున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (CWC), సోనియా గాంధీ మార్గదర్శకత్వంలో ఎటువంటి కాలయాపనకు తావులేకుండా వేగంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలంగాణ చరిత్ర, ప్రాంతీయ అసమానతలపై ఆమెకు ఉన్న లోతైన అవగాహనతో పాటు, రాష్ట్ర విభజన ప్రజాస్వామ్యబద్ధంగా చేయాల్సిన చారిత్రక బాధ్యత అన్న నిబద్ధత వల్లే ఈ కీలక నిర్ణయం సాధ్యమైందన్నారు. నాటి ప్రధానమంత్రి డా. మన్మోహన్ సింగ్ ఈ సున్నితమైన అంశాన్ని న్యాయపరంగా, పరిపాలనా పరంగా పరిష్కరించేందుకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, కేంద్ర మంత్రివర్గం ద్వారా అవసరమైన చర్యలకు పునాది వేశారని వివరించారు. కేంద్ర హోంమంత్రి పి.చిదంబరం చేసిన "తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది" అనే ప్రకటన యావత్ తెలంగాణలో ఆనందోత్సాహాలను నింపిందని పేర్కొన్నారు. డిసెంబర్ 9న శ్రీమతి సోనియా గాంధీ జన్మదినాన ఈ ప్రకటన వెలువడటం, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అందించిన చారిత్రక బహుమతిగా చరిత్రలో నిలిచిపోయిందని తెలిపారు. నేడు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయి, ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమర్థ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగడానికి మూల కారణమైన కాంగ్రెస్ పార్టీకి, డా. మన్మోహన్ సింగ్ గారికి, ముఖ్యంగా ధైర్యశాలి నాయకురాలు సోనియా గాంధీకి తెలంగాణ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

SMFG Grihashakti
Nayi Asha. Naya Vishwas.
**SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్: 503 & 504, 5వ అంతస్తు, జి-బ్లాక్, ఇన్స్పైర్ బికెసి, బికెసి మేయిన్ రోడ్డు, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, బాంద్రా (ఈ), ముంబయి - 400051
రిజిస్టర్డ్ కార్యాలయం: కామర్జోన్ ఐటి పార్క్, టవర్ బి, 1వ అంతస్తు, నెం.111, మౌంట్ పూనమల్లై రోడ్, పోరూర్, చెన్నై- 600116, తమిళనాడు.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద.
SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (పూర్వపు ఫుల్లర్టన్ ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్), (ఇకముందు SMHFC గా రెఫర్ చేయబడును) వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు రూల్ 3తో చదవబడు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకొని సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ రుణగ్రహీత(ల)ను కోరుతూ చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు(లు)ను జారీచేసినారు. దిగువ సంతకందారు రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల) సర్వీస్ను తిరస్కరించినట్లుగా సహేతుకంగా నమ్మినారు. అందువలన సర్వీసు నోటీసు రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా ప్రభావితం అయినవి. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు దిగువ తెలుపబడినవి:

| క్ర. సం. | రుణ ఖాతా నం. & రుణగ్రహీత / సహ-రుణగ్రహీత / అస్తి హోల్డర్ల పేర్లు, కేసును బట్టి | సెక్యూర్డ్ అస్తులు/ తనఖా పెట్టిన అస్తి వివరణ | సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | LAN : 605607210305687 1. ముత్తుజ రాము 2. సిద్దోజు స్రవంతి 3. యాడ్ స్పేస్ అడ్వర్టైజింగ్ సర్వీసెస్ దాని ప్రొప్రైటర్ శ్రీ ముత్తుజ రాము ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు చిరునామా: తండ్రి లక్ష్మీ నారాయణ ముత్తుజ డి.నం. 5-11-1172, గ్రౌండ్ ఫ్లోర్, పోచమ్మకుంట, హనుమకొండ, ఎస్ఎస్ కాన్సెప్ట్ స్కూల్ దగ్గర, వరంగల్, తెలంగాణ-506001. | జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వరంగల్ (ఆర్.ఓ.) వద్ద జిల్లా వరంగల్ పరిధిలోని మరియు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో హనుమకొండ, వడ్డేపల్లి, పూరిగుట్ట, పోలీస్ కాలనీ వద్ద ఉన్న వరంగల్ సిటీ మరియు అర్బన్, హనుమకొండ మండలం, వడ్డేపల్లి రెవెన్యూ గ్రామంలోని సర్వే నెం. 18 (కొత్తది) 899 (పాతది)లోని ప్లాట్ నెం.లు 79 తూర్పు భాగము & 80 పశ్చిమ భాగం, మొత్తం 153.11 చ.గ.లు లేదా 128.00 చ.మీ.ల విస్తీర్ణములో 782.58 చ.అ.ల ప్లింత్ ఏరియా ద్వారా కవర్ చేయబడి ఉండి ఖాళీ ప్రదేశముతో నివాస ఆర్సిసి రూఫ్ ఇంటి అస్తి (ఇంటి నెం. ఇంకా కేటాయించబడలేదు) యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 80 భాగం, పశ్చిమం: ప్లాట్ నెం. 70 భాగం, ఉత్తరం: 30'-00" వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెం. 77 & 78 భాగం. | 11.11.2025 06.11.2025 నాటికి రూ.3293239.00 (రూ. ముప్పై రెండు లక్షల తొంభై మూడు వేల రెండు వందల ముప్పై తొమ్మిది మాత్రమే) ఎన్పిఎ తేదీ: 05.11.2025 |
| 2 | LAN : 606107210472501 1. తీగల శివ కుమార్ 2. తిలగ విట్టల్ 3. తిలగ వాసంతి చిరునామా: తండ్రి తీగల విట్టల్ డి.నెం: 18-1 101/3/117/ఏ, ప్లాట్ నెం.117, శివ సాయి నగర్, ఉప్పుగూడ, బాలాజీ రెస్టారెంట్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500063. మరియు: అలాగే హైదరాబాద్ కమీషనర్ ఆఫీస్, బషీర్బాగ్, ఎల్బీ స్టేడియం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ-500029లో కానిస్టేబుల్గా పనిచేస్తున్నారు. | తెలంగాణ రాష్ట్రం, (జిహెచ్ఎంసి పిటిఐఎన్ నెం. 1041811222), హైదరాబాద్, ఉప్పుగూడ వద్ద ఉన్న 110 చ.గ.లు లేదా 91.97 చ.మీ.ల విస్తీర్ణము గల జిహెచ్ఎంసి నెం. 18-8-410/18/బి గల ఆర్సిసి గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి ఇల్లు. దక్షిణం: పొరుగువారి ఇల్లు. తూర్పు: పొరుగువారి ఇల్లు. పడమర: 15'-00' వెడల్పు రోడ్డు మరియు పొరుగువారి ఇల్లు | 11.11.2025 08.11.2025 నాటికి రూ.2053405.96 (రూ. ఇరవై లక్షల యాభై మూడు వేల నాలుగు వందల ఐదు & తొంభై ఆరు పైసలు మాత్రమే) ఎన్పిఎ తేదీ: 05.11.2025 |
| 3 | LAN : 606107510244543 1. బండి శారద 2. బండి శ్రీధర్ గౌడ్ 3. దివ్య ఎంటర్ప్రైజెస్ చిరునామా: 2-6644, గిర్మాపూర్, మేడ్చల్, కె వి రంగారెడ్డి, వాటర్ ట్యాంక్ దగ్గర, రంగా రెడ్డి, తెలంగాణ-501401. | తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ జిల్లా, మేడ్చల్ మండలం, గిర్మాపూర్ గ్రామ పంచాయతీ క్రింద గిర్మాపూర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.01లోని 120 చ.గ.లు లేదా 100.32 చ.మీ.ల విస్తీర్ణం గల ప్లాట్ నెం.4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నం.11 దక్షిణం: రోడ్డు తూర్పు: ప్లాట్ నం.3, పడమర: ప్లాట్ నం.5 | 11.11.2025 08.11.2025 నాటికి రూ.1551324.49 (రూ. పదిహేను లక్షల యాభై ఒక్క వేల మూడు వందల ఇరవై నాలుగు & నలభై తొమ్మిది పైసలు మాత్రమే) ఎన్పిఎ తేదీ: 05.11.2025 |
| 4 | LAN : 616339511520901 1. మొరిగాడి రవళి 2. మొరిగాడి సాయి ప్రసాద్ చిరునామా: భర్త ఎం సాయి ప్రసాద్, ఇం.నెం. 11-218, గ్రౌండ్ ఫ్లోర్, క్రాంతి నగర్, ఆలేరు, తెలంగాణ భవన్ ఎదురుగా, తెలంగాణ-508101. ఇం.నెం. 2-7-1137/209, నీలం ఎన్క్లేవ్, కనకదుర్గ కాలనీ, వడ్డేపల్లి, హన్మకొండ, తెలంగాణ-506001. | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా యాదగిరిగుట్ట క్రింద ఆలేరు మున్సిపాలిటీ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు టౌన్ మరియు మండలం వద్ద ఉన్న ఆర్సిసి రూఫింగ్తో 993.2 చ.అ.ల (అనగా గ్రౌండ్ ఫ్లోర్: 496.6 చ.అ.లు, మొదటి అంతస్తు 496.6 చ.అ.లు) ప్లింత్ ఏరియా కలిగిన 73.83 చ.గ.లు లేదా 61.72 చ.మీ.ల విస్తీర్ణము గల గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన సర్వే నెం.960లోని మున్సిపల్ డోర్ నెం. 11-218/1 గల ఇల్లు యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: హైదరాబాద్ నుండి హన్మకొండ పోవు రోడ్డు వరకు. దక్షిణం: ఇంటి నెం.11-218 మొరిగడి సాయి చంద్. తూర్పు: బండారు నరసింహులు ఇల్లు, పశ్చిమం: 13' వెడల్పు రోడ్. | 30.10.2025 28.10.2025 నాటికి రూ.2544688.52 (రూ. ఇరవై ఐదు లక్షల నలభై నాలుగు వేల ఆరు వందల ఎనభై ఎనిమిది & యాభై రెండు పైసలు మాత్రమే) ఎన్పిఎ తేదీ: 05.10.2025 |
| 5 | LAN : 607307510372576 & 607339510982715 1. సయ్యద్ అహ్మద్ 2. షాహీన్ ఉరిషా బేగం 3. కేర్ ఫార్మసీ దాని భాగస్వామి సయ్యద్ అహ్మద్ ద్వారా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చిరునామా: తండ్రి సయ్యద్ ముర్తాజా ఇం.నం.9-20-1567/9, ఆటో నగర్, సిఎం రోడ్, ఒమర్ ఫరూక్ మసీద్ ఎదురుగా, కరీంనగర్, తెలంగాణ-503001. మరియు ఇం.నెం. 9-20-1588, ఆటో నగర్, సిఎం రోడ్, ఒమర్ ఫరూక్ మసీద్ ఎదురుగా, కరీంనగర్, తెలంగాణ-503001. | రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్, నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజామాబాద్, ఆటో నగర్ (బిలాల్ నగర్) వద్ద వార్డు నెం.(9), బ్లాక్ నెం.(20)లోని మున్సిపల్ నెం. (9-20-1567/1ఎ) గల ఖాళీ ప్రదేశముతో ప్రస్తుతమున్న ఆర్సిసి రూఫ్డ్ నివాస గృహం యావదాస్తి. మొత్తం వైశాల్యం: (100.33) చ.గ.లు లేదా (83.88) చ.మీ.లు, ఆర్.సి.సి. రూఫ్డ్ ప్లింత్ ఏరియా: (790.00) చ.అ.లు, నిర్మాణ వయస్సు (04) సంవత్సరాలు. సరిహద్దులు: ఉత్తరం: అఫ్సర్ ఇల్లు. దక్షిణం: ప్లాట్ నెం.(29). తూర్పు: 30'-0" వెడల్పు రోడ్డు. పడమర: పొరుగువారి ఇల్లు. | 11.11.2025 06.11.2025 నాటికి రూ.2243359.03 (రూ. ఇరవై రెండు లక్షల నలభై మూడు వేల మూడు వందల యాభై తొమ్మిది & పైసలు మూడు మాత్రమే) ఎన్పిఎ తేదీ: 05.11.2025 |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) SMHFC వారు సెక్యూర్డ్ క్రెడిటార్గా మరియు రుణగ్రహీత(లు)ల ద్వారా పొందిన రుణసదుపాయములకు సంబంధించి దీనిని సెక్యూర్డ్ రుణముగా వ్యవహరిస్తూ, రుణగ్రహీత(లు)ల ద్వారా తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ స్థిరాస్తి/ఆస్తులపై వ్యతిరేకముగా చర్య తీసుకొనెదరు. ఒక వేళ నిర్ణీత సమయములోగా రుణగ్రహీత(లు) సదరు రుణములను పూర్తిగా చెల్లించుటలో విఫలమైనచో SMHFC సెక్యూర్డ్ ఆస్తి(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొను హక్కు కలదు మరియు చట్టం అందులోని రూల్స్ క్రింద లభించు ఏదేని ఇతర విడిపించుకొను హక్కు ద్వారా మరియు చెల్లింపు చెల్లించుట ద్వారా లేదా అమ్మకం ద్వారా వాటిని బదిలీ చేయుటకు అనర్హులు. SMHFC అమ్మకం లేదా బదిలీ చేయు హక్కు అమలు చేసే ముందు సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అటాచ్ మరియు/లేదా సీలు చేయుటకు స్వాధికారం కలదు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ SMHFC వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు SMHFC హక్కు కలదు. ఈ రెమిడి ఏదేని ఇతర చట్టం క్రింద SMHFC లభించు అన్ని ఇతర రెమిడీలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద SMHFC వారి ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (other than in the ordinary course of business) ద్వారా బదిలీ చేయుటకు లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)తో వ్యవహరించుటకు లేదా విక్రయించుట నుండి రుణగ్రహీత(లు) అనర్హులు/నిషేధించబడినారు మరియు పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని తీసుకోవచ్చును.

ప్రదేశం: వరంగల్, హైదరాబాద్, మేడ్చల్, యాదాద్రి భువనగిరి, నిజామాబాద్, తెలంగాణ
తేది: 11.11.2025 / 30.10.2025
సం/- అధీకృత అధికారి, SMFG ఇండియా హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

**కెనరా బ్యాంక్**
భారత ప్రభుత్వ రంగ సంస్థ
Syndicate
కెనరా బ్యాంక్ - పత్తర్గట్టి బ్రాంచ్
ఇం.నెం. 227110, 2వ అంతస్తు, ఎస్విజె షాపింగ్ మాల్, పత్తర్గట్టి, హైదరాబాద్-500002. మెయిల్ ఐడి: cb0608@canarabank.com
**డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2))**

Ref: 0608/PGTY/SS/DN/DEC-2025 Date: 03-12-2025

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నందలి సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు. మా పేరున మీ ద్వారా అమలు పరచిన సంబంధిత పత్రముల దృష్ట్యా ఈ క్రింది షెడ్యూల్లో మరింత వివరంగా తెలిపిన ఆస్తులను తనఖా పెట్టుట ద్వారా సెక్యూర్డ్ చేసి క్రింద తెలిపిన రుణము/రుణసదుపాయములను పొందినారు. కాని నిర్ధారించిన నియమనిబంధనల ప్రకారం మీ రుణములను విడిపించుకొనుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారు మీ ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించినారు. కావున సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద మొత్తము రుణములను చెల్లించి విడిపించుకోవలసిందిగా కోరుతూ ఈ నోటీసును మేము మీకు జారీ చేయడమైనది.

దిగువ వారికి, రుణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు: శ్రీ సంతోష్ సూర్యవంశీ తండ్రి ఎస్. గణపత్ రావు ఇం.నెం. 23-5-929/2, మురాద్ మహల్, రాఘవేంద్ర దేవాలయం, గౌలిపుర, హైదరాబాద్-500065. శ్రీమతి వర్ష సూర్యవంశీ తండ్రి కె అశోక్ డి.నం. 13-5-158 30 అమలాపూర్ ఆసిఫ్నగర్ హైదరాబాద్-500067.

రావలసిన బకాయి మొత్తం: రూ. 6,86,317.34 (రూపాయలు ఆరు లక్షల ఎనభై ఆరు వేల మూడు వందల పదిహేడు మరియు పైసలు ముప్పై నాలుగు మాత్రమే). ఎన్పిఎ తేదీ: 26/11/2025, డిమాండ్ నోటీసు తేదీ: 03-12-2025

సెక్యూరిటీ ఆస్తుల వివరణ: జల్పల్లి గ్రామ పంచాయతీ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చంపాపేట పరిధిలోని రంగారెడ్డి జిల్లా, సరూర్ నగర్ రెవెన్యూ మండలం, జల్పల్లి గ్రామంలోని శ్రీరామ్ కాలనీలో ఉన్న 56.02 చ.మీ.లకు సమానమైన 67 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న సర్వే నెం.234/7 లోని ఓపెన్ ప్లాట్ నెం.40 గల ఖాళీ భూమి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.39, దక్షిణం: ప్లాట్ నెం.40 దక్షిణ భాగం, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నెం.35 CERSAI ID: 200056809838. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి సంతోష్ సూర్యవంశీ

ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపుగా SARFAESI యాక్ట్ యొక్క సెక్షన్ 13(2) క్రింద ఈ నోటీసు నిబంధనలకు అనుగుణంగా పైన తెలియజేయబడిన ప్రకారం భవిష్యత్ వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయములతో మీ నుండి రావల్సిన పైన తెలియజేయబడిన మొత్తమును తిరిగి చెల్లించుటలో పైన తెలిపిన వ్యక్తులైన మీరు విఫలమైనచో, సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అన్ని లేదా ఏవేని హక్కులను మేము వినియోగించుకుంటాము. తదుపరి మా ముందస్తు అనుమతి లేకుండా షెడ్యూల్లో తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులపై ఏవైన లావాదేవీలు జరుపుటకు మిమ్మల్ని నిషేధించినారు. అంతేగాక సదరు చట్టము మరియు/లేదా ఏదేని అమలులో గల ఇతర చట్టం క్రింద మాకు లభించు ఏవేని ఇతర హక్కులకు భంగం కలగకుండా జారీ చేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులు విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESI యాక్ట్లోని సెక్షన్ 13 సబ్సెక్షన్ (8) నిబంధనలను గమనించవలసిందిగా మిమ్మల్ని కోరడమైనది. బ్రాంచ్ రికార్డులో లభించిన ఆఖరిగా తెలిసిన మీ చిరునామాలకు తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు ఈ డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 03-12-2025 సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

HINDUJA HOUSING FINANCE
**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**
హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.
www.hindujahousingfinanace.com / CIN U65922TN2015PLC10093
**అనుబంధము-IV స్వాధీనత ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్హెచ్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్హెచ్ఎఫ్ఎల్గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. కుమారి శ్రీరామ రాజకళ .....రుణగ్రహీత, 2. శ్రీ శ్రీరామ రణధీర్ .....సహ-రుణగ్రహీత, 7=4, రామడుగు ప్రాజెక్ట్ మం॥, ధర్పల్లి జిల్లా, నిజామాబాద్, రామడుగు ప్రాజెక్ట్ మం॥, ధర్పల్లి జిల్లా, నిజామాబాద్, ఎస్బిఐ బ్యాంక్ దగ్గర, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503164 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 6-69 రామడుగు, ధర్పల్లి, నిజామాబాద్, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503164. రుణ ఖాతా నెంబరు. AP/WGL/NZBD/A000000137. | 10/09/2025 రూ. 7,26,934/- | 06.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా నిజామాబాద్ రూరల్, రామడుగు గ్రా॥లోని గ్రామ పంచాయతీ పరిధి, నిజామాబాద్ జిల్లా, ధర్పల్లి మం॥, రామడుగు (ప్రాజెక్ట్) గ్రా॥ వద్ద ఖాళీ స్థలం జి.పి. నెం. (6-69). మొత్తం ఏరియా: (148.22) చ॥గ॥లు లేదా (123.92) చ॥మీ॥ల యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: అంబిడి గోపాల్ యొక్క ఇల్లు, దక్షిణం శ్రీరామ రాజేశ్వర్ యొక్క ఖాళీ స్థలం, తూర్పు: అంబిడి గంగాధర్ యొక్క ఇల్లు, పడమరం 10-0" వెడల్పు రోడ్డు మరియు అంబిడి గంగాధర్ యొక్క ఇల్లు. | | |
| 2 | 1. శ్రీ చేగంటి నవీన్ .....రుణగ్రహీత, 2. శ్రీ పెద్ద సాయన్న చేగంటి ....సహ-రుణగ్రహీత, 3. శ్రీమతి సంగీత చేగంటి ....సహ-2రుణగ్రహీత, ఇంటి నెం. 1-32/1 ఆర్మూర్, విటిసి, ఖానాపూర్, ఆర్మూర్, నిజామాబాద్, రూరల్, నిజామాబాద్, తెలంగాణ, ఇండియా - 503224. రుణ ఖాతా నెంబరు. AP/WGL/NZBD/A000000084. | 10/09/2025 రూ. 14,20,632/- | 06.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): నిజామాబాద్ జిల్లా, అర్మూర్ మండల పరిషత్, ఖానాపూర్ గ్రామపంచాయతీ, ఆర్మూర్ మం॥, ఖానాపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 363/6లో ప్లాట్ యొక్క మొత్తం స్థలం ఏరియా విస్తీర్ణము: 2317.50 చ॥అ॥లు లేదా 257.50 చ॥గ॥లు లేదా 215.29 చ॥మీ॥లు కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 7 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 8, దక్షిణం: ప్లాట్ నెం. 6, తూర్పు: ఇతరుల యొక్క భూమి, పడమర: 66'-0" వెడల్పు రోడ్డు. | | |
| 3 | 1. శ్రీ మైసమ్మ మేకల .....రుణగ్రహీత, 2. శ్రీమతి సరస్వతి మేకల ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-97, 0, కుందన్పల్లి, రూరల్, రామగుండం, తెలంగాణ, ఇండియా - 505208. రుణ ఖాతా నెంబరు. AP/WGL/MHIL/A000000137. | 10/09/2025 రూ. 12,72,569/- | 09.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రామగుండం మరియు పెద్దపల్లి జిల్లా, అంతెర్గావ్ మం॥, కుందన్పల్లి గ్రామపంచాయతీ మరియు కుందన్పల్లి గ్రా॥ వద్ద క్రింద పేర్కొన్న సరిహద్దులను కలిగి మొత్తం ఏరియా విస్తీర్ణము: 159.72 చ॥గ॥లు, దానికి సమానమైన 133.55 చ॥మీ॥లు మరియు ప్లింత్ ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ ఏరియా 833.00 చ॥అ॥లు మరియు ప్లింత్ ఆర్.సి.సి. రూఫ్ మొదటి అంతస్తు ఏరియా 833.00 చ॥అ॥లు గల ఎస్ షీట్స్ గృహము ఇంటి నెం. 3-97 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 33-0" వెడల్పు రోడ్డు, పడమర: మేకల రాజమల్లు యొక్క ఇల్లు, ఉత్తరం: 11-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: కె శ్రీనివాస్ యొక్క ఇల్లు. | | |
| 4 | 1. శ్రీ వాస తిరుపతి .....రుణగ్రహీత, 2. శ్రీమతి వాస శ్రావణి ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 10-4-305, సుభాష్నగర్, సుభాష్నగర్, కరీంనగర్, సెమీఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. రుణ ఖాతా నెంబరు. AP/WGL/KRNR/A000000827. | 10/09/2025 రూ. 14,58,990/- | 09.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికార పరిధి క్రింద, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ పరిధి, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ లోకాలిటీ, షాద్నగర్, బ్లాక్ నెం. 4, వార్డు నెం. 22 వద్ద సర్వే నెం. 1368 లో 266.66 చ॥గ॥లు లేదా 224.00 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 36 లో ఆర్సిసి ప్లింత్ ఏరియా 403.38 చ॥అ॥లు, టిన్ ప్లింత్ ఏరియా 270.33 చ॥అ॥లు, ఆర్సిసి & టిన్ రూఫ్ గృహము డోర్ నెం. 10-4-305 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల యొక్క ఖాళీ ప్లాట్ నెం. 35, పడమర: ప్లాట్ నెం. 37లోని మహేష్ కుమార్ యొక్క ఇంటి నెం. 10-4-305/1, ఉత్తరం: ప్లాట్ నెం. 43లోని సతీష్ యొక్క ఇంటి నెం. 10-4-277, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 4 | 1. శ్రీ వాస తిరుపతి .....రుణగ్రహీత, 2. శ్రీమతి వాస శ్రావణి ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 10-4-305, సుభాష్నగర్, సుభాష్నగర్, కరీంనగర్, సెమీఅర్బన్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505001. రుణ ఖాతా నెంబరు. AP/WGL/KRNR/A000000827. | 10/09/2025 రూ. 14,58,990/- | 09.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికార పరిధి క్రింద, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ పరిధి, మున్సిపల్ కార్పొరేషన్ కరీంనగర్ లోకాలిటీ, షాద్నగర్, బ్లాక్ నెం. 4, వార్డు నెం. 22 వద్ద సర్వే నెం. 1368 లో 266.66 చ॥గ॥లు లేదా 224.00 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 36 లో ఆర్సిసి ప్లింత్ ఏరియా 403.38 చ॥అ॥లు, టిన్ ప్లింత్ ఏరియా 270.33 చ॥అ॥లు, ఆర్సిసి & టిన్ రూఫ్ గృహము డోర్ నెం. 10-4-305 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ఇతరుల యొక్క ఖాళీ ప్లాట్ నెం. 35, పడమర: ప్లాట్ నెం. 37లోని మహేష్ కుమార్ యొక్క ఇంటి నెం. 10-4-305/1, ఉత్తరం: ప్లాట్ నెం. 43లోని సతీష్ యొక్క ఇంటి నెం. 10-4-277, దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 5 | 1. శ్రీ కుమ్మరి నరేష్ .....రుణగ్రహీత, 2. శ్రీమతి కుమ్మరి దేవేంద్ర ....సహ-రుణగ్రహీత, 4-18/ఏ, రసూల్పూర్, రసూల్పూర్, సెమీఅర్బన్, జైపూర్, తెలంగాణ, ఇండియా - 504216 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 3-283, ముదిగుంట గ్రా॥, జైపూర్ మం॥, మంచిర్యాల జిల్లా, రసూల్పూర్, సెమీఅర్బన్, ఆదిలాబాద్, తెలంగాణ, ఇండియా - 504216. రుణ ఖాతా నెంబరు. AP/KRM/PDPL/A000000206. | 10/09/2025 రూ. 11,86,556/- | 09.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, నార్వ గ్రామపంచాయతీ పరిధి, మంచిర్యాల జిల్లా, జైపూర్ మం॥, నార్వ గ్రామపంచాయతీ, నార్వ గ్రా॥, రసూల్పల్లె వీధి, వార్డు కోడ్ నెం. 27 వద్ద సర్వే నెం. 431/2లో భూమి విస్తీర్ణము: 786.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 657.17 చ॥మీ॥లు, ఆర్.సి.సి. ప్లింత్ ఏరియా 6205 చ॥అ॥లు కలిగిన ఆర్సిసి రూఫ్ గృహము ఇంటి నెం. 3-283 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: అమ్మకందారు యొక్క భూమి, పడమర: రాంటెంకి భీమయ్య యొక్క భూమి, ఉత్తరం: ఎన్.హెచ్. రోడ్డు, దక్షిణం: అమ్మకందారు యొక్క భూమి. | | |
| 6 | 1. కుమారి పులి తిరుపతమ్మ .....రుణగ్రహీత, 2. శ్రీ పులి శ్రీనివాస్ ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 1-100136, గాంధీ నగర్, నర్సాపూర్, మంచిర్యాల, అర్బన్, ఆదిలాబాద్, తెలంగాణ, ఇండియా - 504302 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 11-70/ఏ/1, గాంధీనగర్, నర్సాపూర్ గ్రా॥ & మం॥, మంచిర్యాల జిల్లా, నర్సాపూర్, సెమీఅర్బన్, మంచిర్యాల, తెలంగాణ, ఇండియా - 504302. రుణ ఖాతా నెంబరు. AP/KRM/PDPL/A000000162. | 10/09/2025 రూ. 5,69,061/- | 09.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల, నర్సాపూర్ పరిధి మరియు టి.ఎస్. మంచిర్యాల జిల్లా, నర్సాపూర్ మున్సిపాలిటీ మరియు రెవెన్యూ మం॥, నర్సాపూర్, గాంధీనగర్ వద్ద క్రింద పేర్కొన్న సరిహద్దులను కలిగి, మొత్తం ఏరియా విస్తీర్ణము: 155.55 చ॥గ॥లు దానికి సమానమైన 130.05 చ॥మీ॥లతో సగం పూర్తైన ఆర్.సి.సి. గ్రౌండ్ ఫ్లోర్ గృహము ఇంటి నెం. 11-70/ఏ/1 (అసెస్మెంట్ నెం. 1219110982) దీనితో జతచేయబడిన స్కెచ్ మ్యాప్లో ప్రత్యేకంగా ప్రస్తావించబడిన ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పులి తిరుపతి యొక్క ఇల్లు, పడమర: పులి మధునేష్ యొక్క ఇంటి భూమి, ఉత్తరం: పులి మధునేష్, పి. శ్రీనివాస్ మరియు పి. తిరుపతి ల యొక్క ఉమ్మడి దారి (6 అడుగుల రోడ్డు), దక్షిణం: పులి శ్రీనివాస్ యొక్క మిగిలిన భూమి. | | |
| 7 | 1. శ్రీ కిష్టాపురం సురేష్ ....రుణగ్రహీత, 2. కుమారి కిష్టాపురంరజిత ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 4-73/3, పూసల, సుల్తానబాద్, సెమీఅర్బన్, కరీంనగర్ టిడబ్ల్యు, తెలంగాణ, ఇండియా - 505185. రుణ ఖాతా నెంబరు. AP/KRM/PDPL/A000000113. | 10/09/2025 రూ. 9,55,329/- | 09.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జిల్లా రిజిస్ట్రేషన్ కరీంనగర్ మరియు సబ్ జిల్లా రిజిస్ట్రేషన్ సుల్తానాబాద్ అధికార పరిధి క్రింద మరియు సుల్తానాబాద్ మున్సిపాలిటీ పరిధి, పెద్దపల్లి జిల్లా, సుల్తానాబాద్ మం॥, పూసల రెవెన్యూ గ్రా॥లోని గ్రామకంఠం వద్ద మొత్తం ఏరియా 220.20 చ॥గ॥లు లేదా 184.09 చ॥మీ॥లు, ప్లింత్ ఏరియా (టాయిలెట్లతో) 940.00 చ॥అ॥లు గల ఆర్సిసి రూఫ్ గృహము డోర్ నెం. 4-73/3, పిటిఐఎన్ నెం.1240101043 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు దారి, పడమర: కొల్లూరి లచ్చయ్య యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: వి. రజిత యొక్క ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు. | | |
| 8 | 1. శ్రీమతి సుతారి సునీత ....రుణగ్రహీత, 2. శ్రీ సుతారి తిరుపతి ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 12-54/4, బైపాస్ రోడ్, అల్లిపూర్, జగిత్యాల, తెలంగాణ - 505460, జగిత్యాల, సెమీఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505460. రుణ ఖాతా నెంబరు. AP/KRM/JGTL/A000000052 & AP/KRM/JGTL/A000000139. | 10/09/2025 రూ. 9,30,595/- | 06.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా జగిత్యాల అధికార పరిధి మరియు జగిత్యాల జిల్లా, రయికల్ మం॥, అల్లిపూర్ గ్రా॥ వద్ద 235.33 చ॥గ॥ల ఏరియా (196.76 చ॥మీ॥లు), గ్రౌండ్ ఫ్లోర్ ఆర్సిసి ప్లింత్ ఏరియా 740.00 చ॥అ॥ల గల ఇంటి నెం. 12-54/4 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: దరోడ్డు, ఉత్తరం: భూసి అనసూర్య యొక్క ఇల్లు (ఇంటి నెం. 12-54), దక్షిణం: 40 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 9 | 1. శ్రీ మామిదాల గంగాధర్ ....రుణగ్రహీత, 2. శ్రీ మామిదాల సుజాత ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 5-63/13, తక్కల్లపెల్లి, జగిత్యాల, తెలంగాణ - 505454, జగిత్యాల, సెమీఅర్బన్, జగిత్యాల, తెలంగాణ, ఇండియా - 505454. రుణ ఖాతా నెంబరు. AP/KRM/JGTL/A000000034 &AP/KRM/JGTL/A000000468. | 10/09/2025 రూ. 14,59,487/- | 06.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): జగిత్యాల మున్సిపాలిటీ పరిధి, జగిత్యాల జిల్లా, తక్కల్లపల్లి గ్రా॥ మరియు మం॥ వద్ద మున్సిపల్ సర్వే నెం. 106ఎ లో మొత్తం ఏరియా 181.50 చ॥గ॥లు లేదా 151.75 చ॥మీ॥ల విస్తీర్ణముతో గృహము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గుగ్గిల్ల మల్లేశం యొక్క స్థలం, పడమర: 15 అడుగుల వెడల్పు రోడ్డు, ఉత్తరం: అమ్మకందారు యొక్క స్థలం, దక్షిణం: అమ్మకందారు యొక్క స్థలం. | | |
| 10 | 1. శ్రీ మారంపెల్లి తిరుపతి ....రుణగ్రహీత, 2. శ్రీమతి మణితిరుపతి మారంపెల్లి ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-96/1, నందగిరి, నందగిరి, కరీంనగర్, రూరల్, పెగడపల్లె, తెలంగాణ, ఇండియా - 505531 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 3-96/1/ఏ/3, నందగిరి, కరీంనగర్, రూరల్, గంగాధర, తెలంగాణ, ఇండియా - 505531. రుణ ఖాతా నెంబరు. AP/WGL/KRNR/A000001139. | 10/09/2025 రూ. 5,64,948/- | 06.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయము కరీంనగర్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము మల్లియాల్ మరియు నందగిరి గ్రామ పంచాయతీ పరిధి, పెద్దపల్లి మం॥, నందగిరి గ్రా॥ వద్ద భూమి విస్తీర్ణము 339.95 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 284.24 చ॥మీ॥ల (టిన్ షెడ్ ప్లింత్ ఏరియా: 632.43 చ॥అ॥లు)తో టిన్ షెడ్ ఇంటి నెం. 3-96/1/ఏ/3 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: 12 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: నెల్లి కనుకయ్య యొక్క భూమి, ఉత్తరం: తౌటు మల్లేశం యొక్క ఇల్లు, దక్షిణం: రేగుల లచ్చయ్య యొక్క ఇల్లు. | | |
| 11 | 1. శ్రీ రవితేజ నిట్టూరి ....రుణగ్రహీత, 2. శ్రీమతి బుజ్జమ్మ నిట్టూరి ....సహ-రుణగ్రహీత, 3. శ్రీ కిష్టయ్య నిట్టూరి ...సహ-2 రుణగ్రహీత, 3-63, 0, ఎర్రగుంటపల్లి, కొమ్మెర చెన్నూర్, రూరల్, చెన్నూర్, తెలంగాణ, ఇండియా-504201 ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 5-28, ఎర్రగుంటపల్లి, 0, ఎర్రగుంటపల్లి, కొమ్మెర, చెన్నూర్, రూరల్, చెన్నూర్, తెలంగాణ, ఇండియా - 504201. రుణ ఖాతా నెంబరు. AP/WGL/MHIL/A000000135. | 10/09/2025 రూ. 5,16,079/- | 09.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, రిజిస్ట్రేషన్ జిల్లా ఆదిలాబాద్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా మంచిర్యాల మరియు మంచిర్యాల జిల్లా, చెన్నూర్ మం॥, ఎర్రగుంటపల్లి గ్రామపంచాయతీ మరియు కొమ్మెర గ్రా॥ వద్ద క్రింద పేర్కొన్న సరిహద్దులను కలిగి మొత్తం ఏరియా విస్తీర్ణము: 285 చ॥గ॥లు దానికి సమానమైన 238.28 చ॥మీ॥లు మరియు ప్లింత్ ఏరియా 300 చ॥అ॥లు గల ఎసిసి షీట్స్ గృహము ఇంటి నెం. 3-63 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: గ్రామపంచాయతీ రోడ్డు, పడమర: నిట్టూరి కిష్టయ్య యొక్క భూమి, ఉత్తరం: మంద రాజయ్య యొక్క భూమి, దక్షిణం: నిట్టూరి లింగయ్య యొక్క ఇల్లు. | | |
| 12 | 1. శ్రీ బోయిని బాలకిషన్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి బాలవ్వ బోయిని ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 2-66, పల్లిమక్త, కోనారావ్పేట మం॥, సిరిసిల్ల, పల్లిమక్త, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా-505301 మరియు ఇంకా ఇక్కడ కూడా: ఇంటి నెం. 4-144 భాగము, సర్వే నెం. 220, మలక్పేట, కోనారావ్పేట మం॥, మల్కపేట, రూరల్, సిరిసిల్ల, తెలంగాణ, ఇండియా - 505301. రుణ ఖాతా నెంబరు. AP/KRM/VMLD/A000000169. | 10/09/2025 రూ. 3,69,999/- | 09.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): రాజన్న సిరిసిల్ల జిల్లా (టిఎస్), రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్ మరియు రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వేములవాడ, మల్కపేట జిపి పరిధి మరియు కోనారావ్పేట మం॥, మల్కపేట గ్రా॥ వద్ద క్రింద పేర్కొన్న సరిహద్దులను కలిగి సర్వే నెం. 220 లో 217 చ॥గ॥లు దానికి సమానమైన (181.44) చ॥మీ॥ల విస్తీర్ణము, టైల్డ్ రూఫ్ ప్లింత్ ఏరియా భాగము 215 చ॥అ॥లు గల ఖాళీ స్థలంతో టైల్డ్ రూఫ్ ఇంటి భాగము గ్రామపంచాయతీ ఇంటి నెం. 4-144, అసెస్మెంట్ నెం. 492 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: బోయిని రాజేషన్ యొక్క ఇంటి నెం. 4-144 భాగము, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ఓరేయి. | | |
| 13 | 1. శ్రీమతి పల్లి పద్మ ....రుణగ్రహీత, 2. శ్రీ పల్లి రాజశేఖర్ ....సహ-రుణగ్రహీత, ఇంటి నెం. 3-41, సంకేపల్లి, కరీంనగర్, రూరల్, కరీంనగర్, తెలంగాణ, ఇండియా - 505302. రుణ ఖాతా నెంబరు. AP/WGL/KRNR/A000001024. | 10/09/2025 రూ. 13,85,532/- | 09.12.2025 |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి): తెలంగాణ రాష్ట్రం, రాజన్న సిరిసిల్ల జిల్లా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయము వేములవాడ మరియు జి.పి. సంకేపల్లి పరిధి, వేములవాడ మం॥, సంకేపల్లి రెవెన్యూ గ్రా॥, ప్రాంతం, ఆర్ & ఆర్ కాలనీ, సంకేపల్లి వద్ద సర్వే నెం. 378 లో 242 చ॥గ॥లు లేదా 203.28 చ॥మీ॥ల భూమి విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 70లో ఆర్సిసి భవనము ఇంటి నెం. 3-41 యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 48, పడమర: రోడ్డు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 69. | | |

ప్రదేశం: తెలంగాణ, తేది: 10.12.2025 (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

## పంచాయతీ ఎన్నికల్లో.. కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టాలి

**హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**
**కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో కౌశిక్ ప్రచారం**



**జమ్మికుంట, డిసెంబర్ 9 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో మాయమాటలు చెప్పి ఒక్క ఎన్నికల హామీ కూడా నెరవేర్చలేదని, ఆ పార్టీ మద్దతు దారులను గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓడించి గుణపాఠం చెప్పాలని, కర్రుకాల్చి వాత పెట్టాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెంలో బి ఆర్ ఎస్ బలపర్చిన కవిత తిరుపతి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో కౌశిక్ రెడ్డికి ప్రజలు, మహిళలు, యువకులు ఘన స్వాగతం పలికారు. డప్పు చప్పుళ్ళు, నృత్యాలతో హొరెత్తించారు. గ్రామా కూడలిలో జరిగిన సభలో కౌశిక్ రెడ్డి మాట్లాడారు. కానీ గ్రామంలో కాంగ్రెస్ నేతలు మీటింగ్ పెట్టి ..పెద్ద పెద్ద మాటలు చెప్పారు.. నేను వాస్తవాలు చెప్తాను.. రోడ్ వేసింది.. ప్రతి మోరి కట్టింది.. గ్రామపంచాతీ కట్టింది.. అలాగే గుడి, యాదవ, గౌడ రజక సంఘాల భవనాలు, ఆరోగ్య కేంద్రం కట్టింది కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ నేతలు రెండేళ్లలో ఏం చేసారు? తట్టెడు మట్టి తీసారా? అని అయన ప్రశ్నించారు. నోటికివచ్చినట్లు మాట్లాడతామంటే కుదరదు.. బరబరా కేసీఆర్ చేసారు. ముక్కు భూమికి రాస్తాను. గులాబీ జెండా గ్రామానికి అండగా ఉంది. ప్రజలు ఆలోచించాలని, పనులు చేసి ఓట్లు అడుగుతున్నామని, కాంగ్రెస్ బీజేపీలు ఏమి చేయలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనలో రైతు బంధు, 24 కరెంట్ ఇచ్చామని, యూరియా బస్తాలకు పదేళ్లలో కొరత లేదని, రైతులు ఏనాడూ ఇబ్బంది పడలేదన్నారు. కాంగ్రెస్ వచ్చాక ఆడవాళ్లు కొట్టుకుంటున్నారని, రైతులు పిండి బస్తాల కోసం నిలుచుంటున్నారని విమర్శించారు. రైతు చనిపోతే.. రైతు బీమా ఇంచి కేసీఆర్ ఆదుకున్నారని, రైతులు శ్రమించి పండించిన ప్రతి గింజ కొన్నారని తెలిపారు. కాంగ్రెస్ నేతలు బోనస్ ఇస్తామని చెప్పి ఇవ్వలేదని, కేసీఆర్ కల్యాణలక్ష్మి కింద లక్ష 116 ఇచ్చారని, న్యూట్రీషియన్ కిట్ ఇచ్చి, ఫ్రీగా డెలివరీ చేసి మగబిడ్డ అయితే రూ. 12 వేలు, ఆడబిడ్డ అయితే రూ.13 వేలు అంబులెన్సో ఇంటివద్ద దించారని అన్నారు. కానీ కాంగ్రెస్ పాలనలో కేసీఆర్ కిట్ ఇందుకు ఇవ్వడం లేదని, తులం బంగారం ఏమైందని, ప్రతి మహిళకు 2500 ఇస్తామన్నారని, ఎందుకు ఇవ్వడం లేదని అయన ప్రశ్నించారు. కేసీఆర్ రూ. 4 వేల పింఛన్ వికలాంగులకు ఇచ్చారని, వృద్దులకు రూ.500 పింఛన్ ఉంటె.. 4 వేలు చేసారని గుర్తు చేసారు. కాంగ్రెస్ అభ్యర్థి అయన ఉండేది హనుమకొండలో.. రేపు కలవాలంటే.. హనుమకొండకు వెళ్ళాలి.. కవిత తిరుపతి గ్రామంలో ఎప్పుడు.. 24 గంటలు అందుబాటులో ఉంటారు.. అత్తగారు.. తల్లిగారు%ౌ% ఇక్కడే.. మీ నోట్లో నాలుకలా ఉంటారు%ౌ% కష్టం వస్తే అండగా ఉంటారు..అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అన్నారు. మీ ఆశీర్వాదం తో ఎమ్మెల్యేగా గెలిచాను.. 85 ప్లాట్లు పట్టాలు ఇచ్చి 20 ఏళ్ళ పంచాయతీ పరిష్కరించాను.. కవిత తిరుపతి గెలిచినా తరువాత 50 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళు కూడా ఇస్తాం అని అయన హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి గతంలో పోస్టాఫీసులో 400 మందిని మోసం చేసారని, సర్పంచ్ గా గెలిస్తే.. 4 వేల మంది గ్రామస్తులను మోసం చేస్తారని అన్నారు. అయన వద్ద కనీసం ఒక్కరైనా కూర్చుని మాట్లాడగలుగుతారా? కవిత తిరుపతి గెలిస్తే.. కోరిన పనిచేస్తాడు అని అన్నారు. మోస పొతే గోస పడతాం అని కేసీఆర్ ఆనాడే చెప్పారని, మిషన్ భగీరథ ద్వారా కేసీఆర్ ఇంటింటికి నీళ్లు ఇస్తే.. ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారని అయన అన్నారు. కవిత తిరుపతిని గెలిపిస్తే. బొడ్రాయి పండుగ జరిపిస్తానని, తాను గతంలో వీణవంకలో బొడ్రాయి పెట్టించానని, అందరు నాయకులు వస్తారు.. పోతారు.. అని కానీ తాను మాత్రం మాట తప్పనని, మడమ తిప్పనని.. మర్రిపల్లి గూడెం కు వస్తే.. సొంత ఇంటికీ వచ్చినట్లు ఉంటుందని అయన ఉద్వేగంగా అన్నారు. ప్రజలు మహిళలు స్థానిక ఎన్నికల్లో పొరపాటు చేస్తే ఇబ్బంది పడతారని, యువకులకు ఓపెన్ జిమ్ రన్నింగ్ ట్రాక్ చేస్తానాని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం.. తప్పిన ప్రాణాపాయం



**చేవెళ్ల డిసెంబర్ 09( నినాదం):** షాబాద్ మండల పరిధిలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మంగళవారం ఉదయం అందాజా సమయం 7:30 గంటలకు షాద్నగర్ నుండి చేవెళ్ల వైపు వెళుతున్న ట్రక్కు లారిని వెనుక నుండి అతివేగంతో వచ్చిన ఇసుక టిప్పర్ ఢీ కొట్టింది.ట్రక్కు లారీ దూసుకెళ్లి 33 కెవి విద్యుత్తు స్తంభాన్ని బలంగా ఢీకొట్టడంతో విద్యుత్ స్తంభం విరిగి కంది లింక్ జాతీయ రహదారి పై పడి వైర్లు తెగి నేల మీద పడడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. సమయానికి అటువైపుగా ఏ వాహనాలు రాకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు.ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణాపాయం జరగలేదని, డ్రైవర్లు ఇద్దరూ క్షేమంగా ఉన్నారని, ప్రమాదం జరిగిన వెంటనే టిప్పర్ డ్రైవర్ పరారైనట్లు సమాచారం. పోలీసులు, విద్యుత్తు సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని విద్యుత్ స్తంభాన్ని పక్కకి తొలగించి, వివరాలు సేకరిస్తున్నారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

**జవహర్ నగర్, డిసెంబర్ 9 (నినాదం) :** జిహెచ్ఎంసి జవహర్ నగర్ పరిధి చంద్రపురి కాలనీ కమ్యూనిటీ హాల్‌లో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో మెడిసిటీ హాస్పిటల్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.ఈ శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు చెవి, ముక్కు, గొంతు సమస్యలు, గడ్డలు, థైరాయిడ్ గడ్డలు, గైనిక్ సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలు వంటి విభాగాల్లో ప్రజలకు వైద్యులు సేవలను అందించారు. అవసరమైన వారికి ఉచిత మందులు కూడా పంపిణీ చేశారు.శిబిరంలో మొత్తం 120 మంది ప్రాథమిక వైద్య పరీక్షలు చేయించుకోగా ప్రత్యేక వైద్య పరీక్షలు లేదా ఆపరేషన్ అవసరం ఉన్న 20 మందిని గుర్తించి మెడిసిటీ హాస్పిటల్‌కు రిఫర్ చేశారు. అక్కడ వారికి ఉచిత శస్త్రచికిత్సలు, ప్రత్యేక పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ శిబిరంలో డాక్టర్లు తులికా, మేఘన, దీప్తి, అమృత వర్షిణి, నివేదితతో పాటు%ౌ% స్టాఫ్ సభ్యులు కుమారస్వామి, నాగార్జున, బాలకృష?, సాయి కావ్య శంకర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీకగా నిలుస్తుంది

**-జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 9 (నినాదం) :** తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవం, సాంస్కృతిక వారసత్వానికి తెలంగాణ తల్లి విగ్రహం ప్రతీకగా నిలుస్తుందని, నాగర్ కర్నూల్ జిల్లా ఆటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవాలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లలో నూతనంగా నెలకొల్పిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మంగళవారం అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం లతో కలిసి జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం శుభ పరిణామం అన్నారు. తెలంగాణ ఖ్యాతి తరతరాలకు వ్యాపింప చేయాలన్నారు. ప్రజలలో ఐక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధము గా తెలంగాణ తల్లి నిలుస్తుందని, భవిష్యత్ తరాలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు, విలువలను చేరవేయడానికి ఈ విగ్రహం ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 09:(నినాదం):** ఖమ్మం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృ తి, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా తె లంగాణ తల్లి నిలుస్తుందని అన్నా రు. రాష్ట్ర ఆవిర్భావ లక్ష్యాలు, పోరాటాలను స్మరించు కుంటూ ప్రజాసేవలో అధికారులు మరింత నిబద్ధతతో పనిచేయాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధి కారి ఏ. పద్మశ్రీ, బి సీ సంక్షేమ అదికారిణి జ్యోతి వివిధ శాఖల జిల్లా అధికా రులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాస రావు, వివిధ శాఖల సిబ్బంది పా ల్గొన్నారు



## సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**పాలేరు డిసెంబర్ 09 ( నినాదం):** తెలంగాణ ప్రధాత ఏ.ఐ.సి.సి మాజీ అధ్యక్షురాలు సోని యాగాంధీ 79 వ జన్మదినం సందర్భంగా కూ కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ అభ్యర్థి శ్రీలత పసుపులేటి మాట్లాడుతూ తెలంగాణా వాసుల ఎన్నో ఏండ్ల కలలను సాకారం చేసిన మహానియురాలు ప్రధాని పదవిని సైతం తృణప్రాయంగా పక్కనపెట్టి గొప్ప వనిత సోనియాగాంధీ అని వారి నాయకత్వం లో పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు మహిళలు అందరికీ ఆదర్శం మూర్తి సోనియా అమ్మ అని మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామమూర్తి నాయకులు, మాజీ సర్పంచ్ రాయపూడి నవిన్,మామిడి వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు బోడ్డు బోందయ్య,మైసా శంకర్ దోసపాటి శేఖర్ యువజన నాయకులు జెర్రపోతుల అంజనీ యువజన నాయకులు కోమ్మరి నరేష్, సీతారావమ్మ,చిన్నంశెట్టి రాంబాబు,నవత బ్రహ్మం, చిట్టెంశెట్టి వెంకటేష్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, వాక శ్రీనాథ,శ్రీను కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మొదటి విడత ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

**నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్**





**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 9 (నినాదం):** తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని, ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు కోడ్ అమలులో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణీ కుముదిని సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్, జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్ల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి అదనపు కలెక్టర్, దేవ సహాయం, జనరల్ అబ్జర్వర్, రాజ్యలక్ష్మి, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, ఇతర అధికారులు, లతో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. మొదటి విడత గ్రామపంచాయతీల ఎన్నికల పోలింగ్ కు ఎలక్షన్ 48 గంటల ముందు ప్రచారం ముగించాలని, ఎన్నికల నియమ నిబంధనలు అనుసరిస్తూ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. మొదటి విడత ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎన్నికలు నిష్పక్షపాతంగా నిర్వహించేలా అధికార యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆమె జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ మొదటి విడత ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు లేకుండా ఆరు మండలాల్లో కొనసాగే మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను సమన్వయంతో పనిచేసి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, , వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు వివరించారు. పోలింగ్ రోజున ఉదయం 9 గంటలకు 11 గంటలకు ఒంటిగంటకు అందించే పోలింగ్ వివరాలను ఎప్పటికప్పుడు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహణతోపాటు మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని రూట్ ఆఫీసర్లు జోనల్ ఆఫీసర్లు, పర్యవేక్షణలో పోలింగ్ ప్రక్రియలను అత్యంత సజావుగా పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ గణపట్ రావు పాటిల్ మాట్లాడుతూ... మొదటి విడతలో జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జిల్లాల పోలీస్ యంత్రాంగం పటిష్ట చర్యలు తీసుకుందని, ఇక్కడ అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లతో పాటు అవసరమైన చోట్ల పోలీస్ పహారాన్ని ఏర్పాటు చేసినట్లు ఎస్పీ ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ... జిల్లాలో ఎన్నికలు అత్యంత సజావుగా జరిగేలా ప్రతి ఎన్నికల పోలింగ్ సిబ్బందికి పకడ్బందీగా శిక్షణ తరగతులు అందజేయడంతో పాటు మూడు విడుదల్లో రన్నిమజేషన్ చేసి ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ తరగతులకు తో పాటు పోలింగ్ ప్రక్రియలు చేపట్టే ప్రతి అంశాన్ని వివరించడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు వివరించారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా వ్యయ పరిశీలకులు భీమ్లా నాయక్, డిపిఓ శ్రీరాములు, ఎన్నికల నోడల్ అధికారులు భాస్కర్, సీతారాం నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో తొలి విడత పంచాయతీ ఎన్నికలు

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్ 9(నినాదం):** జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, జనరల్ అబ్జర్వర్ సర్వేశ్వర్ రెడ్డి, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, పోలీసు శాఖ అధికారులు, ఎన్నికల సిబ్బందితో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గురువారం నిర్వహించనున్న తొలి విడత ఎన్నికల కోసం కేటాయించిన సిబ్బంది తమ విధులకు సంబంధిత కేంద్రాల్లో రేపు ఉదయం తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అన్ని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సామాగ్రిని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి సమయానుసారంగా తరలించాలని అన్నారు. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రి తగినన్ని ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు ఓటింగ్ జరగనుండటంతో, ప్రజల్లో అవగాహన కల్పించేలా పంచాయతీ వాహనాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పటిష్ట బందోబస్తుతో పాటు వీడియో పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని, వీడియో కెమె రాలు బ్యాలెట్ బాక్సులను నిరంతరం వ ర్య వే క్షిం చే లా అమర్చాలని ఆదేశించారు. ఎన్నికల సిబ్బంది పూర్తిస్థా యిలో అ వ గా హ న తో పనిచేయాలని, వారు కలిగే సందేహాల నివృత్తికి తగిన శిక్షణ ఇవ్వాలని అధికారులకు సూచించారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులు తరలించేందుకు అవసరమైన రవాణా వా హనాలను ముందుగానే సిద్ధం చేసుకుని, నిర్దేశించిన రూట్లలోనే తరలించా లన్నారు. పోలింగ్ రోజు నివేదికలు సమర్పించేందుకు ప్రత్యేక ఆపరేటర్‌ను నియమించి, వారికి తగిన శిక్షణ ఇచ్చి సమయానికి అన్ని నివేదికలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమ ల్లో ఉన్నందున పోలింగ్ అనంతరం ర్యాలీలు, సంబ రాలు, విజయోత్సవాలు నిర్వహించేందుకు అనుమతి ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన భోజనం, రవాణా వంటి సదుపాయాలు ఖచ్చితంగా కల్పించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడు తూ.. ప్రశాంత వాతావరణంలో జరుగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని తెలిపారు.

## కేసీఆర్ హయాంలో పంచాయతీల అభివృద్ధి





**అభివృద్ధికి బిఆర్ఎస్ పెద్దపీట**

**ఎన్నికల ప్రచారంలో కాపు సీతాలక్ష్మి**


**కొత్తగూడెం, డిసెంబర్9(నినాదం):** బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి అన్నారు. మంగళవారం చుంచుపల్లి మండలం ప్రశాంతినగర్ గ్రామపంచాయ తీలో బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి తాటి వెంకటేశ్వర్లు గెలుపు కోసం మేషన్ కాలనీ, ఎస్సీబీ నగర్ ప్రాంత ఓటర్లను అభ్యర్థించారు. తొలి తెలంగాణ సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కేసీఆర్ హయాంలో గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడ మైదానాలు, పల్లె దవాఖాన, వైకుంఠధామం, స్వచ్ఛ ట్రాక్టర్ ఏర్పాటు చేశారన్నారు. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్లద్వారా తాగునీరు అందించారని తెలిపారు. రూ.200 ఉన్న పెన్షన్ ను రూ.2 వేలకు పెంచిన ఘనత గత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు. ఆడబిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మి, బిడ్డ పుడితే కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు అందించి సంక్షేమానికి అభివృద్ధికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఈ ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పూర్ణచందర్, మద్దెల సుధీర్, షణ్ముఖ సాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్చి తోటలోనూ ప్రచారం.. బొట్టు పెట్టి ఓట్లు అభ్యర్థిస్తూ..



**పాలేరు డిసెంబర్ 09 ( నినాదం):** నేలకొండపల్లి మండలంలోని కోరట్లగూడెం కాంగ్రెస్ అభ్యర్థి కొత్తపల్లి త్రివేణి విన్నూత తరహాలో ప్రచారం చేస్తున్నారు. మంగళవారం ఇండ్ల వద్ద కాకుండా కూలీలు, రైతులు అంతా వ్యవసాయ క్షేత్రాలలో ఉండటంతో అక్కడికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. మిర్చి తోటలతో మహిళ కూలీలు, రైతులు వద్ద కు వెళ్లి బొట్టు పెట్టి ఓటు అడిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... నన్ను ఆశీర్వదిస్తే మీ కష్టాలలో పాలు పంచుకుంటానని పేర్కొన్నారు. గ్రామాన్ని దశల వారీగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదల్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, నాయకులు మార్తి కోటి, శంబయ్య, సుబ్బయ్య, మైబు, పాషా. చిన్న మైసయ్య, గాదె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



**కొత్తగూడెం, డిసెంబర్9(నినాదం):** బిఆర్ఎస్ నాయకులు మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఆరిఫ్ ఖాన్ ఖమ్మం ఎంపీ రాంసహాయం రఘురాం రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు జేబీ శౌరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఆళ్ల మురళి, ఊకంటి గోపాలరావు, జేవిఎస్ చౌదరి, నాగేంద్ర త్రివేది, భద్రాద్రి కొత్తగూడెం ఓబీసీ జిల్లా చైర్మన్ అల్లాడి నరసింహారావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గౌస్ మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు.. అభివృద్ధికి మలుపు

**ప్రతి గ్రామంలో రహదారులు, మంచినీరు, విద్యుత్, సౌకర్యాలు కల్పించా**

**పేదలందరికీ పక్కా గృహాలు ఇప్పించా**

**సింగరేణి ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేశా**

**మాజీమంత్రి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి వనమా**





**కొత్తగూడెం,డిసెంబర్9(నినాదం):** గ్రామపంచాయతీలు జరుగుతున్న ఎన్నికల బరిలో నిలిచిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కాంక్షి స్తూ మాజీ మంత్రి, నియోజకవర్గ ఇన్చార్జ్ విస్తృత ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం చుంచుపల్లి మండల పరిధిలోని త్రీ ఇంక్లైన్, ఫోర్ ఇంక్లైన్, రుద్రంపూర్, ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వనమా వెంకటేశ్వరరావుకు ఆయా గ్రామాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. మేళ తాళాలతో, డప్పు వాయిద్యాలతో మహిళలు, యువకులు డాన్సులు వేసుకుంటూ ఎదురేగి స్వాగతం పలికారు. ప్రత్యేక వాహనంపై నిలుచుని మాజీ మంత్రి వనమా ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల బరిలో నిలిచిన బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా వనమా వెంకటేశ్వర మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు అందించిన సహకారంతోనే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, రాష్ట్ర మంత్రిగా పనిచేశానని నియోజకవర్గ ప్రజలను తాను ఎప్పుడు మరువలేనన్నారు. వనమా... అని పిలిస్తే.... తానున్నానంటూ ఆయా గ్రామాలకు వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించడం జరిగిందన్నారు. అయితే గ్రామపంచాయతీ సర్పంచ్‌గా గెలిచిన తాను గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసు నాని అందుకే గ్రామీణ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. సింగరేణి ప్రాంతాల్లో నివాసముంటున్న ఇల్లు లేని ప్రజలకు ఎంతోమందికి ఇల్లు నిర్మాణం చేయించి కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఫోర్ ఇంక్లైన్, గౌతమ్ పూర్,రుద్రంపూర్ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఎంతగానో కృషి చేశాను అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణం తో పాటు మంచినీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం వంటి అనేక సమస్యలను పరిష్కరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా ప్రతి గ్రామంలో క్రీడాస్థలాలు, ప్రత్యేకించి స్మశాన వాటికల నిర్మాణాలు వాటిలో సౌకర్యాలు కల్పన కూడా చేయించడం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, మాజీ మంత్రిగా కేటీఆర్ ల సహకారంతో నియోజకవర్గంలో ఎంతగానో అభివృద్ధి చేశానన్నారు. ఒకానొక దశలో సింగరేణి కొత్తగూడెం మీడియాలో ఫైవ్ ఇంక్లైన్ బొగ్గు గని మూత పడిపోతుందని యాజమాన్యం ప్రకటించడమే కాకుండా ఆ బొగ్గు గనుక పని చేస్తున్న కార్మికులను ఇద్దరు ప్రాంతాలకు బదిలీ చేస్తున్న సందర్భాన్ని కూడా తాను అడ్డుకున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తు చేశారు. యాజమాన్యం కళ్ళు తెరిపించేందుకు ఆమరణ నిరాహార దీక్ష కూడా నిర్వహించాను అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కృషిని ముఖ్యంగా గ్రామీణ ప్రజలు మర్చిపోలేరన్నారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సింగరేణి ప్రాంతాల్లోని కార్మిక వార్డుల్లో విస్తరించి ఉన్న గ్రామపంచాయతీలో ఎన్నికల బరిలో నిలిచిన బిఆర్ఎస్ అభ్యర్థుల్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో వనమా రాఘవేంద్రరావు ప్రజలతోపాటు నడుచుకుంటూ ముందుకు సాగారు. రాఘవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమాల్లో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో పాటు బట్టు మంజుల, సింధు తపస్వి, ఆంగోత్ శివ, గౌతమ్ పూర్ శ్రీకాంత్, యాకయ్య, కన్ని, కరాటే శీను, రామంచ శ్రీను, నాగమణి, పొందుగల శ్రీధర్, గుమ్మడి సాగర్, కొయ్యాడ శీను, రామవరం సురేందర్, ఆవునూరు చంద్రయ్య, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## 'స్థానికం'పై కంకి కొడవలి పట్టు

**-సిపిఐకి ఏడు పంచాయతీలు ఏకగ్రీవం**

**-కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ హవా**





**కొత్తగూడెం, డిసెంబర్9(నినాదం):** కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని ఏడు గ్రామపంచాయతీ సర్పంచ్ స్తనాలు సిపిఐ కైవసం చేసుకుంది. నియోజకవర్గంలో రెండు, మూడో దఫాలో ఎన్నికలు జరుగుతుండా రెండో దఫాలో జరగనున్న ఎన్నికల్లో ఐదు పంచాయతీలు, మూడో దఫాలో జరగనున్న ఎన్నికల్లో రెండు స్థానాలుమొత్తంగా నియోజకవర్గంలో ఏడు పంచాయతీ సర్పంచ్ స్తనాలు సిపిఐ బలపర్చిన అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. సుజాతనగర్ మండల పరిధిలోని రామవరం ఏరియా 2 ఇంక్లైన్ గ్రామపంచాయతీలో సిపిఐ పూర్తి పట్టు సాధించింది. సర్పంచి స్థానంతోపాటు పంచాయతీలో ఉన్న ఎనిమిది వార్డు స్థానాలు సిపిఐ ఏకగ్రీవంగా గెలిసి సత్తా చాటగా, గుగులోత్ అరుణ సర్పంచిగా ఏకగ్రీవమైంది. చుంచుపల్లి మండల పరిధిలోని మేజర్ గ్రామపంచాయతీలో భూక్య శాంతి ఏకగ్రీవంగా ఎన్నికై నాలుగు దశాబ్దాలుగా ఈ సిపిఐ స్థానాన్ని పదిలం చేసుకుంది. పాల్వంచ మండలంలోని బిక్కుతండా గ్రామ పంచయతీ సర్పంచిగా భూక్యా శాంతి, సంగేమ్ గ్రామపంచాయతి సర్పంచిగా బానోత్ రవి, తవిసేలగూడెం గ్రామపంచాయతీ సర్పంచిగా జి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ సర్పంచులకు, వార్డు సభ్యులకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా శుభాకాంక్షలు తెలిపారు. పారదర్శకంగా పాలనా అందించి సమస్యల పరిస్కారంకోసం నిరంతరం పనిచేయాలని సర్పంచులకు వారు సూచించారు.

**సోనియా గాంధీ చొరవతోనే**

## ప్రత్యేక తెలంగాణ ఏర్పడింది

**-కాంగ్రెస్ భవన్‌లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ 79వ పుట్టినరోజును జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ భవన్‌లో నాయకులు మంగ ళవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు విపుల్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నగేష్ రెడ్డి మాట్లాడుతూ సోనియా గాంధీ చొరవతోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడిందని, వారికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు. నగర అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ మాట్లాడుతూ ప్రధాని అయ్యే అవకాశం ఉన్నప్పటికీ ఆమె మన్మోహన్ సింగ్ ను ఎన్నుకున్నారని, ప్రజా సేవ కోసం జీవితం అంకితం చేశారని పేర్కొన్నారు. ఈసందర్భంగా వారు సోనియా గాంధీకి శుభాకాంక్షలు తెలుపుతూ, ఆమె ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్, నుడా చైర్మన్ కేశ వేణు, పీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి ,భక్తవత్సలం,జావీద్ అక్రమ్, రత్నాకర్,రామర్తి గోపి,విపుల్ గౌడ్,వేణు రాజ్,రాజా నరేందర్ గౌడ్ ,సేవాదళ్ సంతోష్,యాదగిరి,ఈసా,మఠం రేవతి,అబ్దుల్ ఎజాజ్ ,పోల ఉష,చంద్రకళ,లవంగ ప్రమోద్,సకినాల శివ కుమార్,అంతరెడ్డి విజయ్,పాల్ రెడ్డి,విజయ లక్ష్మీ ,సుజాత,ఆశబి,మాలిక బేగం,రాజేంద్ర ప్రసాద్ ,నరేందర్ గౌడ్ ,విజయ రాణి,స్వప్న,మీనా,షకీల్,ముస్తఫా,ఆదే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


## శివాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం) :** శివాజీ మహరాజ్ ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అర్బన్ ఎమ్మెల్యే ధ న్ పాల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ చత్రపతి శివాజీ మహరాజ్ 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శివాజీ ఫొటో ప్రతి ఇంట్లు ఉండాలని సూచించారు. కార్యక్రమంలో శివాజీ మహారాజ్ సేవాసమితి అధ్యక్షులు లక్ష్మణ్ శివాజీ మాట్లాడుతూ ప్రతి హిందూ గుండెల్లో శివాజీ ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో త్రిమూర్తి పవన్, రాజు సుబేదార్, ప్రణయ్, విజయ్ కుమార్, సాయి, చందు, సుకుమార్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**యాసంగిలో 3 లక్షల ఎకరాల**


## వరి సాగుకు రైతులు సిద్ధం




**పాలేరు డిసెంబర్ 09 ( నినాదం):** ఖమ్మం,జిల్లాలో 2.20 లక్షల ఎకరాలు మొక్కజొన్న సాగుకు రైతులు ప్రణాళికలు తయారు చేసుకుంటున్నట్లు జిల్లా వ్యవ సాయ హాధి కారి డి.పుల్లయ్య తెలిపారు. మండలంలోని ముజ్జుగూడెంలో మొక్కజొన్న సాగు ను పరిశీలించారు. బోదులబండ లో డ్రమ్ సీడర్ సాగు ను పరిశీలించారు. అనంతరం రైతులకు సోసైటీ తయారు చేసిన రైతు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో మొక్కజొన్న సాగు లో రైతులు బిజీగా ఉన్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 3.5 లక్షల,ఎకరాల వరి సాగు చేసినట్లు తెలిపారు. అందులో ఇప్పటి వరకు 2.30 లక్షల ఎకరాలు కోతలు కోసినట్లు తెలిపారు. జనవరి మొదటి వారం లోపు పూర్తిగా వరి కోతలు పూర్తి కానున్నట్లు తెలిపారు. యాసంగితో దాదాపు 3 లక్షల ఎకరాలు వరి సాగు చేసేందుకు రైతులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

## ధాన్యం కేటాయింపునకు బ్యాంక్ గ్యారంటీ తప్పనిసరి

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 09 (నినాదం):** జిల్లాలోని రైస్ మిల్లర్లకు వరిధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజి ట్ చూపించడం తప్పనిసరి అని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో రైస్ మిల్లర్ల తో ధాన్యం కేటాయింపు, బ్యాంక్ గ్యారంటీ, పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీపై అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అని అన్నారు. రైస్ మిల్లులు అందజేసిన బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయిం పులు చేయడం జరుగుతుందని తెలిపారు. యాసంగి 2024-25 పంటకు సంబంధించి డిసెంబర్ 8 వరకు జిల్లాలో పెండింగ్ ఉన్న 12 శాతం సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశిం చారు. జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించి 1,07,676 మెట్రిక్ టన్నులు సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 95 వేల 100 మెట్రిక్ టన్నులు సిఎం ఆర్ రైస్ డెలివరీ పూర్తి చేశారని, పెండింగ్ 12 వేల 576 మెట్రిక్ ట న్నులు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లుల వారీగా పెండింగ్ ఉన్న సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ, బ్యాంక్ గ్యారంటీపై అద నపు కలెక్టర్ సమీక్షించి, వెంటనే బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని, పెం డింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సర ఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరు లు పాల్గొన్నారు

# రెవెన్యూ సేవలు మరింత సులభతరం

**రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు**
**ఆటో మ్యుటేషన్ జరగాల్సిందే**
**2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి**
**రెవెన్యూ అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు**
**పాస్‌పోర్ట్ తరహా కార్యాలయాలను ఏర్పాటు చేస్తామన్న మంత్రి**




**అమరావతి, డిసెంబర్9(నినాదం):** రెవెన్యూ సేవలను మరింత సులభతరం చేయాలని ఆ శాఖ ఉన్నతాధికారులను సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాలు ఆటో మ్యుటేషన్ జరగాలని ఆయన పేర్కొన్నారు. 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలని ఆయన ఉన్నతాధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌తోపాటు ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని ఈ సందర్భంగా వారికి సూచించారు. రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని వారికి తెలిపారు. ప్రతి నెలా రెవెన్యూ శాఖపై సమీక్ష నిర్వహిస్తానని వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తం అయ్యేలా వ్యవస్థను రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. రెవెన్యూ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష అనంతరం మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. గత పాలకులు చేసిన పాపాల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగు తున్నాయని మండిపడ్డారు. ఏడాదిన్నరగా వైసీపీ ప్రభుత్వ పాపాలు కడిగేందుకు కృషి చేస్తున్నందు వల్లే ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. దోచుకునేందుకు గత పాలకులు అస్తవ్యస్తం చేసిన విధానాలు ఇప్పుడిప్పుడే ఒక కొలిక్కి వస్తున్నాయని పేర్కొన్నారు. 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశామని వివరించారు. అవినీతి,అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్ట్ కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం చంద్రబాబు సూచించారన్నారు. జాయింట్ కలెక్టర్లు లేని జిల్లాలకు వెంటనే వారిని నియమించాలని సీఎం ఆదేశించారని చెప్పారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోసమే జేసీలు పని చేయాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారన్నారు. భూ సమస్యలన్నింటికీ ఇకపై జాయింట్ కలెక్టర్లదే బాధ్యత అని మంత్రి అనగాని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 'జీరో ఎర్రర్ రెవెన్యూ వ్యవస్థ' ఏర్పాటు దిశగా ఏపీ ప్రభుత్వం కృషి చేస్తోందని రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సచివాలయంలో రెవెన్యూశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.. కీలక సూచనలు చేసినట్లు తెలిపారు. స్టాంప్ రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా ఈ ఏడాది రూ.10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని సీఎం చెప్పారని మంత్రి తెలిపారు. అవినీతి, అక్రమాలకు తావులేకుండా పాస్‌పోర్టు కార్యాలయాల తరహాలో రిజిస్ట్రేషన్ కార్యాలయాలు తీసుకురావాలని సీఎం ఆదేశించారన్నారు. వెబ్ ల్యాండ్‌లో ఏ మార్పు జరిగినా.. అది ఆన్‌లైన్‌లో శాశ్వతంగా నిక్షిప్తమయ్యే వ్యవస్థ తీసుకొస్తున్నట్లు తెలిపారు. గత పాలకులు చేసిన తప్పుల వల్లే రెవెన్యూ సమస్యలు కొనసాగుతు న్నాయని విమర్శించారు. 'గత పాలకులు చేసిన అస్తవ్యస్తవిధానాలు ఇప్పుడిప్పుడే ఓ కొలిక్కి వస్తున్నాయి. మొత్తం 7,600 గ్రామాల్లో పకడ్బందీగా రీ సర్వే పూర్తి చేశాం. జేసీలు లేని జిల్లాలకు వెంటనే జేసీలను నియమించాలని సీఎం ఆదేశించారు. 26 జిల్లాల్లోనూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే జేసీలు పనిచేయాలని సీఎం స్పష్టం చేశారు. భూ సమస్యలన్నింటికీ ఇక జేసీలదే బాధ్యత అని చెప్పారు' అని అనగాని వెల్లడించారు. 22ఏ, ఫ్రీ హోల్డ్ సమస్యలు పరిష్కారానికి చిత్తశుద్ధితో ఉన్నామని అనగాని పేర్కొన్నారు. భూ వివాద రహిత ఆంధ్రప్రదేశ్‌ని తీర్చిదిద్దేందుకు ప్రతి బుధవారం కలెక్టర్లు, జేసీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంపై గురువారం మంత్రి వర్గ ఉపసంఘం భేటీకానున్నట్లు తెలిపారు.




## భవానీ దీక్షలకు భారీగా ఏర్పాట్లు

**ఇంద్రకీలాద్రిని సందర్శించిన హోంమంత్రి**





**విజయవాడ, డిసెంబర్9(నినాదం):** విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీదుర్గమ్మను దర్శించుకునేందుకు వచ్చే భవానీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. మంగళవారం ఇంద్రకీలాద్రిపై భవానీ దీక్షా విరమణల ఏర్పాట్లను దేవస్థాన ఉన్నతాధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. డిసెంబర్ 11వ తేదీన భవానీ భక్తుల దీక్ష విరమణ ప్రారంభమవు తుందన్నారు. ఇవి 15వ తేదీ వరకు జరుగుతాయని వివరించారు. ఈ ఏడాది దాదాపు 6 లక్షల మందికి పైగా భవానీలు వస్తారని అంచనా వేస్తున్నామని తెలిపారు. ఇంద్రకీలాద్రి కొండ చుట్టూ 9 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ అనంతరం భవానీలు దుర్గమ్మ వారిని దర్శించుకుంటారని చెప్పారు. భవానీల రాక సందర్భంగా డిసెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై వీఐపీ, వీవీఐపీ దర్శనాలు రద్దు చేసినట్లు వెల్లడించారు.

## లారీలు ఢీకొని డ్రైవర్ సజీవ దహనం

**ప్రకాశం జిల్లా బెస్తవారిపేట వద్ద ఘటన**

**బెస్తవారిపేట, డిసెంబర్9(నినాదం):** ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బెస్తవారిపేట మండలం పెంచికలపాడు వద్ద రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ దుర్ఘటనలో ఒక లారీ డ్రైవర్ క్యాబిన్‌లోనే చిక్కుకుపోయి మంటల్లో కాలి సజీవ దహనమయ్యారు. వివరాల్లోకి వెళ్తే, అనంతపురం నుంచి టమాటా లోడ్‌తో రాజమండ్రికి వెళ్తున్న లారీ పెంచికలపాడు వద్దకు రాగానే టైరు ఒక్కసారిగా పేలిపోయింది. దీనితో లారీ అదుపుతప్పి ఎదురుగా వస్తున్న ఆయిల్ ట్యాంకర్‌ను బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు టమాటా లారీ బోల్తా పడగా, ఆయిల్ ట్యాంకర్ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ఘటనలో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ పైడికొండల దుర్గారావు (40) క్యాబిన్‌లోనే ఇరుక్కుపోయాడు. ఆ వెంటనే లారీలో మంటలు చెలరేగి వేగంగా వ్యాపించాయి. దీంతో అతను అక్కడికక్కడే సజీవ దహనమయ్యాడు. మృతుడిని పశ్చిమ గోదావరి జిల్లా దేవరపల్లి వాసిగా గుర్తించారు. విశాఖ సమీపంలోని పరవాడ నుంచి చమురు లోడ్ చేసుకుని తాడిపత్రిలోని ఒక సిమెంట్ పరిశ్రమకు వెళ్తుండగా ఈ విషాదం జరిగింది. సమాచారం అందుకున్న గిద్దలూరు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐటీ, మౌలిక సదుపాయాలకు మద్దతివ్వండి

**ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మను కోరిన లోకేష్**
**విజయవంతంగా సాగుతున్న లోకేష్ పర్యటన**

**అమరావతి, డిసెంబర్9(నినాదం):** మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతోంది. ప్రముఖ కంపెనీల సీఈవోలు, ప్రతినిధులతో మంత్రి వరుసగా భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి లోకేష్... ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్‌ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని వినతి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్‌లు, ఆర్ అండ్ డి సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని కోరారు. స్కేలబుల్ స్యాస్ మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతో పాటు ఏపీలో ఎస్ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థకు 500ం సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయని తెలిపారు. వీటిలో ఫైనాన్స్, హెల్త్‌కేర్, రిటైల్, టెక్నాలజీలో పాటు ఫార్చ్యూన్ సహా 500 కంపెనీలు ఉన్నాయని వెల్లడించారు. భారతదేశంలోని బెంగళూరు, హైదరాబాద్‌లో ప్రధాన కేంద్రాల ద్వారా ఏఐ ఓప్స్, క్లౌడ్ నేటివ్ మానిటరింగ్‌లో ఆవిష్కరణలను ముందుకు తెస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ పేర్కొన్నారు.అంతకు ముందు అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్‌ను మంత్రి లోకేష్ కలిశారు. విశాఖనగరం ఐటీ, డేటా



హబ్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతోందని.. ఆంధ్రప్రదేశ్‌లో సెలెస్టా క్యాపిటల్ డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని అన్నారు. కంపెనీలకు ఏపీ ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమైన సమగ్ర ప్రోత్సాహకాలను అందిస్తోందని వివరించారు. పరిశ్రమలకు నిరీ?త సమయంలో నేరుగా ప్రోత్సాహకాలను అందించేందుకు దేశంలోనే తొలిసారిగా ఎస్క్రో ఎకౌంట్ విధానాన్ని ప్రారంభించనునట్లు మంత్రి లోకేష్ వెల్లడించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టిసారిస్తున్నామని సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్‌నర్ అరుణ్ కుమార్ తెలిపారు. సెమీకండక్టర్లు, ఏఐ, రోబోటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ వంటి డీప్ టెక్ రంగాలు, సాస్, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ లాంటి ఎంటర్ ప్రైజింగ్ సాఫ్ట్ వేర్, గ్లోబల్ మార్కెట్‌లను అనుసంధానించే స్టార్టప్‌లలో పెట్టుబడులకు తాము ప్రాధాన్యతనిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని అరుణ్ కుమార్ వెల్లడించారు.

## అమెరికాలో బిజీగా మంత్రి లోకేశ్

**పెట్టుబడుల కోసం పలు సంస్థలతో భేటీ**




**అమరావతి, డిసెంబర్9 (నినాదం):** అమెరికాలో మంత్రి నారా లోకేశ్ పర్యటన కొనసాగుతోంది. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వివిధ సంస్థల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో సమావేశ మయ్యారు. అమరావతిలో డిజైన్ / ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్‌తోనూ భేటీ అయ్యారు. ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలన్నారు. శాన్ ఫ్రాన్సిస్కో కాన్సులేట్ జనరల్ శ్రీకర్ రెడ్డితో సమావేశమై.. ఏపీలో డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితోనూ మంత్రి సమావేశమయ్యారు. ఏపీలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. సేల్స్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రమేష్‌తో సమావేశమై.. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చ్ వింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. రిగెట్టి కంప్యూటింగ్ సీటీవో డేవిడ్ రివాస్‌తో భేటీ అయ్యారు. ఏపీలో ఎలక్ట్రోలైజర్ తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

**ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం ఏర్పాటు**

**అమరావతి, డిసెంబర్9(నినాదం):** శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలే బ్రహ్మోత్సవాల సందర్భంగా సీఎం చంద్రబాబు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఏ కంపార్ట్‌మెంట్‌లో భక్తులు ఎంతసేపటి నుంచి వేచి ఉన్నారనే వివరాలను ఏఐ టెక్నాలజీతో గుర్తిస్తారు. ఎక్కువసేపు నిరీక్షిస్తున్న వారికి ప్రాధాన్యతనిచ్చి, వారిని త్వరగా దర్శనానికి పంపేలా చర్యలు తీసుకుంటారని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో మురళీకృష? వివరించారు. భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి దర్శనం పూర్తయ్యే వరకు పూర్తి సమాచారం డాష్‌బోర్డులో కనిపిస్తుంది. దర్శనమే కాకుండా, అన్నప్రసాదాల వితరణను కూడా ఈ కేంద్రం సమర్థవంతంగా నిర్వహిస్తుంది. ఎంతమంది భక్తులకు అన్నప్రసాదం అందించారు, ఇంకా ఎంతమందికి అవసరం అనే వివరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుంది. భద్రతను పెంచేందుకు 250 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను కొనుగోలు చేయనున్నారు. నేర చరిత్ర ఉన్నవారి డేటాను దీనికి అనుసంధానం చేసి, అనుమానితులను సులువుగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే



తిరుమలకు వచ్చే వాహనాల సమాచారాన్ని పర్యవేక్షిస్తూ, కాలుష్య నియంత్రణకు పాత వాహనాలను నిలిపివేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.30 కోట్లకు చేరుతుందని అంచనా. ఏడుగురు దాతలు ఈ కేంద్రం నిర్మాణానికి సహకారం అందించారు. ఏడాది పాటు దీని నిర్వహణ బాధ్యతలను కూడా వారే చూసుకోనున్నారు. మొత్తం మీద భక్తులకు ఈ ఆధునిక సాంకేతికతతో తిరుమలలో పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

## ఏపీ ఫైబర్ నెట్ కేసులో ఉత్తర్వులపై ఉత్కంఠ

**విజయవాడ, డిసెంబర్9(నినాదం):** దొడ్డిదారిన తనపై నమోదైన ఫైబర్‌నెట్ కుంభకోణం కేసును క్లోజ్ చేసుకునేందుకు చంద్రబాబు తీవ్రంగా ప్రయత్నిస్తున్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ ప్రయత్నానికి వైఎస్సార్‌సీపీ నేత, ఫైబర్‌నెట్ మాజీ చైర్మన్ గౌతమ్ రెడ్డి రూపంలో ట్విస్ట్ ఎదురైంది. తాజాగా గౌతమ్‌రెడ్డి వేసిన పిటిషన్‌ను విచారించిన విజయవాడ ఏసీబీ కోర్టు.. ఉత్తర్వులను రెండ్రోజుల పాటు వాయిదా వేసింది. 2023లో ఫైబర్ నెట్ టెండర్ల కేటాయింపులో సుమారు రూ.300 కోట్లకు పైగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఏపీ సీడీఐ కేసు నమోదు చేసింది. బ్లాక్ లిస్టులో ఉన్న 'టెర్రా సాఫ్ట్' అనే సంస్థకు నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు కట్టబెట్టారని ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. ఈ కేసులో ఆనాటి మాజీ సీఎం చంద్రబాబును కూడా నిందితుడిగా చేర్చింది. విచారణలో భాగంగా కొందరిని అరెస్ట్ చేయడంతో పాటు, ఆస్తుల అటాచ్‌మెంట్‌కు కూడా సిద్ధమైంది. అయితే.. అదే సీడీఐ ఇప్పుడు ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు నాయుడికి ఏ పాపం తెలియదని.. ఈ కేసు క్లోజ్ చేయమని పిటిషన్ దాఖలు చేసింది. ఎలాంటి ఆధారాలు లభించలేదని, అందుకే కేసును మూసివేస్తున్నట్లు సీఐడీ, సిట్ అధికారులు ఏసీబీ కోర్టుకు నివేదిక సమర్పించారు. మాజీ ఎండీలు సైతం ఇందుకు అంగీకారం తెలిపారు. అయితే.. ఇక్కడే ట్విస్ట్ చోటు చేసుకుంది. తన ఫిర్యాదుతో ప్రారంభమైన కేసును, తనకు కనీస సమాచారం ఇవ్వకుండా, తన వాదనలు వినకుండా ఎలా మూసివేస్తారని పూనూరు గౌతమ్ రెడ్డి అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఈ కేసును క్లోజ్ చేయొద్దంటూ ప్రొటెస్ట్



పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌లో ఇవాళ గౌతమ్ తరఫున పొన్నవోలు సుధాకరరెడ్డి వాదనలు వినిపించారు. సీఐడీ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు గతంలో దర్యాప్తు సంస్థ పేర్కొన్న అభియోగాలను, వివరాలను.. ఇప్పుడు అధికారం ఉండడంతో కేసును మూసేయించేందుకు జరుగుతున్న ప్రయత్నాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు పొన్నవోలు. వాదనలు విన్న విజయవాడ ఏసీబీ కోర్టు ఈ పిటిషన్ ఆర్డర్స్‌ను 11వ తేదీకి వాయిదా వేసింది ఏసీబీ కోర్టు. కోర్టు తీసుకోబోయే నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**బాబూ.. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వం..**

## మనుగడ సాగించలేదు

**వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి**



**గుంటూరు, డిసెంబర్9 (నినాదం):** ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్నారు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి. చంద్రబాబు లాంటి నియంతలు కాలగర్భం లో కలిసిపోవడం ఖాయం అంటూ ఘాటు విమర్శలు చేశారు. కూటమి పాలనలో విద్యార్థులు విద్యను మధ్యలోనే వదిలేసి కూలి పనులకు వెళ్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయని అన్నారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తున్న పానుగంటి చైతన్యను నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. గతంలో ఎన్నడూ ఇలాం టి దుర్మార్గపు ప్రభుత్వాన్ని చూడలేదు. ప్రశ్నించే గొంతులను అణిచివేయాల నుకోవడం అవివేకం. పానుగంటి చైతన్య చేసిన నేరం ఏంటి.. విద్యార్థి సమస్యలపై పోరాటం చేయడం తప్పా?. గత ఐదేళ్ల కాలంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రతీ ఏడాది చిత్తశుద్ధితో ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేశారు. కూటమి ప్రభుత్వం ఫీజు రిబర్స్మెంట్ అమలు చేయకపోవడంతో విద్యార్థులను కాలేజీల యాజమాన్యం వేధిస్తున్నాయి. కళాశాలకు అనుమతించడం లేదు, హాల్ టికెట్ ఇవ్వ కుండా, పరీక్షలకు దూరం చేస్తున్నారు. కోర్సు కంప్లీట్ అయినా సర్టిఫికెట్ ఇవ్వడం లేదు. కూటమి పాలనలో విద్యార్థులు విద్యను మధ్యలోనే వదిలేసి కూలి పనులకు వెళ్తున్నారు. చంద్రబాబు పాలన విద్యార్థుల పాలిట శాపంగా మారింది. చంద్రబాబు లాంటి నియంతలు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం. విద్యార్థులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాగించలేదు. భవిష్యత్తులో సీఎం క్యాంపు కార్యాలయాన్ని కూడా ముట్టడిస్తాం' అని హెచ్చరించారు.

## అప్పులు.. దివాళా కోరు ప్రభుత్వం చంద్రబాబుదే..

**తాడేపల్లి, డిసెంబర్9(నినాదం):** రైతును గుడ్డికన్నుతో చూడడం ముఖ్యమంత్రి చంద్రబాబు విధానమని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. తాజాగా చంద్రబాబు మీడియా సమావేశంలో చేసిన ఆరోపణలు.. అసత్య ప్రచారాలపై పేర్ని నాని మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వ్యవసాయం, ధాన్యాగారంగా ఏపీకి బ్రాండ్ ఉండేది. అలాంటి బ్రాండ్‌ను దెబ్బ తీసింది చంద్రబాబే. చంద్రబాబు ఎప్పటికీ రైతు వ్యతిరేకే. గంటన్నర చంద్రబాబు ప్రసంగంలో అసత్యాలు, నిందలు, విషం వెదజల్లారు. రైతును గుడ్డికన్నుతో చూడడం చంద్రబాబు విధానం. ప్రభుత్వంలో ఎవరున్నా రైతుహితం కోసం పని చేశారు. కానీ చంద్రబాబు ఒక్కరే వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేస్తారు. ఈ విషయాన్ని ఎవరైనా అంగీకరిస్తారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచింది. ఎన్నికల ముందు ఏపీ అప్పులు రూ.14 లక్ష కోట్లు అని చంద్రబాబు ప్రచారం చేశారు. తీరా ఎన్నికలయ్యాక రూ.3.33 లక్షల కోట్ల అప్పు అని రాతపూర్వకంగా అసెంబ్లీలో చెప్పారు. ఇప్పుడేమో మళ్ళీ రూ.10 లక్షల కోట్లని బొంకుతున్నారు. అప్పుల ప్రభుత్వం, దివాళా కోరు ప్రభుత్వం చంద్రబాబుదే. అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే 2 లక్షల 66 వేల 516 కోట్ల అప్పు చేశారు. చంద్రబాబుకు అప్పు ఇచ్చినవాళ్లు ప్రభుత్వ ఖజానాలో డైరెక్ట్‌గా చెయ్యి పెట్టి తీసుకొవచ్చు.

మోదీ, నీతీశ్‌కుమార్‌లు ఏనాడైనా తప్పుడుగా అప్పులు చేశారా?. రాష్ట్ర భవిష్యత్తు ఆదాయాన్ని కూడా తాకట్టు పెట్టిన ఘనత చంద్రబాబుది. లక్షా 91 వేల కోట్లను తాకట్టపెట్టి 9 వేల కోట్లు అప్పు తెచ్చారు. ప్రజల రక్తాన్ని తాగుతూ అప్పులు చేస్తున్నారు. మీ ముగ్గురు(చంద్రబాబు, పవన్, నారా లోకేష్‌లను ఉద్దేశిస్తూ..) అడుగు తీసి అడుగేస్తే హెలికాప్టర్లు ప్రత్యేక విమానాలా?. అప్పులు చేస్తోంది ప్రత్యేక విమానాల్లో తిరగడానికా?.. అప్పులు తెచ్చి డబ్బు ఎక్కడ పెడుతున్నావ్.. దేశ జీడీపీలో రాష్ట్ర ఎంతో చెప్పగలవా చంద్రబాబు? అని పేర్ని నాని నిలదీశారు. ఉన్నత చదువులతోనే పేదరికం తగ్గుతుందని నమ్మిన నాయకుడు వైఎస్ జగన్. అందుకే వైఎస్సార్‌సీపీ హయాంలో స్కూల్స్ అభివృద్ధి చెందాయి. కానీ, స్కూళ్లపై చంద్రబాబు ప్రజలకు పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. సినిమా సెట్టింగులు వేసి..




స్టూడెంట్స్- పేరెంట్స్ మీటింగ్ పెట్టడం ఏంటి?. ఒక్క స్కూల్‌లో కూడా పేరెంట్స్ మీటింగ్ ఎందుకు పెట్టలేకపోయారు?. నేరుగా స్కూల్ కే వెళ్తే జగన్ హయాంలో బాగు పడిన విధానం కనపడుతుందని భయం కాబట్టి. కూటమి వచ్చాక ఎంత మందికి ట్యాబ్‌లు ఇస్తున్నారు?. ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం ఎందుకు తీసేశారు?. ప్రభుత్వ స్కూళ్లను నాశనం చేసింది.. చేస్తోంది ఎవరు?.. ..వైఎస్సార్‌సీపీ హయాంలో ఏపీ జీడీపీ వేగంగా పెరిగింది. అభివృద్ధి శరవేగంగా జరిగింది. 4 పోర్టులు, 10 హార్బర్లు, 17 మెడికల్ కాలేజీలు సహా గ్రామ వార్డు సచివాలయ నిర్మాణం ద్వారా జగన్ ఆదాయం సృష్టించారు. వైఎస్ జగన్ సంపద సృష్టిస్తే.. మీరు దానిని వాడుకుంటున్నారు. మూలధన పెట్టుడి ఎవరి హయాంలో ఎక్కువ ఉందో చర్చకు సిద్ధమా?.. బుగ్గన రాజేంద్రనాథ్(ఏపీ మాజీ ఆర్థిక మంత్రి)తో చర్చకు వచ్చే దమ్ముందా చంద్రబాబూ? అని చంద్రబాబుకి పేర్ని నాని సవాల్ విసిరారు. చంద్రబాబు సంపద సృష్టి అనేది ఓ అభూత కల్పన. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలను అమలను ఎందుకు అమలు చేయడం లేదు?. ఏ పేదవాడికీ ఇప్పటి వరకు గజం స్థలం కూడా ఎందుకు ఇవ్వలేదు?. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ, ఐఆర్ లేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇచ్చారా?. ప్రజలను తాకట్టు పెట్టి అప్పులు తేవడంలో చంద్రబాబు ఫస్ట్ అని పేర్ని నాని ఎద్దేవా చేశారు. టీడీపీలో కష్టపడే వారికి పదవులు దక్కటం లేదు. జంపింగ్ జపాంగులకే పదవులు ఇస్తున్నారు. అనంతపురం రైతులకు వ్యవసాయం నేర్పానని చంద్రబాబు బడాయి మాటలు చెప్పుకుంటున్నారు. ధాన్యం పండించకుండా జనం తినే ఆహారం పండించాలని చంద్రబాబు అంటున్నారు. మరి అరటి, మామిడి, టమోటా, దానిమ్మలాంటివి పండిస్తే వాటికి కూడా ఎందుకు ధరల్లేవు?. రైతులకు అత్యాశ అంటూ కించపరిచేలా మాట్లాడటం సిగ్గుచేటు. రైతుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలి. ప్రజలందరికీ వాస్తవాలు తెలుస్తున్నాయి. వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారు.. అని పేర్ని నాని అన్నారు. సీఎం హోదాలో చంద్రబాబు తనపై ఉన్న కేసులను తానే కొట్టేసుకోవటం పెద్ద నేరం. చంద్రబాబు చేసిన దివాళాకోరు తనం, నీతి మాలిన తనం కంటే ఇంకోటి లేదు. చంద్రబాబుకు దమ్ముంటే కేసును న్యాయబద్ధంగా ఎందుకు ఎదుర్కోలేక పోయారు. పరకామని కేసులో తన ఆస్తిని రవికుమార్ టీటీడీకి రాసిచ్చారు. చంద్రబాబు చేసిన దోపిడీలతో పోల్చితే రవికుమార్ చేసిన నేరం చిన్నదే. ఇండిగో సంక్షోభం టీడీపీ కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడి తప్పిదమే. పైలెట్లకు రెస్టు ఉండాలనే నిబంధనలను కేంద్ర ప్రభుత్వం జీవో ఇచ్చింది. దాన్ని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అమలు చేయాలి. విమానయాన సంస్థల పనితీరును సమీక్షించాలి. కానీ రామ్మోహన్ నాయుడు రీల్స్ చేసుకుంటూ కాలం గడుపుతున్నారు. ఇండిగో సంస్థ విమానాలను పెంచుకుంటున్నంతగా సిబ్బందిని పెంచుకోలేదు. ఆ విషయాన్ని మంత్రి రామ్మోహన్ నాయుడు ఎందుకు సమీక్ష చేయలేదు?. దీని గురించి ప్రజలు, ప్రయాణీకులు ప్రశ్నిస్తే చంద్రబాబు మా పార్టీపై పడి ఏడుస్తున్నారు. తెలుగువారి పరువే కాదు, మొత్తం దేశం పరువునే పోగొట్టారు. తప్పు చేశారు కాబట్టే అర్నాబ్ గోస్వామి చర్చను బాయ్ కాట్ చేశారు అని పేర్ని నాని అన్నారు.

### గుదిబండగా మారిన
# వీసాల జారీ

ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో వీసాల జారీ గుదిబండగా మారింది. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటుంటే వారి కలలకు అమెరికా అడ్డుకట్ట వేస్తోంది. అర్థంలేని ఆంక్షలతో భారతీయ విద్యార్థులపై కొరడా ఘులిపిస్తుంది. ప్రపంచ దేశాలకు పెద్దన్న అయిన అమెరికాకు వెళ్లేందుకు చాలా మంది ఏటా ప్రయత్నాలు చేస్తూనే ఉంటారు. చదువు, ఉద్యోగం, వ్యాపారం, స్థిర నివాసం కోసం అమెరికా వెళ్తూ ఉంటారు. కానీ ఇప్పుడు అమెరికా అంటేనే స్టూడెంట్స్, పేరెంట్స్ తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ట్రంప్ ఎప్పుడు ఏం బాంబ్ పేలుస్తారో.. ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో.. దాని వల్ల తమకేం ఇబ్బందులు వస్తాయో అని ఆందోళన చెందుతున్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాదిలో అమెరికా ఇచ్చే స్టూడెంట్ వీసాలకు అప్లై చేసుకునే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పడిపోయింది. ఎంతలా అంటే కొవిడ్ సమయంలో కూడా ఇంతకు పడిపోవడం జరగలేదని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అమెరికాలో చదవాలని ఎంతో మంది కలలు కంటారు. అందుకోసం చాలా కష్టపడి చదివి.. అర్హత పరీక్షలు రాస్తారు. ఈసారి కాకపోతే వచ్చేసారి అంటూ ఏళ్ల తరబడి అమెరికా యూనివర్సిటీల్లో అడ్మిషన్ కోసం ఎదురు చూస్తూనే ఉంటారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను అమెరికాలో చదివించాలనే బలమైన పట్టుదలతో ఉంటారు. కానీ.. ప్రస్తుతం ఆ కలలు మొత్తం కల్లలు అవుతున్నాయి. రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు, విధిస్తున్న ఆంక్షలు, ప్రస్తుతం అక్కడి పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. అమెరికాలో చదవాలని భావించే భారత విద్యార్థులు.. వెనకడుగు వేస్తున్నారు. గతంలో కరోనా మహమ్మారి విస్తరించిన సమయంలో కంటే తక్కువగా.. ఈసారి స్టూడెంట్ వీసాలకు దరఖాస్తులు వచ్చినట్లు అమెరికా దౌత్య అధికారులు చెబుతున్నారు. అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.అమెరికాలో ఉన్నత విద్య అభ్యసించాలనే ఇండియన్ స్టూడెంట్స్ కలలు ఈ ఏడాది ఆరంభంలోనే సవాళ్లు ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా అమెరికా స్టూడెంట్ వీసాల సీజన్‌కు.. ప్రతీ ఏడాది మార్చి నుంచి జూలై నెలలు చాలా కీలకంగా ఉంటుంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో ప్రారంభమయ్యే ఫాల్ సెమిస్టర్‌కు సిద్ధమయ్యే విద్యార్థులు.. మార్చి నుంచి జూలై మధ్య వీసాల కోసం భారీగా దరఖాస్తు చేసుకుంటారు. అయితే తాజా గణాంకాలు భారతీయ విద్యార్థులకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం.. ఈ ఏడాది మార్చి నుంచి మే మధ్య కాలంలో జారీ అయిన ఎఫ్-1 (అకాడమిక్) (ఎఫ్-1) వీసాల సంఖ్య గణనీయంగా పడిపోయింది. గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 27 శాతం తగ్గుదల నమోదైంది. ఈ ఏడాది కేవలం 9,906 ఎఫ్-1 వీసాలు మాత్రమే భారతీయ విద్యార్థులకు జారీ అయ్యాయి. అంతకుముందు 2023లో ఇదే కాలంలో 14,987 వీసాలు జారీ కాగా.. 2024లో 13,478 వీసాలు భారతీయ విద్యార్థులు పొందారు. మరీ ముఖ్యంగా.. కొవిడ్-19 మహమ్మారి తర్వాత అంతర్జాతీయ ప్రయాణాలు తిరిగి ప్రారంభమైన 2022 మార్చి నెల నుంచి మే నాటి 10,894 వీసాలతో పోలిస్తే.. ఈ ఏడాది మరింత తగ్గడం గమనార్హం. అమెరికా స్టూడెంట్ వీసాలు తగ్గడంలో కొన్ని కీలక కారణాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంతర్జాతీయ విద్యార్థులపై ట్రంప్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడం ఇందుకు ప్రధాన కారణం అని తెలుస్తోంది. మరోవైపు.. ఇజ్రాయెల్ గాజా యుద్ధంలో భాగంగా పాలస్తీనా మద్దతు ఆందోళనల్లో పాల్గొన్న పలువురు విద్యార్థుల (కొందరు భారతీయ విద్యార్థులు) వీసాలను రద్దు చేయడం.. అలాగే మే 27వ తేదీ నుంచి జూన్ 18వ తేదీ వరకు కొత్త వీసా దరఖాస్తులను 2 వారాల పాటు నిలిపివేసి.. దరఖాస్తు దారుల సోషల్ మీడియా కార్యకలాపాలపై నిఘా (సోషల్ మీడియా వెట్టింగ్) పెట్టడం వంటి ఆంక్షలతో విదేశీ విద్యార్థులు.. అమెరికాలో చదువుకోవాలంటేనే ఆలోచించే పరిస్థితి నెలకొంది. ఈ వీసా అప్లికేషన్లు 2 వారాలు ఆపడం వల్ల కూడా వీసా దరఖాస్తులు తగ్గడానికి కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికన్ యూనివర్సిటీలకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల్లో కోతలు విధించడం, అంతర్జాతీయ విద్యార్థుల నమోదుపై పెరుగుతున్న నిఘా వంటి సవాళ్లు కొత్తగా వచ్చి పడ్డాయి. పొలిటికో నివేదిక ప్రకారం.. మే నెలలో ట్రంప్ ప్రభుత్వం అమెరికా రాయబార కార్యాలయాలను, కాన్సులర్ విభాగాలను విద్యార్థి వీసా దరఖాస్తుదారులకు కొత్త ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను నిలిపివేయాలని ఆదేశించి.. వారి సోషల్ మీడియా వెట్టింగ్‌ను తప్పనిసరి చేయాలని ఆదేశించింది. జూన్ నాటికి.. ఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయం ఎఫ్, ఎమ్, జే కేటగిరీ వీసా దరఖాస్తుదారులకు స్క్రీనింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి వారి సోషల్ మీడియా ఖాతాలను పబ్లిక్‌గా ఉంచాలని సూచించింది. ఈ ఏడాది మొదట్లో వీసా దరఖాస్తులు నెమ్మదించినప్పటికీ.. గత కొన్నేళ్లుగా అమెరికాలో చదువుకునేందుకు వెళ్లే భారతీయ విద్యార్థుల సంఖ్య భారీగా పెరగడం గమనార్హం. ఓపెన్ డోర్స్ 2024 డేటా ప్రకారం.. 2023-24 అకడమిక్ ఇయర్‌లో చైనా విద్యార్థులను అధిగమించి.. అమెరికాలోనే అతిపెద్ద అంతర్జాతీయ విద్యార్థులుగా భారతీయ విద్యార్థులు నిలిచారు. అంతకుముందు అమెరికాలో చదువుకునే విదేశీ విద్యార్థుల్లో చైనీయులు అగ్రస్థానంలో ఉండగా.. వారిని భారతీయులు అధిగమించారు. ఇది అమెరికా విద్య పట్ల భారతీయ విద్యార్థులకు ఉన్న ఆసక్తిని, పోటీని తెలియజేసింది. అయితే.. 2024లో మొత్తం విద్యార్థి వీసా జారీల్లో తగ్గుదల కనిపించింది. ఆ తర్వాత ట్రంప్ ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన వైఖరితో ఆ సంఖ్య మరింత తగ్గింది. కొవిడ్ మహమ్మారి తర్వాత.. 2024లో భారతీయ పౌరులకు అమెరికా విద్యార్థి వీసాలు భారీగా తగ్గించినట్లు తెలుస్తోంది. జనవరి నుంచి సెప్టెంబర్ 2024 వరకు.. భారతీయ విద్యార్థులకు కేవలం ఎఫ్-1 వీసాలు 64,008 మాత్రమే జారీ అయ్యాయని తెలుస్తోంది. ఇదే 2023లో 1.03 లక్షలు.. 2022లో 93,181 నుంచి గణనీయమైన తగ్గుదల కనిపించింది.

ఎడిటోరియల్

### ఇష్టారాజ్యంగా
# ఎన్నికల డ్యూటీలు



తెలంగాణ రాష్ట్రం లో మూడు విడుతల్లో జరగ వలసిన ఎన్నికల లో విధులు నిర్వహించవలసిన ఉద్యోగ ఉపాధ్యాయులు డ్యూటీలు సక్రమముగ వేయలేదని ఆందోలన చెందుతూ ఉన్నారు పంచాయతీ ఎన్నికల డ్యూటీ కేటాయింపులో అధికా రులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు అనే ఆరోపణలు వస్తున్నాయి పలు జిల్లా ల్లో ఇష్టారాజ్యంగా అధికారులు డ్యూటీలు వేశారు. కొందరికి రెండు, మూడు విడ తల డ్యూటీలు వేయగా, మరికొందరికి అసలు విధులే కేటాయించలేదు. ఇలా ఇష్టారీతిన డ్యూటీలు కేటాయించడంపై టీచర్లు ఉద్యోగులు నారాజు గా వున్నారు . కొందరికి మూడు విడతల్లో డ్యూటీలేసి, కొందరికి మినహాయింపు ఇచ్చారు భూపాల్ పల్లి హన్మకొండ కరీంనగర్ సూర్యాపేటవరంగల్, జోగులాంబ గద్వాల సిరిసిల్ల కామారెడ్డి, జగిత్యాల జిల్లాల్లో ఇలా అత్యధికంగా జరిగినట్లు తెలుస్తుంది ఎన్నికల విధుల కేటాయింపు ఉత్తర్వుల్లో అనేక తప్పులు చోటుచేసుకున్నాయి. ఉద్యోగుల పేర్లు, క్యాడర్/హోదా ఫోన్ నంబర్ల విషయంలో తప్పులు దొర్లాయి. సాక్షాత్తు అధికారులు ఇచ్చిన ఉత్తర్వుల్లో పలు తప్పులు ఉండటంతో ఏం చేయాలో తోచక టీచర్లు తలలు పట్టుకుంటున్నారు. కొన్ని ఉత్తర్వుల్లో పేర్లు తప్పుగా నమోదుచేశారు. కొన్ని చోట్ల సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ)కి బదులు స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) అని ఉత్తర్వులు ఇచ్చారు. స్కూల్ అసిస్టెంట్లకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా(ఆర్వో), అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్(ఏఆర్వో)గా వేశారు. అయితే పై క్యాడర్ పోస్టులోని జీహెచ్ఎంలకు ప్రిసైడింగ్ ఆఫీసర్లు(పీవో)గా బాధ్యతలు అప్పగించారు. దీంతో గెజిటెడ్ హెచ్ఎంలు నాన్ గెజిటెడ్ అయిన టీచర్ల కింద పనిచేయాల్సి వస్తుంది. పంచాయతీ ఎన్నికల విధుల కేటాయింపుపై టీచర్లు కోపంగా ఉన్నారు. కొందరికి మూడు విడతల్లో డ్యూటీలు వేయడం, మరికొందరికి డ్యూటీలే వేయకపోవడంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఈ నెల 11, 14, 17 తేదీల్లో పోలింగ్ జరుగనున్నది. మూడు డ్యూటీలు పడ్డవారు 10, 11 తేదీల్లో మొదటి విడత ఎన్నికల్లో పాల్గొనాలి. 12వ తేదీ ఒక్కరోజు రెగ్యులర్ విధులకు హాజరుకావాలి. 13న ఎన్నికల సామగ్రిని స్వీకరించాలి. 14న ఎన్నికలు, కౌంటింగ్. ఇది ముగియగానే15న మళ్లీ రెగ్యులర్ డ్యూటీకి వెళ్లాలి. 16న పోలింగ్ సామగ్రి స్వీకరించాలి. 17న పోలింగ్ కౌంటింగ్. అంటే 10వ తేదీ నుంచి 17 వరకు 8 రోజులపాటు ఇబ్బంది పడాల్సిందే అయితే అధికారులు మాత్రం ర్యాండమైజేషన్ పద్ధతిలో డ్యూటీలు వేశామంటు తప్పించు కుంటున్నారు కొన్ని జిల్లాల్లో ఉపాధ్యాయ సంఘాల నేతలు కలెక్టర్లను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. మూడు డ్యూటీలు పడ్డవారికి మినహాయింపు ఇవ్వాలని కోరిన ఫలితం లేదు. కొన్ని జిల్లాలలో ఇద్దరు టీచర్లకు మూడు విడతల్లో డ్యూటీలు వేశారు.మరికొందరు టీచర్లకు అసలు డ్యూటీలే వేయలేదు.కొన్ని జిల్లాల్లో 10, 11 తేదీల్లో ఎన్నికల విధులకు హాజరుకావాల్సి ఉండగా,ఇదే షెడ్యూల్‌లో మూడో విడత ట్రైనింగ్‌కు హాజరు కావాలని సూచించారు. అటూ డ్యూటీ.. ఇటూ ట్రైనింగ్‌కు ఎలా వెళ్లాలని టీచర్లు గందర గోళంలో ఉన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఆర్డర్లు సర్వ్‌చేయకుండానే, ఏ మండలంలో డ్యూటీ వేశారో చెప్పకుండానే ట్రైనింగ్‌కు రావాలంటూ ఆదేశాలు ఇచ్చారని వార్తలు వస్తున్నాయి ఏ మండలంలో శిక్షణకు వెళ్లాలో తెలియక ట్రైనింగ్‌కు హాజరు కావడం లేదు మెదక్ సంగారెడ్డి జిల్లాలో చాలా మంది టీచర్లకు మూడు విడతల డ్యూటీలు వేశారు. ఇదే జిల్లాలో మరికొందరికి డ్యూటీలే వేయలేదని తెలుస్తుంది కొన్ని జిల్లాల్లో మండలంలలో కొందరు టీచర్లకు అదర్ పోలింగ్ ఆఫీసర్లుగా మూడు విడతల్లోను డ్యూటీలు వేశారు. ఇదే మండలంలో మరికొందరికి విధులే కేటాయించలేదు.ఒక స్కూల్‌లో ఇద్దరే టీచర్లు ఉండగా, ఇద్దరికి డ్యూటీలు వేశారు. సింగిల్ టీచర్ స్కూళ్లలోని వారికి డ్యూటీలు వేశారు. దీంతో ఆయా స్కూళ్లు మూతపడే పరిస్థితి నెలకొన్నది.కొన్ని స్కూల్‌లో 15మంది టీచర్లు ఉండగా,11 మంది టీచర్లకు డ్యూటీలు వేశారు. దీంతో పదో తరగతి విద్యార్థులకు పాఠాలు చెప్పలేని పరిస్థితులు నెలకొన్నవి.ప్రతీ ఎన్నికల్లో అధికారులు తప్పి దం అవగాహన లోపం వల్ల ఎలక్షన్ డ్యూటీ చేసే వారికి ఇబ్బందులు తప్పడం లేదు ఎన్నికల కమీషన్ ఈ విషయాన్ని దృష్టిలో ఉంచు కొని ప్రతి ఉపాధ్యాయుడు ఉద్యోగి కి సమానంగా విధులు పడేలా జాగ్రత్తలు తీసుకోవాలి.

**కామిడి సతీష్ రెడ్డి ,**
**జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**9848445134**

# గులాబీలో "పంచాయితీ"

## నందాతండాలో బిఆర్ఎస్ వర్సెస్ బిఆర్ఎస్

రెండు వేరు వేరు పార్టీల మధ్య పోటీ ఉండడం సహజం.. కానీ ఈ పంచాయతీలో మాత్రం ఒకే పార్టీ అభ్యర్థుల మధ్య వార్ నడుస్తోంది. రెండు కోతుల కొట్లాటలో పిల్లికి పండుగ అయినట్టు సొంత పార్టీ అభ్యర్థుల పంచాయితీ పక్క పార్టీలకు ప్లస్ కానున్నదా..!! అంటే అవుననే సమాధానాలు నందాతండా పంచాయతీ నుండి వినిపిస్తున్నాయి. అధికారం కోల్పోయి డీలా పడిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు స్థానిక సంస్థల ఎన్నికల వేళ కలిసికట్టుగా ఉండి పార్టీ సంస్థాగత నిర్మాణం పటిష్టం చేయాల్సింది పోయి పంతాలకు పోయి పరువు తీసుకుంటున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. చుంచుపల్లి మండల పరిధిలోని నందాతండా పంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతు నాకంటే నాకంటూ ఇద్దరు అభ్యర్థులు బరిలో నిలిచి ముమ్మరంగా ప్రచారం సైతం చేసుకుంటున్నారు. మాలోత్ బలరాంకు మాజీ మంత్రి వనమా మద్దతు నిచ్చి ప్రచారం సైతం చేయగా, మరొక అభ్యర్థి మూడు జయరాం కు టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు నేడు ప్రచారం చేయనున్నట్టు సమాచారం. ఈ నేపథ్యంలో మరోసారి పంచాయతీ ఎన్నికల సాక్షిగా వనమా వర్సెస్ రేగా విభేదాలు బయటపడ్డాయని సొంత పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. దీంతో స్థానిక నాయకులకు ఎవరికి ప్రచారం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు.

– భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, డిసెంబర్9(నినాదం)

పార్టీ బలం నాకంటే నాకంటూ
ఇద్దరు అభ్యర్థుల పోటాపోటీ..

బలరాంకు మద్దతుగా
మాజీ మంత్రి వనమా..

జయరాంకు మద్దతుగ జిల్లా అధ్యక్షులు
రేగా ప్రచారం..!?

గందరగోళంలో కార్యకర్తలు.. ఓటు ఎటో
తెలియక అయోమయం..

పక్క పార్టీలకు ప్లస్ కానున్న
పంచాయితీ..!!



**మద్దతు నాకంటే నాకే...**

బిఆర్ఎస్ పార్టీ మద్దతు నాకంటే నాకే ఉందంటూ అటు జయరాం నాయక్, ఇటు బలరాం నాయక్ ఎవరికి వారే ప్రచారంలో దూసుకు పోతున్నారు. తాజాగా బలరాం నాయక్ ను గెలిపించాలని కోరుతూ నిర్వహించిన భారీ ర్యాలీలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తో పాటు వనమా రాఘవ కూడా పాల్గొన్నారు. ఈ ర్యాలీలో వనమా రాఘవ మాట్లాడుతూ ఇక్కడ ఇన్చార్జ్ వనమా వెంకటేశ్వరరావు అని, ఎమ్మెల్యేగా లక్షల నిధులు కేటాయించి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని, బిఆర్ఎస్ పార్టీ మద్దతు బలరాం నాయక్ ఉందని, మిగతా వారంతా డమ్మీ లేనని వ్యాఖ్యానించారు. కాగా వనమా రాఘవ చేసిన వ్యాఖ్యలు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారాయి. మరోపక్క మూడు జయరాంను గెలిపించాలని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి అభ్యర్థించారు. నేడు ప్రచారానికి జయరాంకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు రానున్నట్టు సమాచారం. నందాతండాలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఎవరో తెలియక స్థానిక నాయకులు, కార్యకర్తలు తలలు పట్టుకుంటున్నారు. అధినాయకత్వం జోక్యం చేసుకుని బిఆర్ఎస్ మద్దతు ఎవరికో స్పష్టత ఇస్తేగానీ ఎవరికి మద్దతు ఇవ్వాలో ఎవరిని గెలిపించాలో పాలుపోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి.

**కాంగ్రెస్ ఎంపి పాగా...**
**అడ్రస్ లేని వద్దిరాజు..!!**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేలా కొత్తగూడెం నియోజకవర్గంలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు స్వయంగా ఖమ్మం ఎంపీ రాంసహాయం రఘురాం రెడ్డి అనునిత్యం అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ నుంచి ముఖ్య నాయకులను పార్టీలో చేర్చుకుంటూ సంస్థగతంగా బలమైన పునాదులు వేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి ఎన్నికల ఇన్చార్జిగా ఉన్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాత్రం దీక్ష దివస్ నాడు కనిపించి తర్వాత అడ్రస్ లేకుండా పోయారని, అటు మాజీ మంత్రి వనమాకు, ఇటు జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు మధ్య సయోధ్య కుదర్చలేకనే కొత్తగూడెం నియోజకవర్గ రాజకీయాలలో తలదుర్చడం లేదన్న వాదనలు సైతం వినిపిస్తున్నాయి. అయితే బీ పంచాయతీ మూలంగా కింది స్థాయి కేడర్ ఎటువైపు ఉండాలో తెలియక కొందరు పార్టీ నుండి జారుకుంటుండగా, మరికొందరు సైలెంట్ గా నెట్టుకొస్తున్నారు. సిపిఐ అభ్యర్థులను గెలిపించుకోవాలని లక్ష్యంతో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు పార్టీ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా సైతం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. దాదాపు ఐదు పంచాయతీలను సైతం ఏకగ్రీవంగా గెలుచుకున్నారు.

**పక్క పార్టీలకు ప్లస్ కానున్న పంచాయితీ..!!**

బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నేనంటే నేనంటూ ఇద్దరు అభ్యర్థులు ప్రచారాలు చేసుకుంటూ ఓటర్లను గందరగోళానికి గురిచేస్తుండగా, ఈ ఇద్దరి పంచాయితీ మూలంగా పక్క పార్టీ అభ్యర్థులకు కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికలలో ఎలాగైనా తమ అభ్యర్థులను గెలిపించుకోవాలని అటు సిపిఐ, ఇటు కాంగ్రెస్ పావులు కదుపుతుండగా, బిఆర్ఎస్ అభ్యర్థుల వైరం కలిసొచ్చేలా ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నుండి బరిలో నిలిచిన అజ్మీరా మంగ్యా గతంలో పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఈ సారి అధికార పార్టీ అండతో బరిలో నిలిచానని, తనకు ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వాలని సెంటిమెంట్ తో ఆకట్టుకుంటున్నారు. ఇక స్థానిక ఎమ్మెల్యే బలంతో బరిలో నిలిచిన మాలోత్ మురళి కూడా సౌమ్యుడిగా ప్రజలలో మంచి పేరు తెచ్చుకుని తనదైన రీతిలో ప్రచారంలో దూసుకెళ్తున్నాడు. బిఆర్ఎస్ పార్టీ మాత్రం ఇద్దరు అభ్యర్థుల పంచాయితీని పరిష్కరించకుండా నాయకులు పంతానికి పోయి కార్యకర్తలను గందరగోళానికి గురిచేస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కాగా నంద తండ పంచాయతీలో నందాతండా, రాందాస్ తండా, హౌసింగ్ బోర్డ్, అంబేద్కర్ నగర్, బంజారాహిల్స్ ప్రాంతాలు కలిపి 10వార్డులు ఉండగా, దాదాపు 1700 ఓట్లు ఉన్నాయి. ఈ పోరులో ఎవరికి లాభం చేకూర్చనున్నదో ఈ నెల 14న జరిగే ఎన్నికల రిజల్ట్స్ వరకు వేచి చూడాలి మరి...!!

# ప్రయాణికుల సమస్యలపై ఆరాతీయండి

ఉన్నతాధికారులకు కేంద్ర మంత్రి ఆదేశం
ఇండిగో సంక్షోభంపై
మంత్రి రామ్మోహన్ దృష్టి
ఎయిర్‌పోర్టులకు
ప్రత్యేక బృందాల తరలింపు
కొనసాగుతున్న ఇండిగో సంక్షోభం



**న్యూఢిల్లీ, డిసెంబర్9 (నినాదం):** ఇండిగో విమాన సర్వీసుల్లో ఏర్పడిన అంతరాయం కారణంగా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. దేశవ్యాప్తంగా విమానాశ్రయాల కార్యకలాపాలపై 24 గంటల సమీక్షను ప్రారంభించినట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులను అంచనా వేసి, ప్రయాణికుల సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులను ప్రధాన విమానాశ్రయాలకు పంపినట్లు ఆయన వెల్లడించారు. ఈ విషయంపై రామ్మోహన్ నాయుడు 'ఎక్స్' వేదికగా ప్రకటన చేశారు. "డిసెంబర్ 3వ తేదీ నుంచి ఇండిగో కార్యకలాపాల్లో సమస్యలు మొదలైనప్పటి నుంచి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, డీజీసీఏ పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నాయి," అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత పరిణామాలను "అసాధారణ పరిస్థితి"గా అభివరి?ంచిన ఆయన, ఉన్నతస్థాయిలో తక్షణ జోక్యం అవసరమని స్పష్టం చేశారు. ఇటీవల తమ మంత్రిత్వ శాఖ, డీజీసీఏ ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. దేశవ్యాప్తంగా ఉన్న ఎయిర్‌పోర్టులకు వెళ్లి తనిఖీలు చేయాలని, ప్రయాణికులతో మాట్లాడి వారి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, ఎయిర్‌లైన్ సిబ్బంది సేవలపై ఆరా తీయాలని సూచించారు. ప్రయాణికుల నుంచి వచ్చిన ఫిర్యాదులను, గుర్తించిన లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. దేశంలో అతి పెద్ద విమానయాన సంస్థ అయిన ఇండిగో, గత కొన్ని రోజులుగా కార్యాచరణ సవాళ్లను ఎదుర్కొంటోంది. దీంతో ఢిల్లీ, ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రధాన విమానాశ్రయాల్లో తీవ్ర అంతరాయాలు ఏర్పడుతున్నాయి. ప్రయాణికులు సోషల్ మీడియాలో భారీ క్యూలు, చెక్-ఇన్ ప్రక్రియలో జాప్యం, విమానాల సమాచారంపై స్పష్టత లేకపోవడం వంటి సమస్యలపై ఫిర్యాదులు చేస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి అధికారుల నివేదికలు అందిన తర్వాత, రానున్న 24 గంటల్లో మంత్రిత్వ శాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీ చేసే అవకాశం ఉంది. దేశంలోనే అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో సంక్షోభంలో చిక్కుకుంది. సిబ్బంది కొరతతో సతమతం అవుతున్న ఇండిగో.. తీరుతో ప్రయాణికుల నుంచి ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దేశవ్యాప్తంగా వందల సంఖ్యలో ఇండిగో విమానాలు రద్దయ్యాయి.. అయితే.. కొన్ని విమానాలు మాత్రం ఆలస్యంగా నడుస్తున్నాయి.. ఢిల్లీ, ముంబై, హైదరాబాద్, బెంగళూరు గోవా, అహ్మదాబాద్‌లో సర్వీసులు రద్దయ్యాయి.. సాంకేతికలోపం, సిబ్బంది కొరతతో విమానసేవల్లో సమస్యలు మొదలయ్యాయి.. ఈ క్రమంలో ఇండిగో ఫ్లైట్స్ క్యాన్సిలేషన్స్ ఎఫెక్ట్ పెళ్లిళ్లు, శుభకార్యాలపై కూడా పడుతోంది.. ఓచోట కొత్త జంట వాళ్ల రిసెప్షన్‌కి వాళ్లే వెళ్లలేకపోతే.. మరోచోట పెళ్లికొడుకు ఎయిర్‌పోర్ట్‌లో ఇరుక్కుపోయాడు.. ఈ వారం ఇండిగో విమానాల రద్దు కారణంగా వేలాది మంది ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు, అయితే ఈ అంతరాయం ముఖ్యంగా వధూవరులను తీవ్రంగా దెబ్బతీసింది. ఒక జంట వీడియో కాల్ ద్వారా తమ వివాహ రిసెప్షన్‌కు జరుపుకుంటే.. మరికొందరు వివాహ వేడుకలను రద్దు చేసుకోడానికి రెడీ అయ్యారు. కొందరైతే పెళ్లి వాయిదా వేయడం ఇష్టం లేక ఖరీదైన చార్టర్ ఫ్లైట్‌ను బుక్ చేసుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో ఓ యువకుడు తన వెడ్డింగ్ కారును చూపిస్తూ..ఎయిర్‌లైన్స్ సమస్య కారణంగా నా పెళ్లికి నేను హాజరుకాలేకపోతున్నాను అంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో షేర్ చేస్తూ..ఇది నా స్వంత పెళ్లి.. కానీ నేను వెళ్లలేకపోతున్నాను..ఏం చేయాలి యార్ అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు రకరకాలుగా స్పందించారు. ఓ యూజర్ ..అతను త్వరగా వివాహం చేసుకోవాలని, అతని సమస్యలన్నీ శాంతియుతంగా పరిష్కారమవ్వాలని, విమానాశ్రయాలలో చిక్కుకున్న ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని ప్రార్థిస్తున్నాను అంటూ స్పందించారు.

# తెలంగాణలో చలి పంజా

గణనీయంగా పెరిగినచలి తీవ్రత
సాధారణంకంటే కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు



**హైదరాబాద్,డిసెంబర్9(నినాదం):** తెలంగాణలో చలి తీవ్రత గణనీయంగా పెరిగింది. కనిష్ట ఉషో?గ్రతలు సాధారణం కంటే 3-4 డిగ్రీలు తగ్గాయి. రానున్న నాలుగు రోజులు చలి మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 7.2 డిగ్రీల ఉషో?గ్రత నమోద్కెంది.దాదాపు అన్ని జిల్లాల్లో కనిష' ఉషో?గ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల మేర తగ్గాయి. ముఖ్యంగా సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో రహదారులపై దృశ్యత తగ్గి, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిర్మల్ జిల్లా పెంబి మండలం చింతగూడకు చెందిన 60 ఏళ్ల వ ృద్ధుడు గంగారెడ్డి చలి తీవ్రతకు బలవ్వడం ఈ పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడిరచిన వివరాల ప్రకారం.. రానున్న రోజుల్లో చలి ప్రభావం మరింత ఎక్కువ అవుతుందని చెప్పారు. ముఖ్యంగా వచ్చే నాలుగు రోజులు (డిసెంబర్ 10, 11, 12, 13) చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్రంలోనే అత్యల్ప కనిష' ఉషో?గ్రత సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 7.2 డిగ్రీ సెల్సియస్‌గా నమోద్కెంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి ప్రభావం అధికంగా ఉన్నప్పటికీ, దక్షిణ తెలంగాణలోని కొన్ని జిల్లాల్లోనూ చలిగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడిరచింది. ఈనెల 16 వరకు చలిగాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందని అంచనా వేశారు. ముఖ్యంగా జగిత్యాల, సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, వికారాబాద్, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి ఉన్నాయి. ముఖ్యంగా రాజధాని హైదరాబాద్ నగరంలోనూ చలి తీవ్రత పెరగనుందని, ఇక్కడ కనిష్ట ఉషో?గ్రతలు 9 డిగ్రీల సెల్సియస్ నుంచి 12 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వ ృద్ధులు, పిల్లలు తప్పనిసరిగా వెచ్చటి దుస్తులు ధరించాలని, అత్యవసరమైతే తప్ప ఉదయం, సాయంత్రం వేళల్లో బయటకు రాకుండా ఉండాలని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ప్రజలు చలి నుంచి రక్షణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వెచ్చటి దుస్తులు ధరించాలని, వేడి వేడి భోజనం చేయాలని తెలిపారు.

# వంద కోట్లు నిధులు తెచ్చానని సమంజసం కాదు

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా ధ్వజం**



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం) :** నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ నగర అభివృద్ధి కోసం 100 కోట్లు నిధులు తీసుకువచ్చనని చెప్పుకోవడం సమంజసం కాదని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్త ధ్వజమెత్తారు. నిజామాబాద్ జిల్లా నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జి జి కాలేజ్ గ్రౌండ్ మీటింగ్ లో నిజామాబాద్ పట్టణ పనుల కోసం 100 కోట్ల నిధులు ప్రకటించారని బిగాల గణేష్ గుప్తా గుర్తు చేశారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరులసమావేశంలో బిగాల మాట్లాడుతూ అనాడు కేసీఆర్ ఇచ్చిన నిధులతో దాదాపు 90 శాతం పనులకు భూమిపూజ చేసామని, ధన్ పాల్ సూర్యనారాయణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ మా హయంలో వచ్చినటువంటి 100 కోట్ల నిధులు తాను తెచ్చానని చెప్పుకోవడం ఏ మాత్రం సమంజసం కాదన్నారు. గడిచిన రెండు సంవత్సరాల కాలంలో సుమారు 100 కోట్లకు పైగా నిధులుతీసుకొచ్చి నగర అభివృద్ధి చేస్తున్నట్లు చేసిన ప్రకటనలను ఖండిస్తున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరు చేసిన 100 కోట్ల నిధులతో నగరంలోని 60 డివిజన్లలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని వాటికి పునాదులు వేసి శిలాఫలకాలు ఏర్పాటు చేశామని అప్పటి నిధుల నుండి చేపడుతున్న పనులకు నేను తీసుకు వచ్చానని ఇప్పటి ఎమ్మెల్యే ప్రచారంచేసుకోవడం సబబు కాదని అన్నారు. మా హయాంలో నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టమని ఇప్పటి ఎమ్మెల్యే నూతన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోయినా మేము చేసినపనులను కొనసాగించిన సరిపోతుందని అన్నారు. నగరంలో కంటేశ్వర్ నుండి బోర్గం వరకు ఏర్పాటు చేసిన సెంటర్ మీడియాన్ లలోని కనీసం 20% కూడా స్ట్రీట్లైట్స్ పనిచేయడం లేదని, నాటిన మొక్కలకు నీరు పోసే నాథుడు లేడని, కాలనీలలో స్ట్రీట్ లైట్స్ పని చేయడం లేదని విమర్శించారు. ప్రజల సందర్శన కోసం ఏర్పాటు చేసిన ట్యాంక్ బండ్ (బొడ్డెమ్మ చెరువు)వద్ద ఊడ్చే నాథుడు లేడని, లైట్లు కూడా పని చేయని పరిస్థితి ఉందన్నారు. అభివృద్ధి లో పోటీపడి మా కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి నిజామాబాద్ ప్రజలకు సేవ చేసే విధంగా పని చేయాలని హితవు పలికారు. మా హయాంలో వచ్చిన నిధులను తానే తీసుకువచ్చినట్లు చేసుకుంటున్నప్రచారాన్ని ఖండించి 100 కోట్లు కేసీఆర్ ప్రకటించినందుకు అనాడు నిర్వహించిన కృతజ్ఞతర్యాలీ ఫోటోలు ప్రదర్శించారు.

# జపాన్‌లో భారీ భూకంపం..

రిక్టార్ స్కేల్‌పై 7.2 తీవ్రత నమోదు
భారీగా ఎగసిపడుతున్న రాకాసి అలలు
సునామీ హెచ్చరికలు జారీ!



**హొక్కైడో, డిసెంబర్9(నినాదం):** జపాన్ తీరంలో తీవ్ర భూకపం తలెత్తింది. భూకంపం తీవ్రత రిక్టార్ స్కేల్‌పై దాదాపు 7.2గా నమోద్కెంది. సముద్రం అలలు 10 అడుగుల మేర ఎగసిపడుతున్నాయి. దీంతో అక్కడి ప్రభుత్వం సునామీ హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర జపాన్ అంతటా సునామీ హెచ్చరికలు జారీ చేయబడ్డాయి. జపాన్ తూర్పు తీరంలో సంభవించిన భారీ భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. స్థానిక కాలమా నం ప్రకారం రాత్రి 9.13 గంటల సమయంలో ఈ భూకంపం సంభవించింది. ఇది 30 మైళ్ల కంటే ఎక్కువ లోతులో కేంద్రీక ృతమై ఉంది. దీంతో అక్కడి అధికారులు హొక్కైడో, అమోరి, ఇవాటే ప్రిఫెక్చర్ల పసిఫిక్ దీవులకు ముందస్తు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే యున్కెటెడ్ స్టేట్స్ జియోలా జికల్ సర్వే మాత్రం దీని తీవ్రత 7.6గా అంచనా వేస్తుంది. ఇది సాధారణంగా రాబోయే పెద్ద భూకం పాన్ని సూచించే సంకేతం. సాధారణంగా ఈ స్థాయి భూకంపాలు తలెత్తితే తీవ్రమైన నష్టాన్ని, గణనీయ మైన విధ్వంసాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. సునా మీలు ఎంత వినాశకరమెనవో జపాన్‌కు బాగా తెలుసు. 2011 టోహోలో వచ్చిన భూకంపం, సునామీ విపత్తు చరిత్రలో అత్యంత దారుణమైన విపత్తులలో ఒకటి. దీని వలన 375 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. 20 వేల మంది మరణిం చినట్లు అంచనా. ఇది ఫుకుషిమా అణు ప్రమాదానికి సమానం. అంతర్జాతీయ అణు సంఘటన స్కేల్‌లో చెర్నోబిల్‌తో పాటు ఏడవ రేటింగ్ పొందిన ఏకైక సంఘటన ఇది. ఈ ప్రమాదం పరిణామాలు కనీసం 2051 వరకు కొనసాగుతాయని భావిస్తున్నారు.

## ఘనంగా తెలంగాణ విజయ్ దివస్

బిఆర్ఎస్ కార్యాలయంలో
తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం
ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం) :** తెలంగాణ విజయ్ దివస్ కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, నగర మాజీ మేయర్ దండు నీతూ కిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ దాదన్న గారి విఠల్ రావులు , నగర అధ్యక్షుడు సిర్పరాజు ఆధ్వర్యంలో ఉదయం నుంచి సంబరాలు నిర్వహించారు. తర్వాత జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన కేసీఆర్ సాధించిన తెలంగాణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ మాట్లాడుతూ 29 నవంబర్ 2009లో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కై టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కేసీఆర్ చచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష కారణం అన్నారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ దీక్షను భగ్నం చేయడానికి అక్రమంగా అరెస్టు చేసిన నిరాహార దీక్షను కొనసాగించారు గుర్తు చేశారు. ఈ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ఏర్పాటు ఒక్కటే మార్గమని ఏ ఇతర ప్రత్యామ్నాయాలు అవసరం లేదని కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష తో రోజురోజుకు క్షీణిస్తున్న ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రజల దశాబ్దాల కాలం పోరాటానికి తల వంచి కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ప్రారంభిస్తున్నామని ప్రకటన చేసిందన్నారు. ఈ సందర్భంగా డిసెంబర్ 9న తెలంగాణ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా బారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### రోజూ ఖాళీ కడుపుతో
# ఈ జ్యూస్ తాగారంటే..
### అనారోగ్యం తోకముడిచి పరార్..


ఆమ్లా-డ్రమ్ స్టిక్ షాట్ ప్రయోజనాలు: ఆమ్లా-డ్రమ్ స్టిక్ షాట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో తాగినప్పుడు, జీర్ణవ్యవస్థ సజావుగా పనిచేస్తుంది. జీర్ణశక్తి పెరుగుతుంది. ఏవైనా జీర్ణ సమస్యలు ఉంటే, అది నయమవుతుంది. ముఖ్యంగా వ్యర్థాలను తొలగించడం ద్వారా ప్రేగులను నిర్విషీకరణ చేస్తుంది. మలవిసర్జనలో ఇబ్బందులు తగ్గుతాయి.అదే ఉసిరి. ఇది మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందనే సంగతి అందరికీ తెలుసు. ఉసిరి రోగనిరోధక శక్తిని పెంచడంలోనూ సహాయపడుతుంది. అంతేకాకుండా ఇది అనేక ఆరోగ్య సమస్యలకు శాశ్వత నివారిణి కూడా.





ప్రతిరోజు ఉదయం నిద్రలేచిన వెంటనే ఉసిరి రసం తాగాలి. దీనిని ఎలా తయారు చేయాలంటే.. ముందుగా ఒక మీడియం సైజు ఉసిరి తీసుకుని మిక్సీలో వేసి మెత్తగా గ్రైండ్ చేసుకోవాలి. ఆ తర్వాత దీనిని వడకట్టి గ్లాసుడు నీళ్లలో కలిపి తాగితే సరిపోతుంది. రక్తంలో చక్కెర నియంత్రణ: ఉసిరికాయ, మునగకాయ, కరివేపాకు అన్నీ గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించే పదార్థాలు ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది, ముఖ్యంగా అల్పాహారం తర్వాత తాగితే ఎక్కువ లాభాలు ఉంటాయని అంటున్నారు పోషకాహార నిపుణులు వైద్యులు. శీతాకాలంలో మీరు ఆరోగ్యంగా ఉండాలనుకుంటే, ప్రతి ఉదయం ఖాళీ కడుపుతో ఓ స్పెషల్ పానీయం తాగాలి. ఇది అనేక ఆరోగ్య సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది.

# ఏం కాదులే అనుకుంటే డేంజర్ జోన్‌లోకి..



ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు చర్యలు తీసుకో వడం ఉత్తమం.. అయితే.. చాలా మందిని వేధించే సమస్యల్లో కిడ్నీల సమస్య ఒకటి.. మూత్రపిండాలు (కిడ్నీలు) ఎన్నో విధులను నిర్వహిస్తాయి.. రక్తాన్ని ఫిల్టర్ చేసి వ్యర్థాలను, అదనపు నీటిని మూత్రం ద్వారా బయటకు పంపుతాయి.. ఎలక్ట్రోలైట్ స్థాయిలను (సోడియం, పొటాషియం) నియంత్రిస్తాయి.. అంతేకాకుండా రక్తపోటు (బ్లడ్ ప్రెజర్) ను స్థిరపరుస్తాయి.. అంతేకాకుండా ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి సహాయపడతాయి. ఇవి శరీరంలో ద్రవ సమతుల్యతను కాపాడుతూ మొత్తం ఆరోగ్యాన్ని నిర్వహిస్తాయి.. అయితే.. మొదటగా.. మూత్రపిండాల సమస్యలు మూత్రంలో మార్పులకు కారణమవుతాయి.. ఉదాహరణకు తరచుగా మూత్ర విసర్జన చేయడం, మూత్రం రంగులో మార్పులు, మూత్ర విసర్జన సమయంలో నొప్పి. మూత్రంతో పాటు, శరీరంలోని ఇతర భాగాలలో కూడా మూత్రపిండాలు దెబ్బతిన్న లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను గుర్తించడం వల్ల మూత్రపిండాల సమస్యలను నివారించవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు..

**చర్మం పొడిబారడం – దురద:**



మూత్రపిండాలు శరీరం నుండి విషాన్ని తొలగించి శరీర ఖనిజ సమతుల్యతను కాపాడుకోవడానికి పనిచేస్తాయి. అయితే, మూత్రపిండాలు ఏదైనా సమస్యను ఎదుర్కొన్నప్పుడు, రక్తంలో విషం పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. దీని వలన చర్మం పొడిబారడం – దురద వస్తుంది.

**కళ్ళు – పాదాలలో వాపు:**



మూత్రపిండాల సమస్యలు శరీరంలో సోడియం, నీరు పేరుకుపోవడానికి కారణమవుతాయి. ఈ పరిస్థితిని ఎడెమా అంటారు. కళ్ళ చుట్టూ వాపు, ముఖ్యంగా ఉదయం, మూత్రపిండాల వ్యాధికి సంకేతం కావచ్చు. చీలమండలు, కాలి వేళ్ళలో వాపు కూడా మూత్రపిండాల వ్యాధికి సంకేతం కావచ్చు.

**అలసట – నిద్ర లేకపోవడం:**



మూత్రపిండాల వైఫల్యం హార్మోన్ల ఉత్పత్తిని కూడా ప్రభావితం చేస్తుంది. ఇది రక్తహీనతకు దారితీ స్తుంది. రక్తహీనత అలసట – బలహీనతకు కారణమవుతుంది. రక్తంలో విషపదార్థాలు పేరుకుపోవడం కూడా నిద్రలేమికి దారితీస్తుంది.



### డైట్‌లో ఈ దేశీ
# పవర్ ఫుడ్స్ లేకపోతే..
### మీ మజిల్ గెయిన్ జీరో అయినట్లే!

శరీరానికి తక్షణ శక్తిని, దీర్ఘకాలిక పోషణను అందించడానికి ఉదయం తీసుకునే ఆహారం చాలా కీలకం. రాత్రి నానబెట్టిన వేరుశెనగను ఉదయం తినడం వలన ఎంతో బలం లభిస్తుంది. కండపట్టాలి అనుకునేవారు పచ్చి కొబ్బరిని ఎక్కువగా తినాలి, మొలకలతో పాటు ఉదయం పచ్చి కొబ్బరిని తీసుకోవచ్చు. వీటితో పాటు కనీసం 12 గంటలు నానబెట్టిన జీడిపప్పు, బాదం పప్పు వంటి నట్స్ కూడా ఉదయం తినడం మంచిది.


**మధ్యాహ్నం తీసుకోవాల్సిన ఆహారం**

జీవక్రియ చురుకుగా ఉండే మధ్యాహ్నం సమయంలో కార్బోహైడ్రేట్స్ (శక్తి వనరులు) తీసుకోవడం మంచిది. పాలిష్ పట్టని ముడి బియ్యం అన్నం మధ్యాహ్నం తినాలి. దీనిలో ఫైబర్ ఎక్కువగా ఉండి, శరీరానికి శక్తిని నిదానంగా విడుదల చేస్తుంది.

**సోయా గింజల ప్రాముఖ్యత**

కండపట్టాలనుకునే వారికి సోయాచిక్కుడు గింజలు ఒక అద్భుతమైన వరం. అన్ని గింజలలో కంటే ఎక్కువ ప్రోటీన్స్ (35 నుండి 40 శాతం వరకు) కలిగిన గింజ సోయా. కండపట్టాలి అనుకునేవారు సోయాచిక్కుడు గింజలను 15 గంటలు నానబెట్టి అన్ని కూరలలో వేసుకోవచ్చు లేదా అన్నంలో కూడా వేయవచ్చు.

అయితే, సోయాచిక్కుడు వలన గ్యాస్ ఎక్కువ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంది. కావున, సోయాను రాత్రికి తినవద్దు. గ్యాస్ సమస్య ఉన్నవారు ఆ సమస్యను తగ్గించుకున్న తర్వాతే సోయా వాడటం మొదలుపెట్టాలి.




గమనిక: ఈ కథనంలో అందించిన సమాచారం కేవలం సాధారణ అవగాహన కోసం మాత్రమే. మరింత మెరుగైన ఫలితాల కోసం, ఏదైనా చర్య తీసుకునే ముందు లేదా ఆహార నియమాలు మార్చుకునే ముందు నిపుణుల సలహా తీసుకోవడం తప్పనిసరి.

### విటమిన్ 12 విటమిన్ పుష్కలంగా ఉండే
# ఈ 4 ఆకులు తిన్నారంటే..
### శరీరానికి కావాల్సినంత బలం..



శరీర నిర్మాణం కోసం ప్రతి ఒక్క పోషక పదార్థం చాలా అవసరం. ఏ మాత్రం తక్కువైనా వివిధ రకాల వ్యాధుల ముప్పు ఉంటుంది. మన శరీరానికి ఎంతో అవసరమైన సూక్ష్మ పోషకం విటమిన్ బి- 12. మన శరీరం విటమిన్ బి- 12 ను సొంతంగా తయారు చేసుకోలేదు. ఆహార పదార్థాలనుంచి శరీరానికి ఈ విటమిన్ అందుతుంది. ఇది శాకాహార పదార్థాల నుంచి పెద్దగా లభించదు. అందుకే తీసుకునే డైట్ సరిగ్గా ఉండేట్టు చూసుకోవాలి. మీరు విటమిన్ బి12 లోపంతో బాధపడుతూ బలహీనంగా అనిపిస్తే, మనకు అందుబాటులో ఉండే, అతి చవకైన కొన్ని ఆకు కూరలు, ఆకులు ఉన్నాయి. ఇవి మీ శరీరంలో బి-12 లోటును పూరించి మీ శరీరాన్ని పునరుజ్జీవింపజేయడంలో సహాయపడుతుంది. విటమిన్ బి12తో నిండిన ఆ ఆకులు ఏంటి..? వాటి పూర్తి ప్రయోజనాలేంటో ఇక్కడ చూద్దాం..

**విటమిన్ బి 12 లోపాన్ని ఎలా అధిగమించాలి**

మునగ ఆకులు:

మోరింగ అని కూడా పిలువబడే మునగ ఆకులను పోషకాలకు శక్తి కేంద్రంగా పరిగణిస్తారు. ఈ ఆకులలో విటమిన్ ఎ, కాల్షియం, ఇనుము, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల శరీర బలహీనత తొలగిపోతుంది. జీర?క్రియ మెరుగుపడుతుంది. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ల కారణంగా రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది.

**పాలకూర:**

పాలకూర మీ ఆహారంలో ఇనుము కంటెంట్ కోసం మాత్రమే కాకుండా దాని విటమిన్ బి12 కోసం కూడా చేర్చుకోవాలి. ఇది ఇనుము, ఫోలేట్ మంచి మూలం కూడా. తరచూ పాలకూరను ఆహారంలో భాగంగా చేర్చుకోవటం వల్ల అలసట, నీరసాన్ని తొలగించి శరీరానికి శక్తిని ఇస్తుంది.

**ఆవాల ఆకుకూర:**

శీతాకాలంలో తినే ఆవాల కుకూరలు చాలా పోషకమైనవి. విటమిన్ సి, విటమిన్ ఎ లతో సమృద్ధిగా ఉంటాయి. దీని రోజువారీ వినియోగం శరీరంలో విటమిన్ బి12 లోపాన్ని తొలగించడంలో సహాయపడుతుంది.

**కరివేపాకు:**



పప్పు ధాన్యాలు, కూరగాయలు అన్నింటిలోనూ తప్పనిసరిగా ఉపయోగించే కరివేపాకు విటమిన్ బి12 కి మంచి మూలం. కరివేపాకులో ప్రోటీన్, కొవ్వు, కాల్షియం, ఇనుము, అలాగే విటమిన్ బి12 ఉంటాయి. ఇది చర్మం, జుట్టుకు చాలా ప్రయోజనకరంగా కూడా పరిగణిస్తారు.

**విటమిన్ బి12**
## లోపం లక్షణాలు:

**చర్మం పసుపు రంగులోకి మారడం**
**నాలుక ఎర్రగా మారడం**
**నోటి పూత**
**నడకలో తేడా, అయోమయం**
**కళ్ళు సరిగ్గా కనపడకపోవడం**
**చిరాకు, మెమరీ లాస్**
**డిప్రెషన్, మలబద్ధకం, కాళ్లు చేతులు తిమ్మిర్లు**



### చలిగా ఉందని ఎక్కువగా టీ, కాఫీలు
# తాగేస్తున్నారా? ఐతే బండి షెడ్డుకే..

శీతాకాలంలో రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉండటం వల్ల ఆరోగ్య సమస్యలు దాడి చేస్తుంటాయి. అందుకే ఈ సమయంలో ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. అయితే మన జీవనశైలిలో చేసే కొన్ని తప్పులకారణంగా లేనిపోని ఆరోగ్య సమస్యలు తలెత్తుతుంటాయి.

శీతాకాలంలో చాలా మంది ఎక్కువగా టీ, కాఫీ తాగుతుంటారు. ఈ కాలంలో సాధారణం కంటే ఎక్కువగా కాఫీ, టీ తాగుతారు. అయితే ఈ అలవాటు ఆరోగ్యానికి హానికరమని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

చాలా మంది ఉదయం కప్పు వేడి వేడి కాఫీ లేదా టీతో తమ రోజును ప్రారంభిస్తారు. ఉదయాన్నే వేడిగా టీ లేదా కాఫీ తాగడం ఆనందంగా అనిపిస్తుంది. అయితే రోజు మొత్తంలో ఎక్కువగా టీ లేదా కాఫీ తాగితే అది ఎముక సమస్యలను కలిగిస్తుంది. ముఖ్యంగా మోకాలి నొప్పి సంభవిస్తుంది.

ఇది మాత్రమే కాదు.. ఇది మీ ఆకలిని కూడా తగ్గిస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి



శీతాకాలంలో కూడా వీలైనన్ని ఎక్కువ పండ్లు, ఆరోగ్యకరమైన ఆహారాలను తీసుకోవాలి. మీరు మీ రోజువారీ ఆహారంలో పండ్ల రసాలను కూడా చేర్చుకోవచ్చు.


రోజుకు కనీసం రెండుసార్లు టీ లేదా కాఫీ తాగడం మంచిది. అంతకంటే ఎక్కువ తాగకూడదు. బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్న వారు టీ, కాఫీ తాగడం పూర్తిగా మానేయాలి.

## కొనసాగిన నష్టాలు..
# 4000 పాయింట్లు కోల్పోయిన సెన్సెక్స్




ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. అమెరికా ఫెడ్ ప్రకటన వేళ లాభాల స్వీకరణ కొనసాగింది. దీనికితోడు భారత్ నుంచి దిగుమతి అయ్యే బియ్యంపై టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం వేళ ఈ ప్రకటన వెలువడడంతో అనిశ్చితి నెలకొంది. సెన్సెక్స్ ఓ దశలో 700 పాయింట్లకు పైగా నష్టపోయి తర్వాత కాస్త కోలుకుంది.


సెన్సెక్స్ ఉదయం 84,742.87 పాయింట్ల వద్ద



(క్రితం ముగింపు 85,102.69) నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,382.96 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. తర్వాత కాస్త కోలుకుంది. ఆఖరికి 436.41 పాయింట్ల నష్టంతో 84,666.28 వద్ద ముగిసింది. నిఫ్టీ 120.90 పాయింట్ల నష్టంతో 25,839.65 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 89.88గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, మారుతీ సుజుకీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. ఎటెర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, బీఈఎల్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి.

# భారతీయుల వద్ద 35000 టన్నుల పసిడి
### ప్రస్తుత మార్కెట్ విలువ రూ.342 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ:** ధరలు చుక్కలంటుతున్నా సరే... దేశ ప్రజలు బంగారాన్ని విపరీతంగా కొనేస్తున్నారు. దీంతో ఈ ఏడాది జూన్ నాటికి భారతీయ కుటుంబాల వద్ద నగలు, కడ్డీలు, బిస్కెట్లు, నాణేల రూపంలో ఉన్న పసిడి నిల్వలు 34,600 టన్నులకు చేరాయి. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం ఈ బంగారం విలువ 3.8 లక్షల కోట్ల డాలర్లని (సుమారు రూ.342 లక్షల కోట్లు) మోర్గాన్ స్టాన్లీ ఒక నివేదికలో తెలిపింది. ప్రస్తుత దేశ జీడీపీలో ఇది 88.8 శాతానికి సమానం.



**మారుతున్న ట్రెండ్:** గతంలో దేశీయ కుటుంబాలు నగ నట్రా రూపంలోనే బంగారం కొనేవారు. ఇప్పటికీ దేశంలో అమ్ముడయ్యే బంగారంలో నాలుగింట మూడు వంతులు నాణేలు, కడ్డీల రూపంలోనే అమ్ముడవు తోంది. మిగతా మూడో వంతు మాత్రమే పెట్టుబడి లాభాల కోసం కొనే వారు కొంటున్నారు. గత ఏడాది కాలంలో బులియన్ మార్కెట్ ముఖ్యం గా పసిడి గతంలో ఎన్నడూ లేని విధంగా అరవై శాతాని కిపైగా లాభాలు పంచింది. దీంతో ఇటీవల ఈ తరహా అమ్మకాలు మరింత పెరిగాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని మ్యూచువల్ ఫండ్స్ గోల్డ్ ఈటీఎఫలు, మల్టీ అసెట్స్ ఫండ్స్ పేరుతో ప్రత్యేక పథకాల ప్రారంభించి పెద్ద ఎత్తున నిధులు సమీకరిస్తున్నాయి.

**ఆభరణాలు వేస్ట్:** పెట్టుబడి లాభాల కోసమైతే ఆభరణాల రూపంలో బంగారం కొనడం వృ?థా అని కోటక్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ ఒక నివేదిలో తెలిపింది. ఈ నగల్లో 30 నుంచి 35 శాతం విలువకు రాళ్లు, రత్నాలే ఉంటాయి. తరుగు, తయారీ చార్జీలు అదనం. పసిడి ధర ఏటా కనీసం 30% చొప్పున పెరిగితేగానీ ఆభరణాల పెట్టుబడులపై లాభాలు రావు. దీన్ని దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి లాభాల కోసం చూసే వారు ఫిజికల్ గోల్డ్ లేదా గోల్డ్ ఈటీఎఫ్ ల్లో మదుపు చేయడం మంచిదని ఇన్వెస్టమెం ట్ నిపుణులు సూచిస్తున్నారు.

### అనిల్ అంబానీ తనయుడు
## అన్మోల్ అంబానీపై సీబీఐ కేసు



దిల్లీ: వ్యాపారవేత్త అనిల్ అంబానీ కుమారుడు జై అన్మోల్ అనిల్ అంబానీపై సీబీఐ కేసు నమోదు చేసింది. యూనియన్ బ్యాంక్‌కు రూ.228 కోట్ల మేర నష్టం వాటిల్లేలా చేసిన వ్యవహారంలో ఈ కేసు పెట్టింది. యూనియన్ బ్యాంక్ ఫిర్యాదు మేరకు చర్యలు చేపట్టింది. రిలయన్స్ హోం ఫైనాన్స్ లిమిటెడ్‌కు డైరెక్టర్‌గా ఉన్న జై అన్మోల్ అంబానీతో పాటు రవీంద్ర శరద్ సుధాకర్‌పైనా కేసు నమోదు చేసినట్లు సీబీఐ అధికార వర్గాలు తెలిపాయి.

ఆరో ఏడాదీ రిలయన్స్‌దే అగ్రస్థానం ముంబయిలోని బ్రాంచ్ నుంచి రిలయన్స్ హోంఫైనాన్స్ కంపెనీ రూ.450 కోట్లు రుణంగా తీసుకుంది. తిరిగి చెల్లించడంలో కంపెనీ విఫలమైంది. ఈ ఖాతాలపై గ్రాంట్ థోర్నంటన్ ఆడిట్ సంస్థ నిర్వహించిన ఫోరెన్సిక్ పరిశీలనలో నిధులు మళ్లించినట్లు తేలింది. 2016 ఏప్రిల్ 1 నుంచి 2019 జూన్ 30 వరకు మధ్య జరిగిన లావాదేవీలను జల్లెడ పట్టడంతో రుణంగా తీసుకున్న మొత్తాన్ని ఇతర అవసరాలకు వినియోగించినట్లు గుర్తించింది. ఈ వ్యవహారంపై బ్యాంక్ ఫిర్యాదు చేయడంతో సీబీఐ తాజాగా చర్యలు చేపట్టింది.

# పల్లె పిలుస్తుంది... ఓటరు



అంబేద్కర్ మహనీయుడు అందించిన
వజ్రాయుధం ఓటు దాన్ని ఆగం
చేసుకోవద్దు నేడు పల్లె ఓటరు.
లేని,పోని అంబరాన్నంటే
మాటలకు ఓటు చులకన
కావొద్దంటోది పల్లె ఎన్నికల
పోరు.
వర్గాల మధ్య చిచ్చులు పెట్టి
రాజ్యమేలాలనుకునే లుచ్చాల
భరతం పట్టేలా ఉండాలి పల్లె
ఓటరు తీరు.
అగ్రవర్ణాల విష కౌగిలిలో బందీ
కాకుండా ప్రజా చైతన్య కాగడాల
మారాలి పల్లె ఓటరు.
పల్లెల ప్రగతికి నడుంబిగించే
నాయకుడికి చేయూతనిచ్చేలా
కదలాలి పల్లె ఓటరు జోరు.
పల్లెల పాఠశాల అభివృద్ధికి పాటుపడే
నాయకుడు వెంట నడవాలి నేటి
పల్లె ఓటరు.
ఐదేళ్ల కాలం పాటు పల్లెకు అన్ని
విషయాల్లో ఆసరయ్యే నాయకున్ని
ఎన్నుకునేలా ఉండాలి పల్లె ఓటరు
చూపు.
మద్యం సీసాల మత్తులో ఐదేళ్ల
కాలాన్ని అంగడిపాలు
చేయకుండా నిశితంగా
గమినించూ పల్లె ఓటరు.
నోటు కోసం ఓటును దిక్కులేని దాన్ని
చేసి బిక్కుబిక్కుమంటూ
ఉండిపోకు పల్లె ఓటరు.
మాయమాటల వలలో చిక్కిన నీ
ఓటు మునుముందు మౌనంగా
ఉండాలని మరువకు పల్లె ఓటరు.
స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలికేలా
ఎన్నికల పోరు నడిచేలా సాగించే
నీ ప్రయాణం పల్లె ఓటరు.
కులరాజకీయాలను కూలదోసి పల్లె
సంక్షేమానికి పరితపించే
నాయకుడు నీడ ను చేరాలి పల్లె
ఓటరు.
పల్లెకు మంచి చేయాలనే ఆకాంక్ష
ఉన్న మనిషిని వెతకమన్నది నేడు
పల్లె ఓటరు.
విద్యా ,వైద్యం పరిశుభ్రత
ప్రణాళికలను పల్లెకు దరి చేర్చే
నాయకుడిని గెలిపించేలా
ఉండాలి
పల్లె ఓటరు.
అసమానతలను పక్కకునెట్టి ప్రతి
క్షణం ప్రజా సంక్షేమనికై శ్రమించే
జననాయకుడికే తమ ఓటు అని
చాటి చెప్పాలి పల్లె ఓటరు.
పల్లెలు దేశానికి పట్టుకొమ్మలనే
సిద్దాంతాన్ని నమ్మే నాయకుడికి
తోడు నిలవాలి పల్లె ఓటరు.
ఓటు హక్కును ప్రతి ఒక్క పల్లె ఓటరు
విధిగా వినియోగించుకోవడం
లక్ష్యంగా మారాలి పల్లె ఓటరు.

**– వంశీకృష్ణ గౌడ్ బండి**
**రంగయ్యపల్లి, రేగొండ**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా**
**9550837962**

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆరాధన శుభఫలం



**అల్వాల్, డిసెంబర్ 9 ( నినాదం):** ఆనంద్ బాగ్ లలితా పరమేశ్వరి దేవాలయంలో వేంచేసియున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి మంగళవారం సందర్భంగా అభిషేకము, అర్చన పూజా కార్యక్ర మాలు నిర్వహించిన ఆలయ అర్చకులు మణికంఠ శర్మ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం, వివాహం, సత్సంతానం, కాలసర్ప దోష నివారణ కోసం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకము అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించడం వల్ల శుభ ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి యొక్క పరిపూర్ణమైన అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి పి శ్రీకాంత్, మాజీ చైర్మన్ అమర్, మాజీ కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గణేష్ మండప కూల్చివేతను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తా

**బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం సర్కిల్ రంగారెడ్డి నగర్ డివిజన్ ఐడిపిఎల్ గూడెన్ మెట్ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆవరణలో గల గణేష్ మండపాన్ని గత శనివారం మధ్యాహ్నం తెలంగాణ హౌసింగ్ బోర్డ్ అధికా రులు కూల్చి వేశారు. ఈ విషయాన్ని మండప నిర్వాహకులు, బస్తీ వాసులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మంగళవారం గూడెన్ మెట్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గణేష్ మండప కూల్చివేత విషయాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విజయ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ శేఖర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, నాయకులు, క్రాంతి యాదవ్, జల్దా లక్ష్మీనాథ్, సతీష్ గట్టోజీ, కార్తీక్ గౌడ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, కాలనీ వరకు ఎస్ . శ్రీనివాసులు, అశోక్, ప్రభు, శ్రీకృష?, జి .యాదగిరి, సాయి, నాగరాజు, ప్రవీణ్, టీ.రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి విజేతలుగా నిలిచేలా శిక్షణ పొందాలి

**కరాటే లో జిల్లాస్థాయి అర్హత సాధించిన అశోక్ మెమోరియల్ హై స్కూల్ విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే వివేకానంద**



**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 - జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇటీవల మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ స్కూల్ ఛాంపియన్‌షిప్‌లో తమ అదుతే ప్రతిభతో మొత్తం 6 బంగారు, 5 వెండి, 4 కాంస్య పతకాలు సాధించిన అశోక్ మెమోరియల్ ఛాణక్య హై స్కూల్ విద్యార్థులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. మాస్టర్ ఉదయ్ అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలు విద్యతోపాటు ఆత్మరక్షణకు ఎంతో దోహదపడే కరాటే పోటీలలో అంతర్జాతీయ స్థాయి విజేతలుగా నిలిచేలా అధునాతన శిక్షణ పొందాలని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యం పొందినప్పుడు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ క్రీడాకారుడు, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, బంగారు పతక విజేత అయిన మాస్టర్ ఏ. నాగరాజు శిక్షణలో ఉన్న విద్యార్థులు ఈ విజయాలు సాధించడం విశేషం.

# ఘనంగా దీక్ష విజయ్ దివాస్ వేడుకలు

**కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**తెలంగాణ ఆత్మ గౌరవం గెలిచిన రోజు కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి**



**అల్వాల్, డిసెంబర్ 9( నినాదం) :** అల్వాల్ సర్కిల్ లోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేసి విజయ్ దివస్ ను ఘనంగా నిర్వహించుకున్నారు. తెలంగాణ ఉద్యమ సారథి కెసి ఆర్ స్వరాష్ట్రం కోసం 11 రోజు లు అమరన దీక్ష చేపట్టి ఢిల్లీ మెడలు వంచిన రోజు అమరన దీక్షతో నాటి కేంద్ర ప్రభుత్వందిగి వచ్చి తెలంగాణను ప్రకటించిన రోజైన డిసెంబర్ 9న విజయ్ దివస్ గా నిర్వహించాలని బి ఆర్ఎస్ నిర్ణయించింది. ఈ మేరకు మంగళవారం పార్టీ ఆదేశానుసారం అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అల్వాల్ బి ఆర్ ఎస్ నాయకులు మీ సేవ దగ్గర గల తెలంగాణ విగ్రహానికి పూలమాలలు వేసి సంబరాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్, వి ఎన్ రాజు, శోభన్ బాబు, యాదగిరి గౌడ్ , రాపర్తి చంద్రశేఖర్, ప్రశాంత్ రెడ్డి పవన్ కుమార్, రాజేందర్, అరుణ్ ,లక్ష్మణ్ యాదవ్, లింగారెడ్డి, సాజిద్ ,ఆరిఫ్ , మహేష్ , జామమహేందర్, వీణ, సరిత ముదిరాజ్, రమేష్ ,హరిత, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అవినీతికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ ప్రతిజ్ఞ




**రాజేంద్రనగర్ డిసెంబర్ 9 (నినాదం) :** ప్రపంచ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భముగా మంగళవారం ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యములో అవినీతికి వ్యతిరేకంగా కార్డ్స్ పట్టుకుని ప్రతిజ్ఞ చేసిన బిఆర్ఎస్ నాయకులు , ఈ సందర్భంగా మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షుడు సీతారాం దూళిపాళ్ల మాట్లాడుతూ సమగ్రతతో, న్యాయ పరమైన, పారదర్శక సమాజమును నిర్మించడంలో తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగిందన్నారు. అవినీతికి పాటు బడుతున్న అధికార, అనధికారుల భరతం పడతామని మణికొండ ప్రజానీకానికి తెలియ పరుస్తూ, ప్రభుత్వ అధికారుల అనధికార రాజకీయ పరపతి గల నాయకుల వత్తిడితో ప్రజలను జలగలుగా పట్టి పీడిస్తున్న వారు ఎంతటి వారైనా, సమాచారం మాకు అందించిన ఎడల సంబంధిత అధికారుల సహకారముతో కౌన్సిల్ తరపున వారికి వెన్నుదన్నుగా ఉంటూ, న్యాయ పరమైన చట్ట బద్ధతతో కూడిన సహాయ సహకారాలను అందిస్తామని కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఈ కార్యక్రమంలో బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి, మొహమ్మద్ ఆరిఫ్, అందే లక్ష్మణ్ రావు, దిలీప్ కక్కడ్, రామ్ సుబ్బరెడ్డి, శ్రీధర్, సుమనళిని, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, దేవి ప్రియ, ఉదయ్, పాషా తది తరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని నమ్మకున్న వారికి అంతా శుభమే

**: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** అమ్మవారిని నమ్మకున్న వారికి అంతా శుభమే జరుగుతుందని, సర్వశక్తులు తానేఅయిన ఆతల్లి అనుగ్రహం ప్రజలకు సిద్ధించాలని పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కాలనీలో గల శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నె శ్రీనివాసరావులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదాలు వడ్డించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాలయంలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం కార్యక్రమం అంగరంగా వైభవంగా జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆశిస్తున్నానని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని మనసారా అమ్మవారిని ప్రార్థిస్తున్నానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**జవహర్ నగర్, డిసెంబర్ 9 (నినాదం):** గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ పరిధిలోని జమ్మిగడ్డ, లక్ష్మి మోటార్ మెకానిక్ షాప్ వద్ద గుర్తుతెలియని సుమారు 40 నుండి 45 సంవత్సరాలు గల వ్యక్తి రోడ్డు పక్కన పడి ఉన్నాడని ఎటూ కదలని స్థితిలో ఉన్నారని ఏరియా పెట్రో కార్ కి ఫోన్ వచ్చింది. స్పందించిన పెట్రో కార్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకొని వ్యక్తిని పరిశీలించి అంబులెన్స్ పిలవగా అంబులెన్స్ సిబ్బంది వచ్చి చెక్ చేసి వ్యక్తి చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ మేరకు పెట్రో కార్ సిబ్బంది చుట్టుపక్కల విచారించగా చనిపోయిన వ్యక్తి గత రెండు సంవత్సరాలుగా జమ్మిగడ్డ ప్రాంతంలో భిక్షాటన చేసుకుంటూ రోడ్డు పక్కనే పడుకుంటున్నాడని తెలిపారు. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కు తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు ఎస్హెచ్ఓ మాట్లాడుతూ ఈ వ్యక్తి గురించి సమాచారం అందినచో పోలీస్ స్టేషన్ కు గాని లేదా అడ్మిన్ ఎస్ఐకి గాని ఫోన్ నెంబర్లకు వరుసగా 8712662103, లేదా 8712662188 కు తెలియజేయగలరని తెలిపారు


## మేడ్చల్ కలెక్టర్ ఆఫీస్‌లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ



**కీసర, డిసెంబర్ 9, (నినాదం) :** మేడ్చల్ కలెక్టర్ ఆఫీస్ లో తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో నాగారం మాజీ చంద్రా రెడ్డి రెడ్డి, సీనియర్ నాయకుడు కృష్ణారెడ్డి, మెరుగు శ్రీనివాస్ రెడ్డి, పాల్గొనడం జరిగింది.

# ఎన్నికల బందోబస్తు విధుల్లో క్రమశిక్షణతో వ్యవహరించాలి

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఐపీఎస్**



**వికారాబాద్, డిసెంబర్ 9(నినాదం ):** సర్పంచ్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 11 న జరగనున్న మొదటి దశ ఎన్నికల సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ మంగళవారం జిల్లా కార్యాలయంలో ఎన్నికల విధులలో పాల్గొనబోయే ఏ ఆర్ సిబ్బందికి, హోం గార్డ్స్ సిబ్బంది సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఆమె తెలిపారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. సిబ్బంది విధి నిర్వహణలో ప్రదర్శించాల్సిన అత్యంత ముఖ్యమైన అంశాలను ఆమె ప్రస్తావించారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ ఎంసీసీ నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర?యాలు తీసుకోవద్దని సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు. ఎన్నికల విధులలో ఎవరైనా నిర్లక్ష్యం వహించినా, నిబంధనలను ఉల్లంఘించినా క్రమ శిక్షణారాహిత్యాన్ని ప్రదర్శించినా దానిని అత్యంత తీవ్రమైన చర్యగా పరిగణించడం జరుగుతుందని, వారిపై కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరురుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు ఎస్పీ బి. రాములు నాయక్ గారు, ఆర్ ఐ డేవిడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట కలను సోనియా గాంధీ సాకారం చేశారు

**జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్**

**జవహర్ నగర్‌లో ఘనంగా సోనియా జన్మదిన వేడుకలు**



**జవహర్ నగర్, డిసెంబర్ 9 (నినాదం):** తెలంగాణలోని నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్వరాష్ట్ర కలను సోనియాగాంధీ సాకారం చేశారని జిహెచ్ఎంసి జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. డిసెంబర్ 9 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా జిహెచ్ఎంసి జవహర్ నగర్ లోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులతో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుట కొరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఆవిష్కరించిన అఖిల భారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జవహర్ నగర్ లో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. 2009 డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీ చేసిన ప్రకటన రాష్ట్ర ప్రజలకు సంతోషాన్నిచ్చిందని నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా స్వరాష్ట కలను సోనియా సాకారం చేశారన్నారు. ఆ కారణంగానే ఈరోజు తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పిదప ఓటు చోరీ సంతకాల సేకరణను జవహర్ నగర్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద్, కోటేష్ గౌడ్, గండి సునీత, మాట్ల వినయ్ కుమార్, చింత విజయ, సేవాదళ్ అధ్యక్షుడు కాసోజు యాకచారి, కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షుడు పసుపులేటి వీర భాస్కరరావు, గొడుగు వేణు, బింగి సతీష్ గౌడ్, శ్రీను, మిట్టు, నాయకం భాస్కర్ పటేల్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




**సిద్దిపేట(నినాదం):** ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ముస్తాబాద్ ఎక్స్ రోడ్డు లో ఏఐసిసి నాయకురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా పట్టణం కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని ఎంతోమంది అమరులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రాణ త్యాగాలు చేశారు అని అన్నారు. అమరుల త్యాగాలను గుర్తించిన సోనియాగాంధీ తెలంగాణ ట్రాష్టను ఏర్పాటు చేశారు అని అమరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యింది అని అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయాలని పోరాటం చేశారు అని రాష్ట్రం ఏర్పాటుపై సోనియా గాంధీ వివరించారు అని అన్నారు. సోనియాగహ్దే రాహుల్ గాంధీ సూచనల మేరకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ అభివృద్ధిలో దూసుకు పోతున్నది అని అన్నారు. పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని తెలంగాణలో అధికారంలోకి తెచ్చి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వానికి తిరుగులేదు అని అన్నారు. సన్న బియ్యం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఆర్టీసీ ఉచిత ప్రయాణం రుణమాఫీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కింది అని అన్నారు. వచ్చే 10 సంవత్సరాలు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రజలు ఆశీర్వదించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్క సతీష్ గౌడ్ రియాజుద్దీన్ పూజల గోపికృష్ణ గ్యాదారి మధు గాయాజుద్దీన్ వహాబ్ అజ్మత్ రషద్ హర్షద్ మున్నా ఎర్ర మహేందర్ ఎల్లవ్వ భవాని సంతోషి రవితేజ సీతాబాలు తదితరులు పాల్గొన్నారు

# నాగర్‌గూడ అభివృద్ధికి ఆల్ఫా గ్రూప్ రూ.25 లక్షల విరాళం

**చెక్కును అందజేసిన ఆల్ఫా గ్రూప్ సీఈవో, షేక్ తయాబ సుల్తానా**



**చేవెళ్ల, డిసెంబర్9 (నినాదం):** గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధితోపాటు గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని,ఆల్ఫా గ్రూప్ గ్లోబల్ ఇన్స్టిట్యూషన్ కంపెనీ సీఈవో షేక్ తయాభ సుల్తానా పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామం సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ గడపగడపకు ప్రచారంలో భాగంగా ఆల్ఫా గ్రూప్ గ్లోబల్ ఇన్స్టిట్యూషన్ సీఈవో షేక్ తయాభ సుల్తానా పర్యటించారు.. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న నిరుద్యోగ యువతి యువ కులకు ఆల్ఫా గ్రూప్ గ్లోబల్ ఇన్స్టిట్యూషన్ కంపెనీలో ఉపాధి కల్పిస్తామని అన్నారు. నాగర్ గూడ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తానని అన్నారు. అందులో భాగంగానే గ్రామ అభివృద్ధి నిమిత్తం 25 లక్షల రూపాయలు అందిస్తామని ప్రకటించగా, మొదటి విడతగా 5 లక్షల చెక్కు ని గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ వార్డ్ మెంబర్ అభ్యర్థులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు..

# మాజీ కార్పొరేటర్ కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

**శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందించి మిఠాయిలు తినిపించిన నేతలు**





**కుత్బుల్లాపూర్, డిసెంబర్ 9 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ కాసాని శిరీష వీరేష్ దంపతులకు ఆయన అభిమానులు స్థానిక నేతలు వారి నివాసానికి వెళ్లి పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపారు. వారి పెళ్లిరోజు సందర్భంగా అభిమానులు స్థానిక నేతలు పూల మొక్కల అందజేసి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శిరీష వీరేష్ ముదిరాజ్ దంపతులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవిస్తూ ప్రజాసేవలో మరెన్నో పెళ్లిరోజు వేడుకలు జరుపుకోవాలని, రానున్న కాలంలో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి సతీష్, భాష, గణేష్, విజయ్, ఆమీన్ భాయ్ తదితరులు పాల్గొని కాసాని శిరీష వీరేష్ ముదిరాజ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజలకు సేవ చేసే నాయకుడికి ఓటు వేయండి

**మైసిగండి సర్పంచ్ అభ్యర్థి**

**జాటోవత్ ప్రేమ జవహర్ లాల్ నాయక్**



**మహేశ్వరం, డిసెంబర్9 (నినాదం) :** ప్రజలకు సేవ చేసే వాడికే ఓటు వేసి గెలిపించాలని, సేవ చేసే వారిని గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ మైసిగండి సర్పంచ్ అభ్యర్థి జాటోవత్ ప్రేమ జవహర్ లాల్ నాయక్ అన్నారు. ఆదివారం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి జాటోవత్ ప్రేమ జవహర్ లాల్ నాయక్ వార్డ్ మెంబర్ల తరపున కార్యకర్తలతో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో కొంగు పట్టుకొని ఏడిస్తే ఓట్లు వేశారని దానివల్ల రెండేళ్లుగా మనవాళ్ళం దరూ ఏడుస్తూనే ఉన్నారని అన్నారు. ప్రస్తుతం టిఆర్ఎస్ చేతిలో అధికారం లేదని అలాంటి పార్టీ వారిని గెలిపిస్తే సర్పంచ్ గెలిచాక ఏం అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం దగ్గర డబ్బులు లేకపోవ డంతో భూములు అమ్మి జీతాలు ఇస్తున్నారని, కేంద్రం నిధులతోనే అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. గతంలో మోసపోయిన విధంగా ఈసారి మోసపు మాటలు నమ్మి మోసపోకూడదని మన సర్పంచ్లను ఇప్పిస్తే మీ దగ్గరికి రావ డానికి నాకు అవకాశం తో పాటు వారితో పనులు చేసి పెట్టడానికి అధికారం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు మిత్రు లు పెద్దలు కుటుంబ సభ్యులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్నపల్లి సర్పంచ్, ఐదు వార్డులు ఏకగ్రీవం



**జమ్మికుంట, డిసెంబర్ 9 (నినాదం):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ గా కలకొండ సరోజన మధుకర్ రెడ్డి ఏకగ్రీవమయ్యారు. హుజురాబాద్ డివిజన్ లోనే ఏకైక ఏకగ్రీవ గ్రామ పంచాయతీ గా మల్లన్నపల్లి నిలిచింది. సర్పంచ్ తో పాటు ఐదు వార్డులు ఏకగ్రీవం కావడం తో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కొత్తగా గ్రామ పంచాయతీ ఏర్పడగా రెండో సర్పంచ్ గా సరోజన ఏక గ్రీవం కావడం విశేషం. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ..ప్రజల సహకారం తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మా ఊరి ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు. గ్రామ ప్రజల సహకారం తో గ్రామ అభివృద్ధి కి తోడ్పాటునందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## స్నేహిత కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి





డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ

**జమ్మికుంట, డిసెంబర్ 9 (నినాదం):** జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్నేహిత కార్యక్రమం ఫేజ్ 2 కార్యక్రమం మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో స్నేహిత కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు తో కలిసి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విద్యార్థులతో మాట్లాడుతూ స్నేహిత కార్యక్రమం అనేది విద్యార్థులకు ముఖ్యంగా బాలికలకు రక్షణగా చేసే దానికి రక్షించడానికి ఫోక్సో వంటి చట్టపరమైన హక్కుల పై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశమని, విద్యార్థులు తమను తాము రక్షించుకోవడానికి ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవాలని ,మంచి స్పర్శ చెడుస్పర్శ పట్ల అవగాహన కలిగి ఉండాలని, మంచి స్నేహితులను కలిగి ఉండాలని,ప్రతిపాఠశాలలో స్నేహిత ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేసామని విద్యార్థులు తమకు పాఠశాల సిబ్బంది నుంచి గానీ, బయట వ్యక్తుల నుంచి గానీ ఏమైనా ఇబ్బందులు ఎదురైతే ధైర్యంగా ఫిర్యాదు పెట్టెలో ఫిర్యాదు వేయాలని చెప్పారు. ఈ ఫిర్యాదు పెట్టెను కేవలం ప్రిన్సిపల్స్ పర్యవేక్షిస్తారని తెలిపారు.విద్యార్థులు సమతుల్య ఆహారం తీసుకోవాలని,చేతులు శుభ్రపరుచుకునే విధానాన్ని (సీదా,ఉల్టా,ముట్టి, అంగూటా,నాకూను, కాలి) పద్దతి ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు, బాలికల భద్రత అంటే కేవలం పోలీస్,ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని కుటుంబం,సమాజం విద్యాసంస్థ, సమానంగా బాధ్యత వహించాలని,ఎవరైనా బాలికలను వేధించిన, అసభ్యకరంగా ప్రవర్తించిన వెంటనే డయల్ 100 ఫిర్యాదు చేయాలని తక్షణమే పోలీసులు స్పందిస్తారని తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, మానసిక పరిస్థితిపై దృష్టి పెట్టాలని, పాఠశాలలలో భద్రతా వాతావరణం సృష్టించడం అందరి బాధ్యత అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు,వైద్యాధికారి డాక్టర్ వరుణ,మండల విద్యాధికారి హేమలత,సిడిపిఓ సుగుణ, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్ ,హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,సబ్ యూనిట్ ఆఫీసర్ ఆఫీసర్ రాజేందర్ రాజు,ఐసీడీఎస్ సూపర్వైజర్ సాయి అపూర్వ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల, రజిత, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక చట్టాలతో దేశ అభ్యున్నతికి పాటుపడ్డ మహిళ

**ఆహార భద్రత, ఉపాధి హామీ పథకంతో పేద వాడి కడుపు నింపిన సోనియమ్మ**

**ప్రధానమంత్రి పదవి కంటే దేశ ప్రయోజనాలు ముఖ్యమని భావించిన గొప్ప నారీమణి**

**తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించి తెలంగాణ ఇచ్చిన దేవత**

**ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం**




**కరీంనగర్, డిసెంబర్ 9(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రధాత, జాతీయ కాంగ్రెస్ అగ్ర నేత శ్రీమతి సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా నేడు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ మరియు కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మొదట ఇందిరా చౌక్ వద్ద ఏర్పాటుచేసిన భారీ కేక్ ను చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యం , మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ , కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేం దర్ రెడ్డి, ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తో పాటు పలువురు నాయకు లతో కలిసి కట్ చేసి నాయకులకు అందజేసి శుభాకాంక్షలు తెలిపినారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం , కవ్వంపల్లి సత్యనారాయణ , మాట్లాడుతూ, సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా తెలంగాణ చౌక్ లో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. సోనియా గాంధీ 2004 నుంచి 2014 వరకు యూపీఏ చైర్ పర్సన్ గా ఉండి ఆనాడు ప్రధాన మంత్రిగా డాక్టర్ మన్మోహన్ సింగ్ నేతృత్వంలో ఈ దేశంలో ఎన్నో విప్లవత్మక మైన కార్యక్రమాలు విప్లవాత్మకమైన చట్టాలు తీసుకొచ్చి ఈ దేశ అభ్యున్నతికి ఎంతగానో పాటు పడ్డారు. ముఖ్యంగా సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, విద్యాహక్కు చట్టం. పేదోడి కడుపునింపే ఉపాధి హామీ పథకాన్ని శ్రీమతి సోనియా గాంధీ ఆనాడు ప్రవేశపెట్టినారు.దేశమంతా కూడా సోనియా గాంధీ ప్రధానమంత్రి పదవి చేపట్టాలని చెప్పి కోరితే ప్రధానమంత్రి పదవి కంటే దేశ ప్రయోజనాలు ముఖ్యం అని భావించినారు. తెలంగాణ రాష్ట్రం 60 సంవత్సరాల ఆకాం క్ష, ఆనాడు కరీంనగర్ వేదికగా ఇచ్చిన మాటకు కట్టుబడి అధికారం శాశ్వతం కాదని తెలంగాణ ప్రజల ఆకాంక్షలు శాశ్వతం అని గౌరవించి తెలంగాణ ఇవ్వడం జరిగింది, సోనియా గాంధీ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబడుతున్నాయి ముఖ్యంగా మహిళలకు సంబంధించి ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, మహాలక్ష్మి పథకం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ లాంటి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో నిర్విరామంగా అమలు చేయబడుతున్నాయి, ప్రజలందరూ సోనియా గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు 2029 లో కేంద్రంలో, రాష్ట్రంలో మరొకసారి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టబోతుంది కుల మత రాజకీయాలతో ప్రజల మధ్య విదేశాలు వైశాల్యాలు రెచ్చగొడుతున్న బిజెపి పార్టీని ప్రజలు బొంద పెడతారని అన్నారు. ఈ కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరెపల్లి మోహన్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పులి ఆంజనేయులు గౌడ్, అరుణ్ కుమార్, మడుపు మోహన్, పహాడ్, ఆకారపు భాస్కర్ రెడ్డి, వంగల విద్యాసాగర్, గడ్డం విలాస్ రెడ్డి, చర్ల పద్మ, కర్ర రాజశేఖర్, అజీమ్ మహమ్మద్, కామ్ రెడ్డి రామ్ రెడ్డి, కుర్ర పోచయ్య, వెన్నం రజిత రెడ్డి, గుండాటి శ్రీనివాస్ రెడ్డి మాచర్ల ప్రసాద్, పడిశెట్టి భూమయ్య, దుబ్బ నీరజ, సలీముద్దీన్ పాల్గొన్నారు.

## టీఎన్జీవో జిల్లా కార్యదర్శి,సంగెం లక్ష్మణరావుకు రాష్ట్ర సంఘంలో చోటు



**కరీంనగర్, డిసెంబర్ 9(నినాదం):** టీఎన్జీవోల కరీంనగర్ జిల్లా కార్యదర్శి, నీటిపారుదారుల శాఖ సూపరిండెంట్ సంగేం లక్ష్మణరావు, నీటిపారుదల శాఖ రాష్ట్ర అడ హక్ కమిటీ కన్వీనర్‌గా నియమితులై పదవిని స్వీకరించిన సందర్భంగా, టీఎన్జీవో జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర స్థాయి కీలక బాధ్యతలు చేపట్టే నాయకులు ఎదగడం టీఎన్జీవో సంఘానికి గర్వకారణంగా అభిప్రాయ పడ్డారు. వ్యవస్థాపక అధ్యక్షులు మారం జగదీశ్వర్ గతంలో ఇరిగేషన్ శాఖ రాష్ట్ర అధ్యక్షులుగా చూపిన నాయకత్వం స్థానంలో, కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావుకు అవకాశం దక్కడం కరీంనగర్ జిల్లాకు ప్రత్యేక గౌరవమని పేర్కొన్నారు. సంగేం లక్ష్మణరావు క్రమశిక్షణ, సంఘనిబద్ధత, నిరహంకార వైఖరి, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో చూపిన నిజాయితీ, కృషి వంటి లక్షణాలు ఆయనను ఈ పదవికి అర్హుడిగా నిలబెట్టాయని తెలిపారు. రాష్ట్ర కన్వీనర్‌గా ఆయన భవిష్యత్తులో మరెన్నో ఉన్నత స్థానాలకు ఎదగాలని జిల్లా టీఎన్జీవో శాఖ తరఫున అభిలషించారు., ఈ నియామకానికి కీలకంగా సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, రాష్ట్ర కార్యదర్శి ముజీబ్ హుస్సేన్, జిల్లా టీఎన్జీవో సంఘం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. సంఘం అభివృద్ధిలో జిల్లా నాయకత్వం, ఉద్యోగుల ఐక్యత కీలకమని ఆయన అన్నారు. అంతేకాక, కరీంనగర్ జిల్లా ఉద్యమకారులకు, నాయకులకు పుట్టినిల్లు నాయకులను తయారు చేసే కర్మశాల లాంటిదని. ఇలాంటి నేల నుండి రాష్ట్ర స్థాయి నాయకులు వెలుగు చూడటం సహజంమని ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, గూడ ప్రభాకర్ రెడ్డి, గేజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, కార్యదర్శి ఎడ్ల అరవింద్ రెడ్డి, టీఎన్జీవోల సంఘం కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ఓంటేల రవీందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, మహిళా నాయకులు ఇరుమల్ల శారద, సునీత, రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి, పోలు కిషన్, నాగరాజు, కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి, కామ సతీష్ పటేల్, లవ కుమార్, వెలిచాలా శ్రీనివాసరావు, కరుణాకర్, అజ్గార్ అలీ, శంకర్, జగన్ గౌడ్, కమలాకర్, శంషుద్దీన్, నారాయణ, పాల్గొన్నారు.

### విలాసాగర్ సర్పంచ్
## బరిలో గరిగంటి శ్రీధర్

**ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి**

**గ్రామాన్ని అభివృద్ధి చేస్తా**

**ప్రచారంలో దూసుకుపోతున్న శ్రీధర్**



**జమ్మికుంట, డిసెంబర్ 9 (నినా దం) :** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ వార్డు సభ్యులు బీసీ నేత గరిగంటి శ్రీధర్ బరిలో ఉన్నారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం శ్రీధర్ మాట్లాడుతూ, విలాసాగర్ గ్రామం జనరల్ సీటుగా కేటాయించడం జరిగిందని బీసీ బిడ్డగా ప్రజల ఆశీర్వాదంతో బరిలో ఉన్నానని అందరి మద్దతుతో సర్పంచ్గా గెలిపించి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ఇచ్చిన మాట తప్పకుండా గ్రామ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని శ్రీధర్ తెలిపారు. ప్రజల ఆశీస్సులతోనే బరిలో ఉన్నానని అన్ని వర్గాల ఆశీస్సులు గ్రామ పెద్దల దీవెనలతో పోటీలో ఉంటున్నానని ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన గ్రామస్తులను కోరుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా నిరంతరం అందుబాటులో ఉండి వారికి సేవ చేస్తానని జిల్లాలోని ఉత్తమ గ్రామ పంచాయతీగా విలాసాగర్ గ్రామాన్ని నిలుపుతానని శ్రీధర్ గ్రామస్తులకు హామీ ఇస్తున్నారు. నిష్పక్షపాతంగా పార్టీలకు అతీతంగా సేవ చేస్తానని ప్రతి ఇంటికి పెద్ద కొడుకుల సేవలు అందిస్తానని అన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి ఐదు సంవత్సరాలు నాయకుడిగా కాకుండా మీ సేవకుడిగా పని చేస్తానని ప్రజల మద్దతు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయం
**-మూడు మండలాలలో ఫ్లాగ్ మార్చ్**




**జమ్మికుంట, డిసెంబర్ 9 (నినాదం):** వీణ వంక మండల పరిధిలోని చల్లూర్, రెడ్డిపల్లి, గ్రామాలతో పాటు జమ్మికుంట మండలంలోని కోరపల్లి ఇల్లందకుంట మండల కేంద్రాలలో హుజురాబాద్ ఏసీపీ వాసంశెట్టి మాధవి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించబడింది. ఎన్నికల నేపథ్యంలో ప్రజల్లో నమ్మకం పెంపొందించడంతో పాటు, శాంతి భద్రతలను కాపాడడానికి, చట్ట వ్యతిరేక చర్యలను అరికట్టడానికి ఫ్లాగ్ మార్చ్ ఉపయోగపడుతుందని ఏసీ పి మాధవి అన్నారు. గ్రామాల్లో పోలీసుల రూట్ డామినేషన్, బల ప్రదర్శన ద్వారా ప్రజల్లో భద్రతా భావనను కలిగించడం, అసాంఘిక కార్యక్రమాలకు హెచ్చరిక పంపడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని అన్నారు.ఎన్నికల సమయంలో ఏవైనా అనుచిత చర్యలు, బెదిరింపులు, చట్ట ఉల్లంఘనలు గమనించిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట సిఐలు రామకృష్ణగౌడ్ ,లక్ష్మీనారాయణ వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, శంకరపట్నం ఎస్ఐ శేఖర్ రెడ్డి లతోపాటు ఇల్లంతకుంట హుజురాబాద్ జమ్మికుంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### జనవాసాల మధ్య
## మద్యం దుకాణం ఎత్తివేయాలని రాస్తారోకో

**అధికారులు స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తాం**


**పోలీసుల హామీతో ధర్నా విరమణ**





**జమ్మికుంట, డిసెంబర్ 9 (నినాదం):** జమ్మికుంట పట్టణంలోని వీణవంక రోడ్డులో జనావాసాలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ పలు పార్టీలకు చెందిన నాయకులు మహిళలు రోడ్డుపై బైఠాయించి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ విద్యాసంస్థలు, ప్రభుత్వ వైద్యశాల, దేవాలయాలతో పాటు కుటుంబాలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికే ఈ విషయం గురించి జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి వైన్ షాపును ఎత్తివేయాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని జనవాసాల మధ్య బ్రాండ్ షాపు ఏర్పాటు చేయడం వల్ల స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఒకవైపు ప్రభుత్వ పాఠశాల మరోవైపు ప్రభుత్వ ఆసుపత్రి మరోవైపు ఆలయాలు ఉన్నాయని ఇలాంటి స్థలంలో బ్రాండ్ షాపుకు అనుమతి ఇవ్వడం సరైన పద్ధతి కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఆదాయం మీద ఉన్న శ్రద్ధ ప్రజలపై లేదని విద్యార్థులు స్కూలుకు వెళ్లే సమయంలో రోడ్లపై మందుబాబులు మూత్ర విసర్జన చేస్తున్నారని ఎలాంటి సదుపాయాలు లేకుండా అనుమతులు ఇవ్వడం విచిత్రంగా ఉందని వారు అన్నారు. ప్రశాంతంగా ఉన్న ఈ ఏరియాలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడంతో ఇక్కడ పరిస్థితులు గందరగోళంగా మారాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వైన్ షాప్ లో తరలించాలని వారు డిమాండ్ చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఆందోళన చేస్తున్న మహిళలకు యువకులకు వివిధ సంఘాల నాయకులకు ఉన్నత అధికారులతో మాట్లాడి మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో వారు నిరసన విరమించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ ప్రజా శివసేన సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు బోళ్ల స్వామి ఏబీవీపీ నాయకులు సాయి మహిళా నాయకులు విజయ శ్రావణి మౌనిక స్వర్ణ రాధిక స్రవంతి లాస్య శ్రావణి పాల్గొన్నారు.

### స్మార్ట్‌గా ప్రచారం..
## హోరెత్తుతున్న సోషల్ మీడియా




**వెల్గటూర్,డిసెంబర్09(నినాదం న్యూస్):** ఉమ్మడి వెల్గటూర్ మండలంలో మూడవ విడత స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా మంగళవారం రోజున ఉపసంహరణలు పూర్తయ్యాక అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు.గుర్తులు కేటాయించడంతో అభ్యర్థులు,వారి అనుచర గణం వారి వారి గుర్తులతో సోషల్ మీడియాలో విలేజ్ గ్రూప్‌లలో విస్తృతంగా ప్రచారం చేపట్టారు.గతంలో కంటే ప్రస్తుత పరిస్థితుల్లో మొబైల్ ఫోన్ల వాడకం ప్రజల్లో విపరీతంగా పెరిగింది.దీన్ని దృష్టిలో ఉంచుకుని అభ్యర్థులు కూడా వారి ప్రచారాన్ని కొంత పుంతలు తొక్కిస్తూ.. డిజిటల్ ప్రచారానికి తెర లేపారు.డిజిటల్ మీడియా పుణ్యమా అని అభ్యర్థులకు పైసా ఖర్చు లేకుండా వారి ప్రచారం ప్రజల్లోకి చేరుతోంది. చిన్నా పెద్దా తేడా లేకుండా ఇప్పుడు ఎవరి చేతిలో చూసినా మొబైల్ ఫోన్లే దర్శనమిస్తున్నాయి.ఫేస్ బుక్, ఇన్స్టా గ్రామ్, యూ ట్యూబ్,ట్విట్టర్.. ఇలా పలు రకాల సామాజిక మాధ్యమాల్లో అభ్యర్థుల ఫోటోలతో,గుర్తులతో సోషల్ మీడియాను షేక్ చేస్తున్నారు.డిజిటల్ ప్రచారానికి ఎలాంటి అనుమతులు అవసరం లేకపోవడంతో అభ్యర్థుల ప్రచారం హోరెత్తుతోంది.

## మైనారిటీ చైర్మన్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 9(నినాదం):** ఏఐసీసీ చైర్ పర్సన్ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని తీగల వంతెన కింది వద్ద ఉన్న షేర్ ఆలీ దర్గాలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది షేర్ ఆలీ బాబకు పూల చాదర్ సమర్పించి ప్రార్థన చేసి స్వీట్స్ పంచడం జరిగింది. ఈ సందర్భంగా తాజోద్దీన్ మాట్లాడుతూ, సోనియా గాంధీ ఆరోగ్యంగా ఉండాలని వారిభర్త రాజీవ్ గాంధీ టెర్రరిస్టు ల చేతిలో బలి అయిన అధైర్య పడకుం దేశం కోసం పోరాడుతూ, నిస్వార్థంతో తన కుమారుడు రాహుల్ గాంధీ కి ప్రధాని మంత్రి ఇచ్చే అవకాశం ఉన్న సీనియర్ కాంగ్రెస్ నేత సిక్కు వర్గానికి చెందిన మైనారిటీ వర్గానికి చెందిన మన్మోహన్ సింగ్ కు రెండు సార్లు అవకాశం ఇచ్చిన ఘనత సోనియా గాంధీ అని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, లయీక్ ఖాద్రీ, మొహమ్మద్ కలిమొద్దీన్, ఎండీ చాంద్ షెబాన, హనీఫ్ ఖాజా ఖాన్, బషీర్, అబ్దుల్ హనీఫ్, సయ్యద్ కరీం, అజీం సలీం, ఫిరోజ్ మెరాజ్, విక్టర్, అజ్మత్, గౌస్ భాయ్, ఇమ్రాన్, ఖాజా పాషా, విఖర్ ఖలీల్, ఆసిఫ్, సాబేర్ పాషా, సర్దార్, ఎండీ సలీం, దర్గా ప్రెసిడెంటు ఎండీ వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలి
**-బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్**



**కరీంనగర్, డిసెంబర్ 9(నినాదం):** బీసీ హక్కుల సాధన కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ పిలుపునిచ్చారు.డిసెంబర్ 10,11,12 తేదీల్లో జంతర్ మంతర్ వద్ద జరిగే ధర్నా, కార్యక్రమం లో బీసీల 42 శాతం రిజర్వేషన్లు, హక్కులు కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని ప్రధానమైన డిమాండ్ తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య నేతృత్వంలో బీసీలంతా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లా నుంచి బీసీ సంఘం నాయకులు ఢిల్లీకి తరలి వెళ్లారు. సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీలకు చట్టసభల్లో, విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించినప్పుడే బీసీల బతుకులు మారుతాయి అన్నారు. కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అలాగే తెలంగాణలో 42 శాతం బీసీ బిల్లును ఈ పార్లమెంట్ శీతాకాల సమావేశాలలో చర్చకు తీసుకురావాలని అందుకు కాంగ్రెస్ ఎంపీలు బిల్లుపై ఒత్తిడి తీసుకువచ్చి బీసీ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చి రాజ్యాంగ సవరణ ద్వారా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.

## అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, డిసెంబర్ 9(నినాదం):** త్యాగానికి నిర్వచనం. కార్యకర్తలకు ధైర్యం కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ వారు తెలంగాణ ప్రదాతగా తెలంగాణ ప్రజల హృద యాలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కవ్వం పల్లి సత్యనారాయణ , మానకొండూరు శాసన సభ్యులు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి కరీంనగ ర్లోని తెలంగాణ చౌక్ వద్ద సోనియాగాంధీ జన్మదినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటు వంటి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ, 60 ఏళ్ల తెలం గాణ ప్రజల కలను సాకా రం చేసినటువంటి మహానేత సోనియాగాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తున్నదని కార్యకర్తల్లో విశ్వాసం నింపుతూ పార్టీకి పునర్ వైభవం తెచ్చేలా వారు కృషి చేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమ నిర్వాహకులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను గొప్పగా కాంగ్రెస్ కార్యకర్తలు నిర్వహిస్తున్నారని తెలంగాణ ప్రదాతగా సోనియా గాంధీ తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిలో నిలిచిపోతారని తెలిపారు. సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీకి ఎనలేని కృషి చేస్తున్నదని, వాటికి పునర్ వైభవం తెచ్చే దిశగా కార్యకర్తల్లో ఆత్మ స్థైర్యాన్ని నింపుతూ ఆదర్శంగా నిలుస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు.

### చలి తీవ్రతతో
## గుండె పోటు ప్రమాదం ఎక్కువ

**అవగాహన సదస్సులో మెడికవర్ వైద్యులు**



**కరీంనగర్, డిసెంబర్ 9(నినాదం):** చలి తీవ్రతతో నరాలు కుంచించుకపోయి గుండెపై ఒత్తిడి పెరగడం కారణంగా గుండె పోటు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని మెడికవర్ వైద్యులు తెలిపారు. మంగళవారం మెడికవర్ ఆసుపత్రిలో సీజన్‌లో వచ్చే గుండె జబ్బులు, మధుమేహ వ్యాధిగ్రస్తులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ, మిగతా సీజన్‌ల కంటే చలికాలంలో నీళ్లు తక్కువగా తాగడం వల్ల రక్తం చిక్కబడడం, ఆస్తమా, స్మోకింగ్‌తో ఊపిరితిత్తుల దారులు మూసుకుపోయి గుండెపై ఒత్తిడి పెరుగుతుందన్నారు. అదే విధంగా రక్తం చిక్కబడడం, రక్తసరఫరాలో ఇబ్బందుల వల్ల గుండెకు ఆక్సిజన్ అందక గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ప్రమాదముందన్నారు. గుండె వ్యాధిగ్రస్తులు ప్రమాదకర చలిలో బయటకు వెళ్లకూడదని సూచించారు. ఈ సీజన్‌లో షుగర్ పేషెంట్లు పొల్యూషన్ తీవ్రత కారణంగా ఊపిరితిత్తుల వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా షుగర్, కిడ్నీ, బీపీ, కేన్సర్, టీబీ వ్యాధితో బాధపడే వారు పొల్యూషన్‌కు దూరంగా ఉంటూ తగినంత నీరు తాగుతూ, వ్యాయామం చేస్తూ వైద్యుల సూచనలు పాటించాలని సూచించారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన కార్యక్రమంలో కార్డియాలజిస్టులు డాక్టర్ వాసుదేవరెడ్డి, డాక్టర్ అనీష్ పబ్బ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, క్రిటికల్‌కేర్ నిపుణులు డాక్టర్ ఉపేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ డాక్టర్ ప్రియాంక, మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, ఆపరేషన్ మేనేజర్ సాయిచరణ్, హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం

**కలెక్టర్ పమేలా సత్పతి**




**కరీంనగర్, డిసెం బర్ 9(నినాదం):** అవినీతి రహిత సమాజం మనందరి లక్ష్యమని జిల్లా కలె క్టర్ పమేలా సత్పతి అ న్నారు. అంతర్జా తీయ అవినీతి నిరో ధక దినోత్సవం పుర స్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన పోస్టర్ ఆవిష్కరణ, ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు.అవినీతి వ్యతిరేక దినోత్సవ పోస్టర్లు ఆవిష్కరిం చారు. అవినీతిని నిరోధిస్తామని అధికారులు, ఉద్యోగులు కలెక్టర్ తో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని అన్నారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది తమ కర్తవ్యాన్ని బాధ్యతాయుతంగా నిర్వ హించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏసీబీ డి.ఎస్.పి విజయ్ కుమార్, ఇన్స్ స్పెక్టర్ కృష్ణ కుమార్, ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, డిసెంబర్ 9 (నినాదం) :** ఏఐసిసి అధ్యక్షురాలు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు జమ్మి కుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళా పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ జిల్లా నాయకులు సాయిని రవి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గుర్తించి తెలంగాణ రాష్ట్రా న్ని ఇచ్చిన గొప్ప నాయకురాలు సోనియాగాంధీ అని వారు ఈ సందర్భంగా కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంతో మంది అమరుల య్యారని వారి ప్రాణ త్యాగాలను గుర్తించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందని తెలిపారు. దేశ ప్రధాని అయ్యే అవకాశం ఉన్నప్పటికీ ఆ పదవిని తీసుకోకుండా కేవలం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆమె సేవ చేయ డం దేశానికే గర్వకారణం అన్నారు.

# గ్రామాభివృద్ధిలో ముందుంటా..

### మహాదేవపూర్ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కేదారి గీత



**మహదేవపూర్ డిసెంబర్ 9, (నినాదం):** గ్రామ అభివృద్ధిలో ముందుండి పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ప్రజా సమస్యల లో పాలుపంచుకొని ప్రజా సమస్యలు తీరుస్తానని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మేజర్ గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కేదారి గీత అన్నారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మహదేవపూర్ ప్రజలు ఆదరించి ఓటు వేసి గెలిపిస్తే తాను మండల ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మహాదేవపూర్ లో శానిటేషన్ నిర్వహణలోపం లేకుండా చేస్తానని ఆమె అన్నారు.

**రైతుల సమస్యలు పరిష్కరిస్తా..**

మహాదేవపూర్ రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులోని కెనాల్ పనులను అడ్డుకొని రైతాంగానికి అండగా నిలుస్తానని ఆమె తెలిపారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టులో మహాదేవపూర్ కు సంబంధించిన రైతాంగం వాణిజ్య పంటలు సాగు చేసుకోకుండా విలువైన భూములలో కెనాల్ నిర్వహిస్తున్నారని రైతాంగం ఆవేదాన్ని తీర్చడానికి తాను రైతుల పక్షాన నిలబడి పోరాడుతానని ఆమె వివరించారు. అలాగే మహాదేవపూర్ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న కోతుల సమస్యను నివారించడానికి తాను గెలిచిన నెలరోజులు లోపల కోతుల బెడద నుండి మహాదేవపూర్ ప్రజలను కాపాడుతానని హామీ ఇచ్చారు. మహాదేవపూర్ ప్రజలు తనకు ఓటు వేసి గెలిపిస్తే ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# నల్లబెల్లి జడ్పీహెచ్ఎస్‌లో ఎన్నికల సిబ్బందికి శిక్షణ



**నల్లబెల్లి, డిసెంబర్ 9 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో రాబోయే ఎన్నికలను పారదర్శకంగా,అచ్చుతప్పులేకుండా నిర్వహించేందుకు రిటర్నింగ్ ఆఫీసర్లు, ప్రెసైడింగ్ ఆఫీసర్ల కోసం మంగళవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల నిర్వహణలో అనుసరించాల్సిన మార్గదర్శకాలు, విధానాలు, బాధ్యతలపై అధికారులు పాల్గొన్న సిబ్బందికి వివరంగా అవగాహన కల్పించారు. తహసీల్దార్ ముప్పు కృష్ణ మాట్లాడుతూ,శిక్షణలో భాగంగా ఈవీఎం, వి వి పి ఏ టీ ,వినియోగం, పోలింగ్ డే విధులు, ఓటర్ల గుర్తింపు ప్రక్రియ, ఫార్ముల వినియోగం, సీలింగ్ విధానం, సమస్యల నివారణ చర్యలు వంటి అంశాలను ప్రాక్టికల్ డెమోతో వివరించినట్టు తెలిపారు. పోలింగ్ సమయంలో ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎలా ఎదుర్కోవాలో దశలవారీగా సూచనలు ఇచ్చారు.మండల ఎంపీడీవో శుభనివాస్ పాల్గొన్న సిబ్బంది సందేహాలను అడగగా, అధికారులు వాటికి తగిన సమాధానాలు అందించారు. ఎన్నికల బాధ్యతలు అత్యంత కీలకమని, ప్రతిఒక్కరూ నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# ఏకగ్రీవమైన సర్పంచ్



**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 09(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం నేతావత్ పరకాలజా తండా గ్రామ సర్పంచ్ గా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బానోత్ కొండయ్య ను తండావాసులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఎన్నికల్లో ఖర్చు చేసే నిధులను గ్రామ అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరుగుతుందని తెలిపారు.ఏకగ్రీవంగా సర్పంచ్ ఎన్నిక కాబడిన తర్వాత డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ బానోత్ కొండయ్య ను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రఘువీర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు శ్రీపాల్ రెడ్డి,తండా నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమందడి చెరువుకు ఎత్తిపోతల ద్వారా నీరందిస్తా..

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం):** పెద్దమందడి చెరువుకు శంకర సముద్రం (కానాయపల్లి) ఎత్తిపోతల ద్వారా నీటిని అందించి తీరుతామని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం జగత్ పల్లి, మనిగిల్ల, పెద్దమందడి, అల్వాల, మోజర్ల తదితర గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు సుఖేందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, స్వాతి, రాజవర్ధన్ రెడ్డిల తరుపున విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పెద్దమందడి రైతాంగాన్ని ఆదుకోవాలని బుద్దారం బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగు నీరు అందించామని, కానీ నీటి సరఫరా సకాలంలో అందడం లేదని, యాసంగి వచ్చేవరకు చెరువు ఎండిపోతుందని అన్నారు. నిపుణుల ద్వారా అంచనా వేయించి శంకర సముద్రం నుండి ఎత్తిపోతల పథకం రూపొందించి రైతుల కష్టాలు తీర్చాలని భావించామని, అంతలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడం వల్ల సాధ్యం కాలేదని చెప్పారు. అయినా పెద్దమందడి సర్పంచిగా స్వాతిని గెలిపిస్తే ఎత్తి పోతల పథకం సాధిస్తానని, రైతాంగ వెతలు తీరుస్తానని స్పష్టం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం మాయమాటలు చెబుతున్నారని, వారి మాటలు నమ్మవద్దని, మాకు ఓటు వేయకపోతే అభివృద్ధి ఆగిపోతుందని బెదిరిస్తున్నారని, రెండేండ్లు ఏమి పీకలేనివారు ఇప్పుడు ఏమి అభివృద్ధి చేస్తారని నిలదీయాలని కోరారు.

గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధుల ద్వారా అభివృద్ధి జరుగుతుందని, రేవంత్ రెడ్డి వల్ల ఏమి కాదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, ఆరు గ్యారంటీలు ఇచ్చి అమలు చేయకుండా ప్రజలకు శూన్యహస్తం చూపిందని ఎద్దేవా చేశారు.రైతులకు రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిందని, బోనస్ నేటికి రూ.1154 కోట్లు రైతులకు బకాయి పడ్డదని, రైతు రుణ మాఫీకి





దిక్కులేదని ఘాటుగా విమర్శించారు.కెసిఆర్ 46 వేల చెరువులు దురాస్తు చేశారని, 10వేల కోట్లు కరెంటుకు కేటాయించి వ్యవసాయాన్ని పండుగలా చేసి రూ.50లక్షల కోట్ల సంపద సృష్టించారని కొనియాడారు.రేవంత్ రెడ్డి వచ్చిన రెండేండ్లలో రూ.2లక్షల 60వేల కోట్లు అప్పు చేసి ఏమి ఎలగబెట్టారని దుయ్యబట్టారు.ఇక్కడి నాయకులు సొంత మండలం అని చెప్పి 10ఏండ్లలో చేయని అభివృద్ధి 2ఏండ్లలో చేస్తామని ఒక్క తట్టమట్టి కూడా తీయలేదని, అడ్డం పొడుగు మాట్లాడడం తప్పా చేసింది ఏమి లేదని హేళన చేశారు. నియోజకవర్గంలో జిల్లా కలెక్టరేట్ తేవడం ద్వారా పరిపాలన సౌలభ్యం జరిగిందని, మాత శిశు సంరక్షణ కేంద్రం ద్వారా వేలాది మంది పురుడుపోసుకొని రూపాయి ఖర్చు లేకుండా కెసిఆర్ కిట్టుతో సంతోషంగా ఇంటికి వెళ్ళేవారని, నేడు వసతులు లేక ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి నిలువు దోపిడికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ నిర్వీర్యం చేసిందని, గ్రామాలలో పచ్చదనం..పరిశుభ్రత కోసం కొత్తగా కార్మికులను నియమించి కొత్త ట్రాక్టర్, ట్రాలీ ఏర్పాటు చేసి చెత్త సేకరించి పరిశుభ్రంగా ఉంచామని చెప్పారు. పచ్చదనం కోసం మొక్కలు నాటి పార్కులు ఏర్పాటు చేశామని, వైకుంఠ ధామాలు ఏర్పాటు చేశామని, పల్లెల్లో ప్రశాంత వాతావరణం నెలకొన్నదని ఆయన అన్నారు. కార్మికులకు జీతాలు లేక, ట్రాక్టరుకు డీజిల్ పోసే దిక్కు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంలో లేదని ఘాటుగా విమర్శించారు. హామీలు అమలు చేయాలని గల్లా పట్టి నిలదీయండని పేర్కొన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను మహిళకు రూ.2500, ఆసరా పింఛన్లు రూ.4000, తులం బంగారం, గ్యాస్ సబ్సిడీ, రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు రైతు భరోసా, ధాన్యానికి బోనస్, విద్యార్థినులకు స్కూటీలు, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, కెసిఆర్ కిట్టు, కంటి వెలుగు పథకాలు ఏమైనాయని నిలదీయాలని పిలుపునిచ్చారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమని, కెసిఆర్ సుపరిపాలన, గ్రామాల అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, జగదీశ్వర్ రెడ్డి, పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి, స్టార్ రహీమ్, గులాం ఖాదర్ ఖాన్, ఇమ్రాన్, అరిఫ్, మంద రాము, అనిపాటి రాము, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ బాధ్యతాయుతమైన ప్రక్రియ

### మొదటి విడత ఎన్నికల సామాగ్రిని పరిశీలించిన కలెక్టర్ ఈలా త్రిపాఠి

**నల్లగొండ ప్రతినిధి డిసెంబర్ 9(నినాదం):** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోస్టల్ బ్యాలెట్, ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. మంగళవారం నల్గొండ మండల పరిషత్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ సామాగ్రి పంపిణీకి అవసరమయ్యే ఏర్పాట్లను నల్లగొండ మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అత్యంత బాధ్యతాయుతమైన ప్రక్రియ అని, ఈ ప్రక్రియలో పాల్గొనే ప్రతి ఉద్యోగి నిబంధనలను ఖచ్చితంగా పాటించాలన్నారు.ఎన్నికల సామాగ్రిని ఉద్యోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా బ్యాలెట్ పంపిణీ, స్వీకరణ జరగాలన్నారు. ప్రతి బండిల్‌పై సీల్, సంతకాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.ఎన్నికల సామగ్రి పంపిణీ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు ఎన్నికల సామాగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను పరిశీలించారు. సామగ్రి పంపిణీ సమయంలో ప్రతి పోలింగ్ బృందానికి అవసరమైన సామాగ్రి సమయానికి అందించేందుకు



ప్రత్యేక డెస్కులు ఏర్పాటు చేయాలన్నారు. బృందాలు వచ్చిన క్రమానుసారం రిజిస్ట్రేషన్ నుంచి మెటీరియల్ పంపిణీ వరకూ మార్గదర్శకాలు పాటించాలన్నారు.ఎక్కడ ఆలసత్వం, అయోమయం తలెత్తకుండా తగిన సూచిక బోర్డులు, సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భద్రత, సీసీ కెమెరా పర్యవేక్షణ, పోలింగ్ సిబ్బందికి త్రాగునీరు, విశ్రాంతి గదులు, వైద్య అత్యవసర సదుపాయాల లభ్యతపై అడిగి తెలుసుకున్నారు. జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జడ్పీ సీఈఓ శ్రీనివాసరావు, ఆర్డీవో అశోక్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, తహసిల్దార్. పరశు రాం, ఎంపీడీవో యాకూబ్ నాయక్ లు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఎన్నికల విధులు జాగ్రత్తగా నిర్వహించాలి

### జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ఫణీంద్ర రెడ్డి



**మహదేవపూర్ డిసెంబర్ 9, (నినాదం):** అధికారులు ఎన్నికల విధులు జాగ్రత్త నిర్వహించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎన్నికల అబ్జర్వర్ ఫణీంద్ర రెడ్డి అన్నారు. మంగళవారం మహదేవపూర్ మండలంలోని ఎన్నికల సందర్భంగా కాళేశ్వరం వద్ద ఏర్పాటుచేసిన అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద గణాంక పర్యవేక్షణ టీమ్స్ కేంద్రాన్ని సందర్శించారు. టీం బృందం సభ్యులతో మాట్లాడుతూ మహారాష్ట్ర నుంచి తెలంగాణలోకి వచ్చే ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని వాహనాలలో ప్రభుత్వం నిర్దేశించిన మొత్తం కంటే ఎక్కువ మొత్తంలో డబ్బులు కలిగి ఉంటే సరియైన సాక్షాలు లేకుండా డబ్బులు ఉన్నాచో ఎన్నికల కమిషన్ నిబంధన మేరకు సీజ్ చేయాలని ఆదేశించారు. మెట్ పల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రంలో ఉన్న వసతులు పరిశీలించి అన్ని వసతులు తప్పకుండా ఉండాలని సూచించారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం, శుభానంద దేవి ఆలయంలో అర్చన చేశారు. హేయ్ రఘు ఆలయ అర్చకులు మహదాశిర్వాదాన్ని అందజేసి స్వామివారి పట్టు వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించండి

### మాజీ ఎమ్మెల్యే విజయసింహ రెడ్డి

**మిర్యాలగూడ డిసెంబర్ 9(నినాదం):** బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి కోరారు. మంగళవారం మిర్యాలగూడ మండలంలోని ఉట్లపల్లి, యాద్గార్పల్లి తక్కెళ్ళపాడు, తడక మల్ల సర్పంచ్ అభ్యర్థులు చింత రెడ్డి రవీందర్ రెడ్డి, కొనకంచి చంద్రశేఖర్ రావు, గాదె రాజేశ్వరి. గాదె నాగయ్య, గ్రామాలలో విస్తృత పర్యటన చేశారు. మాట్లాడుతూ గడపగడపకు తిరిగి గతంలో కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను వివరించారు. తర్వాత వారి వెంట జిల్లా రైతు సంఘం మాజీ అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వింజం శ్రీధర్, మాజీవైస్ ఎంపిపి అమరావతి సైదులు. మాజీ ఎంపిటిసి వెంకన్న కలమ్మ,



మాజీ సర్పంచులు చౌగాను బిక్షం గౌడ్, నాగు హుస్సేన్, నాయకులు వెంకటేశ్వర్లు, రామయ్య శంకర్రావు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ బరిలో విద్యావంతుడైన యువకుడు

### ఒక్కసారి అవకాశం ఇస్తే పాలారం గ్రామ ప్రజలకు సేవ చేస్తా...

### కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా నరేష్ గౌడ్ విస్తృత ప్రచారం

**కోదాడ/అనంతగిరి(నినాదం):** విద్యావంతునిగా గ్రామానికి సేవ చేయాలని ఉద్దేశంతో రాజకీయం వైపు అడుగులు వేసానని, ప్రజలు ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇస్తే ఐదు ఏళ్ళు అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అనంతగిరి మండలం పాలవరం సర్పంచ్ అభ్యర్థి మట్టపల్లి నరేష్ గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం తనకు కేటాయించిన కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నాకు అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డికి గ్రామ కాంగ్రెస్ నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు... ఎన్నారై రవి ఆధ్వర్యంలో తప్పనిసరిగా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.. ఈ మేరకు ఆయన సర్పంచ్ గా గెలిచిన వెంటనే అమలు చేసేటటువంటి మేనిఫెస్టోను విడుదల చేసి ప్రతి ఇంటికి



ప్రచారానికి వెళ్లిన సందర్భంలో వారికి మేనిఫెస్టో గురించి వివరిస్తున్నారు..పాలవరం గ్రామాల గెలిచిన నాటినుండి ఆడపిల్లలు జన్మనిచ్చిన ప్రతి తల్లికి డెలివరీ అయిన తర్వాత ఆ కుటుంబానికి 5000 రూపాయలు, ప్రతి ఆడపిల్ల పెండ్లికి 5000 రూపాయల నగదు ,పెన్షన్ రాని వారికి కూడా కోదాడ ఎమ్మెల్యే తో మాట్లాడి తక్షణమే పెన్షన్ వచ్చే విధంగా చర్యలు, గ్రామ ఎస్సీ కాలనీ శిథిలావస్థలో ఇండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కొత్త ఇండ్లు మంజూరు చేయడానికి కృషి, గ్రామ మెయిన్ రోడ్డు డ్రైనేజీ సమస్యను ఎమ్మెల్యే నిధుల నుండి ఇప్పించి తక్షణమే డ్రైనేజీని నిర్మాణం, పాలవరం, రంగయ్య గూడెం గ్రామంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఎమ్మెల్యే పద్మావతి దృష్టికి తీసుకెళ్లి తక్షణమే ఇండ్లు మంజూరు చేయించడం, వీధి దీపాలు వెలగకుంటే వెంటనే ఒక గంటలో మరమ్మతులు చేయడం పాలవరం రంగయ్య గూడెం గ్రామంలో దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే తక్షణ సహాయం క్రింద దహన సంస్కారంకు 5000 రూపాయల సహాయం , రవి ఎన్నారై ఫండ్స్ తో ప్రతి సంవత్సరం గ్రామంలో ప్రతిష్టించే వినాయక కనకదుర్గ విగ్రహాలు అందించడం,. పాలవరం రంగాయి గూడెం గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాల జనవరి 26, ఆగస్టు 15న ప్రతి ఏటా ఆటలపోటీలకు బహుమతులు అందించడం,. గ్రామ యువతకు స్పోర్ట్స్ కిట్స్ ఇవ్వడం, పాలవరం రంగయ్య గూడెం గ్రామంలో ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ తో పాటు ఎన్ఆర్ఐ ఫండ్స్ నుండి అందరికీ ఒక నెల వెయ్యి రూపాయలు అందించడం, రంగయ్య గూడెం గ్రామంలో ప్రత్యేక రేషన్ షాపు ఏర్పాటుచేసి స్థానికంగానే పెన్షన్ అందజేస్తాం.. మెయిన్ రోడ్డు పై ఉన్న వీధి స్తంభాలకు పెద్దపెద్ద ఎల్డి లైట్లు అమర్చడం ,. ప్రతి ఒక్క వీధిలో ప్రజలు కూర్చోవడానికి బల్లాలు ఏర్పాటు, ప్రతినెల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ, 16, ప్రతి ఏటా విద్యార్థులకు 9,10 తరగతి విద్యార్థులు చేయుత క్రింద మొదటి బహుమతిగా 3016, రెండో బహుమతిగా 2016,. అందించినట్లుగా తెలిపారు.

## మిత్రపక్షాలు బలపరిచిన

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలి

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి

**మిర్యాలగూడ డిసెంబర్ 9(నినాదం):** మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మిర్యాలగూడ పట్టణ పార్టీ అధ్యక్షులు గాయం ఉపేందర్ రెడ్డి కోరారు మంగళవారం మిర్యాలగూడ మండలం కాల్వపల్లి గ్రామంలో మిత్ర పక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని జంగిలి శివలీల గారిని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచార నిర్వహించిన .ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలో నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,శాసనమండలి సభ్యులు కేతావత శంకర్ నాయక్ ఆధ్వర్యంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరిగెడుదని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కాంగ్రెస్ జంగిలి శివలలీల గారి కత్తెర గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి గారు, మిర్యాలగూడ బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, మునిసిపల్ వార్డు కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, జంగిలి లింగయ్య దామ సైదులు, వీరేపల్లి రామకృష్ణారావు జంగిలి లింగయయాదవ్ తదితరులు ఉన్నారు.

# అవినీతి నిర్మూళనలో యువత పాత్ర కీలకం

### ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** అవినీతి నిర్మూలనతో యువత పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లాలో అవినీతి వ్యతిరేక వారోత్సవాల సందర్భంగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి అవినీతి నిర్మూలిద్దాం – దేశాని అభివృద్ధి చేద్దాం అనే నినాదంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కాలేజ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు చేపట్టిన ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. అవినీతి వ్యతిరేక ర్యాలీలో విద్యార్థులతో కలిసి ర్యాలీలో ఎస్పీ పాల్గొనన్నారు. విద్యార్థుల్లో అవినీతి పట్ల అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక లెక్చర్లు, అవగాహన సమావేశాలు, పోస్టర్ ప్రదర్శనలు ఏర్పాటు చేసి, అవినీతి ప్రభావం, పారదర్శకత అవసరం, చట్టపరమైన అంశాలపై వివరించారు. అవినీతి నిర్మూలనలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అవినీతి కనిపించిన




సందర్భాల్లో ధైర్యంగా సమాచారం అందించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. అవినీతి సంబంధిత ఫిర్యాదులు లేదా సమాచారాన్ని వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు తెలియజేయాలని ఎస్పీ గారు సూచించారు. పారదర్శక పరిపాలన మరియు అవినీతి నిర్మూలన కోసం పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నారని తెలిపారు.

# గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతా..

### లక్ష్మ తండా కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోత్ కర్ణనాయక్

**డోర్నకల్/మరిపెడ డిసెంబర్ 09(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లక్ష్మ తండ గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బానోత్ కర్ణ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో లక్ష్మ తండా గ్రామ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, పది ఇందిరమ్మ ఇండ్లను,గ్రామంలో త్రాగునీటి సమస్య కోసం 80 వేల రూపాయలు



ఖర్చు చేసి బోర్లను మరమత్తు చేశారన్నారు. ఎలాంటి పదవులు లేనప్పుడే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడే సర్పంచిగా గెలిపించుకోవాలని గ్రామస్తులందరూ ఏకమై సర్పంచ్ అభ్యర్థిగా ఉన్న బానోత్ కర్ణ నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. సర్పంచ్‌గా గెలుపొందిన వెంటనే జామ్లా తండా,లక్ష్మ తండా లో ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందించడానికి మినరల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అభ్యర్థులు బానోత్ కైలా వెంకన్న, రమేష్, సంధ్య జగవేష్,శ్రీను, రంగమ్మ పంతులు,వీరన్న, భాగ్య మతి పాప, హుస్సేన్,నవీన్,వీరన్న,రెడ్డి, మల్హార్, కాలు,బావు సింగ్,కిషన్,హరి,పాప్ లాల్, లింగ,రంగా,పాప, మంగ్య,గోపా, జగన్నా,హరి, రౌత్య, వెంకన్న,నరేష్, మోహన్,రాంజీ, హనుమ, బజ్యా, లక్ష్మ,నాగేశ్, రంజిత్, అర్జున్,శ్రీను నాయక్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా...

### ఖానాపురం సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి కంటూ లాజర్

**కోదాడ/అనంతగిరి(నినాదం):** ఖానాపురం గ్రామపంచాయతీ ప్రజలందరూ నిత్యం అందు బాటులో ఉండి సేవలను అందిస్తానని తనను సర్పంచ్ గా పని చేసేందుకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తానని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి కంటూ లాజర్ తెలిపారు... ఈ మేరకు మంగళవారం



గ్రామంలో ఆయన ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. తన ఉంగరం గుర్తును చూయిస్తూ ఓటు వేయాలంటూ ప్రజలను అభ్యర్థించారు. అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో మౌలిక వసతుల విస్తరణ, తాగునీటి సమస్య పరిష్కారం, రహదారుల విస్తరణ వంటి అంశాలను పరిష్కరిస్తానన్నారు.గ్రామంలోని ప్రతి కుటుంబాన్ని చేరుకుని వారి సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలు చూపడమే నా ప్రాధాన్య లక్ష్యం అన్నారు. గ్రామంలో మెరుగైన మౌలిక వసతులు, మహిళల సాధికారత, యువత అభివృద్ధి వైపు పనిచేస్తా అని వెల్లడించారు. ప్రస్తుత ప్రభుత్వం గ్రామస్థులు యువతకు ప్రాధాన్యం ఇవ్వడం, మహిళా నాయకులకు అవకాశాలు కల్పించడం సంతోషకరమని చెబుతూ, ఎన్నికల్లో మంచి వాతావరణం నెలకొన్నట్లు పేర్కొన్నారు.

# చెన్నూరులో దీక్ష దివస్ వేడుకలు






## భారీ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

**చెన్నూర్, డిసెంబర్ 9 (నినాదం):** కేసీఆర్ దీక్ష ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వెలువడిన రోజు డిసెంబర్ 9, "విజయ్ దివస్ చారిత్రక నేపథ్యాన్ని స్మరించుకుంటూ చెన్నూరు పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బాల్క సుమన్ తెలంగాణ తల్లి విగ్రహం నుండి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ గా వెళ్లి గాంధీ అంబేద్కర్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి, పాలభిషేకం చేశారు.. అనంతరం గాంధీ చౌక్ లో బాల్క సుమన్ మాట్లాడుతూ చెన్నూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ నుంచి రాయి చెట్టు బస్టాప్ వరకు అభివృద్ధి పేరుతో అధికారులు చేపడుతున్న రోడ్ వెడల్పు కార్యక్రమంలో ఆప్రాంతంలోని వ్యాపారస్తులకు నష్టం జరిగితే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాల్క సుమన్ హెచ్చరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ా%.తన హయాంలో చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసానని ప్రజల వ్యాపారాస్తుల కోరిక మేరకు రోడ్ వెడల్పు నిల్పివేసి మంచి పాలనను అందించానని ప్రస్తుత ఎమ్మెల్యే రాష్ట్రమంత్రి అభివృద్ధి పేరుతో వ్యాపారస్తుల భవనాలను కూల్చే విధంగా అధికారులకు ఆదేశాలు జారిచేసి చోద్యం చూస్తున్నారని ఏద్దేవా చేశారువ్యాపారస్తుల భవనాల నుంచి ఒక్క ఇటుక ముట్టుకున్నా....బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.....

## సాయంత్రం 5 గంటలకు
# మొదటి విడత ప్రచార గడువు ముగింపు
### ఆరు మండలాల్లో నిషేధాజ్ఞలు అమలు
### మద్యం దుకాణాలు మూసివేత

**నిర్మల్ ప్రతినిధి, డిసెంబర్ 9.(నినాదం):** నిర్మల్ జిల్లాలో ఈనెల పదకొండవ తేదీన (గురువారం) జరగనున్న తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, ఎన్నికల ప్రచారంపై అధికారులు కీలక ఆదేశాలు జారీ చేశారు. తొలి విడత ఎన్నికలు జరిగే ఆరు మండలాలు అయిన దస్తురాబాద్, ఖానాపూర్, పెంబి, కడెం, లక్ష్మణచందా, మామడ పరిధిలో నేటి సాయంత్రం ఐదు గంటల (17:00 గం.లు) వరకు తప్పనిసరిగా అభ్యర్థులు తమ ప్రచారాన్ని ముగించాలని స్పష్టం చేశారు. గడువు ముగిసిన తర్వాత ఎవరైనా ప్రచారానికి అనుమతి ఉండదు. నిషేధాజ్ఞలు అమలు: ఎన్నికల సజావుగా నిర్వహణ కోసం ఇప్పటికే ఈ ఆరు మండలాల్లో నిషేధాజ్ఞలు ఈరోజు సాయంత్రం 5 గంటల నుండి (సెక్షన్ 163 BNSS) అమలులోకి వస్తాయి. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడం నిషేధం.మద్యం దుకాణాలు బంద్: ఈరోజు సాయంత్రం 5 గంటల నుంచి పోలింగ్ మరియు ఓట్ల లెక్కింపు ముగిసే వరకు ఈ ప్రాంతాలలో అన్ని మద్యం దుకాణాలను మూసివేయాలని అధికారులు ఆదేశించారు.కాగా మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు 11వ తేదీ, గురువారం ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుంది. పోలింగ్ ముగిసిన అనంతరం, అదే రోజు (డిసెంబర్ 11నాడు) సాయం త్రం ఓట్లను లెక్కించి, ఫలితాలు వెల్లడి జరుగుతుంది.

# పేద విద్యార్థినికి ఆర్థిక సాయం



**గోదావరిఖని, డిసెంబర్ 9 (నినాదం):** సిద్దిపేటలోని సురభి మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకున్న దళిత విద్యార్థిని సౌజన్యకు కాలేజీ ఫీజుల కోసం లక్ష 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, రామగుండం నియోజకవర్గానికి చెందిన వ్యాల్ల హరీష్ రెడ్డి, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా హరీష్ రావు విద్యార్థిని సౌజన్యకు శుభాకాంక్షలు తెలుపుతూ భవిష్యత్తులో ఏదైనా అవసరాలుంటే సిద్దిపేటలోని తన కార్యాలయాన్ని సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ డా. ఎర్రోళ్ల శ్రీనివాస్, సీనియర్ నాయకుడు అభిలాష్ రంగినేని పాల్గొన్నారు.

# రక్తదానం చేయండి ప్రాణ దాతలుగా నిలవాలి
### -బి 2 ఫౌండేషన్ అధ్యక్షుడు బెజ్జంకి నరేష్



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 9 (నినాదం):** ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం ప్రతి ఒక్కరు కనీస బాధ్యతగా భావించాలని బి2 ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బెజ్జంకి నరేష్ అన్నారు.పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలికి అత్యవసరం శస్త్ర చికిత్స నిమిత్తం రెండు యూనిట్ల రక్తం అవసరం కాగా బి2 ఫౌండేషన్ ఆద్వర్యంలో మంగళవారం రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ,సమయాభావం వల్ల రక్తదాతలు రక్తదానం చేయడానికి ముందుకు రావడంలేదని,దీనివలన అత్యవసర సమయంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.రక్తదాతల ఆలోచన విధానం వలన రోగులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, కొంతసమయాన్ని కేటాయించి మరీ రక్తదానం చేయాలని యువతను కోరారు.కాగా 41వసారి రక్తదానం చేసి నరేష్ తో కలిసి నాగులమల్యాల సతీష్ రక్తదానం చేశాడు.

# ఢిల్లీకి తరలిన కన్వీనర్ తాళ్లపల్లి మనోజ్ గౌడ్ బృందం

**సుల్తానాబాద్, డిసెంబర్ 09(నినాదం):** పెద్దపల్లి జిల్లా బీసీ జేఏసీ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ కార్యక్రమానికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు తాళ్ల పల్లి మనోజ్ గౌడ్, తాడూరి శ్రీమన్నారాయణ ఆ ధ్వర్యంలోమంగళవారం ఢిల్లీకి తరలివెళ్లారు. కేం ద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా చలో ఢిల్లీ కార్యక్రమం లో పాల్గొనటానికి రాజ్యసభ ఎం పీ టైగర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు బిసి జేఏసీ రాష్ట్ర కన్వీనర్లు, జిల్లా బీసీ నాయకులు ముకు మ్మడిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 42 శాతం రిజర్వేషన్ వెంటనే అ మలు చేయాలని సర్పంచ్ ఎలక్షన్స్ నోటిఫికేషన్ రద్దు చేయాలని,ఎన్నికల ప్రక్రియనునిలిపి వేయా లని తక్షణమే 42 శాతం రిజర్వేషన్ అమలు కో సం పార్లమెంట్లో కాంగ్రెస్, బిజెపి పార్టీ లు బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా వ్యాప్తం గా ఉన్న బీసీ సంఘాల నాయకులు చలో ఢిల్లీ కార్యక్రమానికి ముకుమ్మడిగా తరలి వెళ్లా రు.

# సీఎంఆర్ రైస్ సరఫర గడువులోగా పూర్తి చేయాలి
## కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి, డిసెంబర్09 (నినాదం):** రబీ సీజన్ కి సంబంధించి సీఎంఆర్ రైస్ సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి సిఎంఆర్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,రబీ సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సకాలంలో అందించాలని, సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు.జిల్లాలోని రైస్ మిల్లు లలో ఎఫ్.సి.ఐ నిబంధనల ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా త్వరితగతిన సి.ఎం. ఆర్.ను గడువు లోగా పూర్తి చేయుటకు ఎఫ్.సి.ఐ అధికారులకు సూచించారు. రైస్ మిల్లర్లకు సంబం ధించి రోజువారీగా రిజిస్టర్ నమోదు చేయాలని,గన్ని సంచుల కోతలు, నెంబర్స్ నమోదు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,మేనేజర్ శ్రీకాంత్,ఎఫ్.సి.ఐ డివిజనల్ మేనేజ ర్ రవి ప్రకాష్, మేనేజర్ ఎఫ్.సి.ఐ క్వాలిటీ కంట్రోల్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**గోదావరిఖని, డిసెంబర్ 9 (నినాదం):** అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా గోదావరిఖని రమేశ్‌నగర్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి సుతారి లక్ష్మన్ బాబు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం సోనియా గాంధీ చేసిన త్యాగం ప్రజలు ఎప్పటికీ మరువరని, ఆమె తెలంగాణ దేవతగా నిలిచారని అన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ సూచనలతో జిల్లా వ్యాప్తంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరబోయిన రవి యాదవ్, తాళ్లపల్లి నారాయణ గౌడ్, ఖలీం, అనిల్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కబడ్డీ జట్టుకు సిల్వర్ మెడల్
## ఆర్జీ వన్ క్రీడాకారులను అభినందించిన జీఎం లలిత్‌కుమార్



**గోదావరిఖని, డిసెంబర్ 9 (నినాదం):** కొత్తగూడెం లో నవంబర్ 28,30 తేదీల్లో జరిగిన కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలలో దేశవ్యాప్తంగా ఎనిమిది జట్లు పాల్గొనగా, సింగరేణి జట్టు సిల్వర్ మెడల్ సాధించింది. ఈ పోటీలో రామగుండం రీజియన్ వన్ కు చెందిన క్రీడాకారులు కైలసాకోటి శ్రీనివాస్,బుద్ధా శ్రీనివాస్,మీస హరీష్ పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు.వారి విజయాన్ని పురస్కరించుకొని జిఎం .లలిత్‌కుమార్ ప్రత్యేకంగా సన్మానించి పతకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉద్యోగులు క్రీడల్లో పాల్గొనడం వలన ఉత్సాహం పెరిగి, మనోబలాన్ని పెంపొందించుకోవచ్చు. మరింత మంది ఉద్యోగులు క్రీడల్లో రాణించాలని కోరుకుంటున్నానని చెప్పారు. ఎస్ఓ.టు జి.యం. చంద్రశేఖర్, ఎజియం ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# బోనీ కొట్టిన కాంగ్రెస్ పార్టీ
### పెద్దపల్లి నియోజకవర్గంలో ఆరుగురు సర్పంచులు ఏకగ్రీవం
### కాంగ్రెస్ బలపరిచే అభ్యర్థులనే ఎన్నుకోండి
### పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్, డిసెంబర్ 09(నినాదం):** పెద్దపల్లి నియోజకవర్గంలోని ఆరుగ్రామాలలో కాం గ్రెస్ పార్టీ అభ్యర్థులు సర్పంచులుగా ఏకగ్రీవంగా ఎ న్నికయ్యారు.సుల్తానాబాద్ మం డలం నారాయణ రావుపల్లి సర్పంచ్ గా నామని రాజిరెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ గా కొత్తూరి స్వరూప, రామునిపల్లి సర్పం చ్ గా సబ్బని అనసూయ, పెద్దపల్లి మండలం రాం పల్లి సర్పంచ్ గా కనపర్తి సంపత్ రావు,ఓదెల మం డలం పిట్టల ఎల్లయ్యపల్లిసర్పంచ్గా పిట్టల రవీం దర్, ఎలిగేడు మండలం ర్యాకల్ దేవుపల్లి గ్రామ సర్పంచ్ గా మద్దెల రమాదేవిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారందరికీ మంగళవారం సుల్తానాబా ద్ యశోద నరహరి ఫంక్షన్ హాల్లో వారికి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆ యన మాట్లాడుతూ,పెద్దపల్లి నియోజకవర్గంలో ఇ ప్పటికే అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్ర జలకు అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. ప్ర భుత్వానికి, ప్రజలకు వారధిగా ఉండే సర్పంచుల ను కాంగ్రెస్ పార్టీకి చెందిన వారిని ఎన్నుకుంటే మ రింత అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు చేరువ అవు తుందని చెప్పారు. ఏకగ్రీవ ఎన్నికకు సహకరించి న ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు వివిధ పక్షాల కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజు ల్లోనూస్థానిక సంస్థలఎన్నికల్లో ఇదే సాంప్రదాయా న్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.శాంతియు త, సమైక్య నినాదానికి సర్పంచులు ఏకగ్రీవ ఎన్ని కలు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేంద ర్, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు త దితరులు పాల్గొన్నారు



# అమరుల త్యాగం..కేసీఆర్ దీక్ష ఆవిర్భవించిన తెలంగాణ
## మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, డిసెంబర్ 9 (నినాదం):** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కేసీఆర్ ఆమరణ దీక్ష, అమరుల త్యాగాల ఫలితమని పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. డిసెంబర్ 9 విజయ్ దివస్ కార్యక్రమాలు గోదావరిఖనిలో ఘనంగా నిర్వహించారు.తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేసి, ప్రధాన చౌరస్తాలో అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం గోదావరిఖని ఎరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చందర్ మాట్లాడుతూ డిసెంబర్ 9 అనేది చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోయే రోజు అన్నారు.




"కేసీఆర్ దీక్ష లేకపోతే చిదంబరం అర్ధరాత్రి ప్రకటన వచ్చేదా? నవంబర్ 29 దీక్షా దివస్ లేకుంటే డిసెంబర్ 9 ప్రకటన ఉండేది కాదు" అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నవంబర్ 29, డిసెంబర్ 9, జూన్ 2 తేదీలు అత్యంత కీలకమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మూల విజయ్‌రెడ్డి, పాముకుంట్ల భాస్కర్, కుమ్మరి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, చెలకలపల్లి శ్రీనివాస్, బుర్రి వెంకటేష్, నారాయణదాసు, మారుతి, దొమ్మేటి వాసు, చల్లా రవీందర్ రెడ్డి, పిల్లి రమేష్, మేడి సదానందం, సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సోనియా గాంధీ
# జన్మదిన వేడుకలు



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 09(నినాదం):** పెద్దపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో స్థానిక ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణ వేణి సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ హాజరై మాట్లాడుతూ సోనియాగాంధీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షురాలుగా సుదీర్ఘకాలంగా పనిచేశారని అంతేకాకుండా యూపీఏ ప్రభుత్వంలో రెండుసార్లు ప్రధానమంత్రిగా అవకాశం వచ్చిన ఆ పదవిని తృణపాయంగా వదులుకొని మన్మోహన్ సింగ్ ని ప్రధానిగా చేసి భారతదేశంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఎన్నో సంస్కరణలు చేసిన ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకుపోతున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందని కొనియాడారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు బూతగడ్డ సంపత్,అమ్రేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి జగదీష్,బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు ఫణీంద్ర భూపతి,నక్క సతీష్,సంతోష్,మానుపాటి రవి, నల్లాల సురేష్,ఫయాజ్ మరియు మైనార్టీ నాయకులు నదీమ్, హకీమ్, ఫిరోజ్ ఖాన్,పసి,మసూద్ తదితరులు పాల్గొన్నారు.

# 1064 టోల్ ఫ్రీ నెంబర్‌తో అవినీతికి అడ్డుకట్ట
## కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### అక్రమాల నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలి
### అవినీతి నిరోధక వారోత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ



**పెద్దపల్లి ప్రతినిధి,డిసెంబర్ 09 (నినాదం)** 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయడం ద్వారా ప్రభుత్వ కార్యాలయాలు అవినీతికి అడ్డుకట్ట వేయవచ్చని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని ఆవరణలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి అవినీతి నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని విజిలెన్స్ వారోత్సవాలు పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యో గులు, అధికారులు తమ విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మనమంతా నిబద్ధతతో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవా లని కలెక్టర్ సూచించారు.అవినీతి అక్ర మాల నిర్మూలనలో అందరూ భాగస్వా మ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ కార్యాలయంలో ప్రజలను ఎవరైనా లంచం ఇవ్వమని వేధిస్తే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, ప్రభుత్వ అధికారులతో పని చేయించుకోవడం ప్రజల హక్కు , ఆ హక్కును లంచం తో కొనవద్దని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరికి ఏ పని కోసం ఒక రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రజలకు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విజిలెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖనిలో డిసెంబర్ 11న గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్



**గోదావరిఖని, డిసెంబర్ 9 (నినాదం):** ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా ఈనెల 11న గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో గ్రాండ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ నిర్వహించనున్నట్లు ఇంటర్ డినామినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రకటించింది. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో చైర్మన్ ఎం. మహిపాల్ రెడ్డి, సలహాదారులు ఐజయ్య వివరాలు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ప్రసంగికుడిగా ఫాస్టర్ రాజా హేబెల్, ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొననున్నట్లు తెలిపారు.ఈ వేడుకకు క్రైస్తవ భక్తులందరూ హాజరుకావాలని కోరారు. అనంతరం గ్రాండ్ క్రిస్మస్ పోస్టర్లను ఆవిష్కరించారు. సమావేశంలో ఫాస్టర్లు డిలైట్, రవిపాల్, సాల్మన్ రాజ్, ప్రహర్షి, జిమ్మీబాబు, దయానంద్ గాంధీ, విలాసాగరపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్‌గా విక్కీ యాదవ్



**నిజామాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం) :** ఆదిలాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ గా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విక్కీ యాదవ్ ను నియమించారు. ఈ మేరకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తనను ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ గా నియమించిన జాతీయ కార్యదర్శి రాష్ట్ర ఇంచార్జ్ ఖలీద్ కి, రాష్ట్ర అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు.

# మనిషి చివరి సేవ విద్యార్థులకు మార్గదర్శకం
### పార్థివ దేహం వైద్య విద్యార్థులకు అమూల్య పాఠ్య పుస్తకం
### సిమ్స్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ నరేందర్



**గోదావరిఖని, డిసెం బర్ 9 (నినాదం):** సిమ్స్ మెడికల్ కాలే జీలో దేహదాత మం దల రాజిరెడ్డికి మంగ ళవారం ఘనంగా నివాళులు అర్పించా రు. ఇటీవల మృతి చెందిన మంచిర్యాల జిల్లా చెందిన రాజిరెడ్డి పార్థివదేహాన్ని కుటుంబ సభ్యులు ఉన్నత భావాలతో మెడికల్ కళాశాలకు దానం చేశారు.అనాటమీ విభాగంలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నరేందర్, దేహదాత కుటుంబసభ్యులను అభినందిస్తూ ప్రశంసపత్రాలు అందజేశారు. పార్థివ దేహాలు వైద్య విద్యార్థులకు గొప్ప పాఠ్యపుస్తకాలంటూ దేహదాన సేవను ఆయన ప్రశంసించారు.దేహదానంలో సమన్వయం చేసిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు కూడా ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో వర్షి, వర్షిత్, హెచ్ఓడీ శశికాంత్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కల్పన, ఫౌండేషన్ సభ్యులు కె.ఎస్.వాసు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బందోబస్తులో అలసత్వం వద్దు
## గోదావరిఖని ఏసీపీ రమేష్



**గోదావరిఖని, డిసెంబర్ 9 (నినాదం):** గ్రామ పంచాయతీ మొదటి దశ పోలింగ్ నేపథ్యంలో మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాల్లో ఎన్నికల బందోబస్తు బాధ్యతలు నిర్వర్తించనున్న పోలీసులు దిశా నిర్దేశం చేశారు. పోలింగ్ బందోబస్తులో నిర్లక్ష్యం అసలు సహించబోదని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ సిబ్బందిని హెచ్చరించారు. రామగిరి పంక్షన్ హాల్‌లో ఎన్నికల విధులతో సంబంధం ఉన్న అధికారులకు సూచనలు ఇచ్చారు.ఎంసీసీ నియమాలు ఖచ్చితంగా పాటించాలని, సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు తెలియజేయాలని ఎం.రమేష్ ఆదేశించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఏఆర్ ఏసీపీ ప్రతాప్, మంథని సిఐ రాజు, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాదరావు, వన్ టౌన్ ఇన్స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, మైలా ఎస్ఐ పురుషోత్తం, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్‌కుమార్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజకుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు పాల్గొన్నారు.

# మొదటి దశ పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

## జిల్లా ఎన్నికల అధారిటీ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 9 (నినాదం)**

వనపర్తి జిల్లాలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి తెలిపారు.డిసెంబర్ 11న జరిగే మొదటి దశ ఎన్నికలను దృష్టిలోఉంచుకొని మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పోలింగ్ ముందు రోజు, పోలింగ్రోజు, పోలింగ్ తర్వాత చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో నిర్వహించనున్న మొదటి విడత 5 మండలాలు 87 గ్రామ పంచాయతీలు, 780 వార్డులకు గాను 5 గ్రామ పంచాయతీల సర్పంచి,104 వార్డు మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మిగిలిన 82 గ్రామ పంచాయతీ సర్పంచులు,675 వార్డు మెంబర్ల ఎన్నికలను పారదర్శకంగా సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.మొదటి విడత ఎన్నికలు నిర్వహించనున్న 5 మండలాల్లో డిసెంబర్ 9న సాయంత్రం 5 గంటల నుండి ప్రచార పర్వం ముగుస్తుందని, అంతేకాకుండా అన్ని వైన్ షాపులు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు మూసివేయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రిపోల్ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో పోలింగ్ సిబ్బందికి అవసరమైన పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్ బాక్సుల పంపిణీ, రూట్ వారిగా సిబ్బంది తరలింపు వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజు పోలింగ్ మేనేజ్మెంట్ పై పోలింగ్ సిబ్బందికి పూర్తి స్థాయి శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 936 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 1189 ఒపిఒలు వెరసి 2125 మంది సిబ్బందిని మూడవ ర్యాండమైజేషన్ ద్వారా ఆయా గ్రామ పంచాయతీలకు కేటాయించినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 9.00 గంటల వరకు పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకొని పోలింగ్ మెటీరియల్ తీసుకొని సాయంత్రం 5 గంటల లోపు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకునే విధంగా రూట్ వారిగా బస్సులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. డిసెంబర్ 11న ఉదయం 7 గంటల నుండి పోలింగ్ ప్రారంభించి మధ్యాహ్నం 1.00 గంట వరకు పూర్తి చేసుకొని అనంతరం అదే రోజు అక్కడే లెక్కింపు పూర్తి చేసి ఫలితాలు ప్రకటించే విధంగా సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు తగిన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అదేరోజు ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహించేందుకు నోటీస్ జారి చేసే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.పోలింగ్ కేంద్రంలో 144 సెక్షన్ అమలు, సమస్యాత్మక, సున్నితమైన ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్, 39 మంది మైక్రో అబ్జర్వలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ రోజున ప్రతి రెండు గంటలకు ఉదయం 9, 11, 1.00 గంట వరకు పోల్ శాతం ఎప్పటికప్పుడు తెప్పించుకొని టి.పోల్ లో నమోదు చేసే విధంగా ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలిపారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు ప్రణాళిక ప్రకారం ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రచారం ముగిసిన గ్రామాల నుండి ఇతర ప్రాంతాలకు సంబంధించిన వ్యక్తులను పంపించే విధంగా పోలీసు అధికారులకు సూచించినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ పర్యవేక్షించేందుకు కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.ఖీమ్యా నాయక్, ఎనికల వ్యయ పరిశీలకులు యం. శ్రీనివాసులు, డిపిఓ తరుణ్ చక్రవర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి రఘుపతి రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర రావు, జిల్లా రవాణ అధికారి మానస, నోడల్ అధికారులు తదితరులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు

# ప్రభుత్వ సేవల్లో పారదర్శకతతో అవినీతి నిర్మూలన

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):**

ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, నైతికతను పెంపొందించడం ద్వారా అవినీతి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచే దిశగా అవినీతి నిరోధక శాఖ పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవినీతి నిర్మూలన వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబరు 3 నుంచి 9 వరకు అవినీతి నిర్మూలన వారోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ విభాగాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో సేవలు పొందే ప్రతి పౌరుడు అవినీతి విషయమై జాగ్రత్తగా ఉండాలని, ఏదైనా అవినీతి ఘటనలు గమనించినప్పుడు వెంటనే అవినీతి నిరోధక శాఖకు తెలియచేయాలని సూచించారు. పారదర్శక పరిపాలనకు ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగి తాను చేయాల్సిన ప్రభుత్వ సేవలకు లంచం అడిగితే ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ 1064కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎసిబి డిఎస్పీ సాంబయ్య, సిఐ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నిక ఏదైనా కాంగ్రెస్‌దే విజయం

- గ్రానైట్ పేరిట గత బిఆర్ఎస్ పాలకులు చీకటి దందా
- సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులదే గెలుపు
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్, డిసెంబర్ 9(నినాదం)**



ఇకనుంచి సర్పంచ్ నుంచి మొదలుకొని ఎంపీటీసీ జెడ్పిటిసితో పాటు ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి సుపరిపాలన గ్రామాలకు శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కరీంనగర్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఇక కనుమరుగవుతాయని ఆరోపించారు. ఇక ఆయా పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బిఆర్ఎస్ బిజెపి దుకాణం బంద్ కాబోతుందని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో గ్రానైట్ పరిశ్రమ పేరిట గత బిఆర్ఎస్ పాలకులు కోట్లాది రూపాయల దోచుకుతిన్నారని మండిపడ్డారు. కరీంనగర్లోని మైత్రి హోటల్ మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెలిచాల రాజేందర్రావు మాట్లాడారు. కరీంనగర్ నియోజకవర్గంలోని కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూపర్ సుపరి పాలన అందిస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. 8 లక్షల కోట్ల అప్పున్న ప్రజా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు బ్రహ్మాండంగా కొనసాగుతున్నాయని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక మహత్తర పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ సన్నబియ్యం పంపిణీ రేషన్ కార్డులు అందజేత రైతు భరోసా ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడం ఆర్టీసీలు అద్దె బస్సు అద్దె బస్సుల ను అందించి వాటికి యజమానులుగా చేయడం గ్రామాలను అన్ని రంగాల్లో తీర్చిదిద్దడం వంటి అనేక మహత్తరమైన అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్నారని రాజేందర్రావు తెలిపారు. కరీంనగర్ రూరల్ మండలం కొత్తపల్లి మండలంలో 20 గ్రామాల్లో కాంగ్రెస్ బలపరుస్తున్న అభ్యర్థులను ప్రజల అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఖాయమని తాను పర్యటించిన సమయంలో ఇదే విషయాన్ని ప్రజలు వెల్లడించారని తెలిపారు. బావు పేటను గత బిఆర్ఎస్ పాలకులు గ్రానైట్ పేరిట అడ్డగా మార్చుకొని కోట్లాది రూపాయలు దోపిడీకి పాల్పడ్డారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఇకపై అలాంటి ఆటలు సాగవని దోపిడీకి పాల్పడే వారిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. వారి తాట తీయడం ఖాయమని హెచ్చరించారు. కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలబడాలని పేర్కొన్నారు. కరీంనగర్ నియోజకవర్గంలో బద్ది పెల్లి బహుదూర్ఖాన్పేటలో పైలెట్ ప్రాజెక్టు కింద ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తున్నామని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ గడ్డను కాంగ్రెస్ అడ్డగా తీర్చిదిద్దుతానని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. సర్పంచ్ తో పాటు ఎంపీటీసీ జెడ్పిటిసి ఏ ఎన్నిక వచ్చిన కాంగ్రెస్ పార్టీదే విజయం ఖాయమని కరీంనగర్ ను కాంగ్రెస్ అడ్డాగా తీర్చిదిద్దుతామని రాజేందర్ రావు వెల్లడించారు. కరీంనగర్ రూరల్ కొత్తపెల్లి మండలాల్లో అన్ని గ్రామాలను సందర్శించానని సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని ప్రజలు స్పష్టం చేశారని రాజేందర్రావు తెలిపారు. సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని అత్యధికంగా సర్పంచ్ స్థానాలను సాధించి తీరుతామని పేర్కొన్నారు.

# మరో భారీ ప్రాజెక్ట్‌లో దీపికా పదుకొణె

## త్వరలోనే అధికారిక ప్రకటన

బాలీవుడ్ నటి దీపికా పదుకొణె మరో భారీ ప్రాజెక్ట్‌లో భాగమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే అల్లు అర్జున్, అట్లీ సినిమాతో అలరించేందుకు సిద్ధమైన ఆమె ఇప్పుడు మైథలాజికల్ ప్రాజెక్ట్‌లో భాగమైనట్లు సమాచారం. బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అమర్ కౌశిక్ తెరకెక్కించిన 'స్త్రీ 2' భారీ విజయం తర్వాత విక్కీ కౌశల్ హీరోగా 'మహావతార్' చిత్రం తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడీ ప్రాజెక్ట్‌లోకి చిత్రబృందం దీపికను తీసుకోనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆమెతో చర్చలు జరిపినట్లు బాలీవుడ్ మీడియా పేర్కొంది. పరశురాముడి జీవితం ఆధారంగా తెరకెక్కనున్న ఈ సినిమాలో దీపిక పాత్రకు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుందని.. ఆమె కచ్చితంగా ఆ పాత్రకు వందశాతం న్యాయం చేస్తుందని మూవీ యూనిట్ భావించిందట. ఈమేరకు ఆమెతో చర్చలు జరుపుతున్నారని వార్తలు వస్తున్నాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ఆరు నెలల నుంచి దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఇది ఎంతో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ అని అన్నారు.



NINADAM CINEMA

# చిరంజీవి శత్రువునైనా క్షమిస్తారు



-అనిల్ రావిపూడి

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీబిజీగా ఉన్నారు. భోళా శంకర్ తర్వాత కొంత విరామం తీసుకున్న ఆయన, ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. అందులో భాగంగా దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'మనశంకర వరప్రసాద్ గారు' సినిమా ముందుగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దాదాపు షూటింగ్ పూర్తిచేసుకున్న ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా రిలీజ్ అవ్వనున్నట్లు సమాచారం.చిరంజీవి–అనిల్ రావిపూడి కాంబో మూవీలో లేడీ సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, విక్టరీ వెంకటేష్ గెస్ట్ రోల్ లో నటించబోతున్నారట. ఇప్పటికే విడుదలైన 'మీసాల పిల్లా' పాటకు అభిమానుల నుంచి భారీ స్పందన వస్తోంది. ఇదిలా ఉంటే.. తాజాగా ఒక ఇంటర్వ్యూలో దర్శకుడు అనిల్ రావిపూడి ఈ సినిమా వెనుక ఉన్న ఆసక్తికర విషయాలను బయట పెట్టారు. గతంలో చిరంజీవితో మరో సినిమా చేయాల్సి ఉందని, అయితే డేట్స్ సమస్యల వల్ల ఆ సినిమా జరగలేదని చెప్పారు.అనిల్ రావిపూడి మాట్లాడుతూ.. 'అనవసరంగా డిలే అవుతుండడంతో, చిరంజీవి గారికి చెప్పకుండా నేనే వెళ్లిపోయా. సడన్‌గా ప్రాజెక్ట్ నుండి జంప్ అయ్యాను'అని అనిల్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. దీనిపై యాంకర్ ప్రేమ 'మిమ్మల్ని క్షమించి మళ్లీ మీతో సినిమా చేస్తున్నారా?' అని అడగగా, అనిల్ స్పందిస్తూ 'అదే చిరంజీవి గారి గొప్పతనం. అతడు సినిమాను చాలా ప్రేమిస్తాడు. టెక్నీషియన్స్ కూడా గౌరవిస్తాడు. మొదటిసారి కలిసిన రోజే ఈ కుర్రోడిలో ఏదో ఒక విషయం ఉంటుంది అన్న ఫీల్ వచ్చేసిందని చిరు చెప్పేవారు'' అని వెల్లడిరచారు. ఇక అనిల్ మాట్లాడుతూ.. 'నేను కూడా చిరంజీవి గారితో సినిమా చేయాలని సంక్రాంతి వస్తున్నాం సినిమా సక్సెస్ అయిన తర్వాత మెగాస్టార్ ను కలిసాను. మీతో సినిమా చేయాలి సార్.. కచ్చితంగా ఈసారి సినిమా చేస్తా. ఎలాంటి కోపం లేకుండా చాలా ఎక్సైట్ మెంట్ తో గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. చిరంజీవి గారి దగ్గర ఎలాంటి కోపం ఉండదు. వేరే హీరో అయితే మనసులో పెట్టుకునేవారేమో.. కానీ చిరంజీవి గారు మాత్రం అలా కాదు. నాలుగు తరాలను చూసిన మెగాస్టార్ అయినా.. ఇప్పటికీ అందరినీ ప్రేమతో చూస్తారు. శత్రువుకు కూడా పాజిటివ్‌గా స్పందిస్తారు. ఆ ఓపికే ఆయన గ్రేట్‌నెస్.'' అంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. చిరంజీవితో పని చేస్తున్న అనుభవం గురించి అనిల్ మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు స్క్రీన్ పై చూసిన ఆయనను నేను డైరెక్ట్ చేస్తున్నా అంటే అదృష్టం. చిరంజీవి ఒక సెన్సేషన్. ఆయనను చూసి ఎంతో మంది ఇండస్ట్రీలోకి వచ్చారు. ఓ కామన్ మ్యాన్‌గా ప్రారంభమైన ప్రయాణం.. మెగాస్టార్‌గా ఎదిగి తెలుగు సినీ పరిశ్రమను ఏలుతున్నారు. ఆయన ఒక జనరేషన్‌కు ప్రేరణ.' అంటూ మెగాస్టార్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

# అఖండ 2 విడుదలకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్



ప్రస్తుతం టాలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ అవైటెడ్ సినిమాల్లో అఖండ 2 ఒకటి. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ సినిమా విడుదల కోసం నందమూరి ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నందమూరి బాలకృష్ణ హీరో డైరెక్టర్ బోయపాటి శ్రీను ఈ మూవీని రూపొందించారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్ సినిమాపై మరింత హైప్ క్రియేట్ చేశాయి. ఇందులో బాలయ్య నట విశ్వరూపం చూపించనున్నారని ముందు నుంచి పోస్టర్స్, టీజర్ పై బజ్ క్రియేట్ చేశారు మేకర్స్. డిసెంబర్ 5న ఈ సినిమా విడుదల కావాల్సి ఉంది. అప్పటికే బాలయ్యతోపాటు చిత్రయూనిట్ సైతం జోరుగా ప్రమోషన్స్ నిర్వహించారు. కానీ చివరి క్షణంలో ఈ సినిమా విడుదలను వాయిదా వేశారు. ఫైనాన్షియల్ వివాదాల కారణంగా ఈ సినిమా రిలీజ్ అగిపోయింది.14 రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ నుంచి తమకు రావాల్సిన రూ.28 కోట్ల బకాయిని చెల్లించేవరకు అఖండ 2 సినిమాను నిలిపివేయాలని బాలీవుడ్ నిర్మాణ సంస్థ ఈరోస్ ఇంటర్నేషనల్ మద్రాసు హైకోర్టును ఆశ్రయించింది. ఈరోస్ వాదనలతో ఏకీభవించిన కోర్టు అఖండ2 సినిమాపై స్టే విధించింది. ఇప్పుడు సినిమాకు సంబంధించిన ఫైనాన్షియల్ సమస్యలు అన్ని క్లియర్ అయ్యాయి. దీంతో అఖండ 2 సినిమా విడుదలకు మద్రాసు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పుడు ఈ చిత్రాన్ని వీలైనంత త్వరగా రిలీజ్ చేయాలని భావిస్తున్నారట మేకర్స్. ప్రస్తుతం ఫిల్మ్ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం అఖండ 2 చిత్రాన్ని డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. రెండు తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 11న రాత్రి నుంచి ప్రీమియర్ షోలు పడనున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ సినిమా విడుదల పై అధికారిక ప్రకటన రానున్నట్లు తెలుస్తోంది .

# పవన్ కల్యాణ్ ఎవరికి తలవంచడు

## సహజ నటి జయసుధ



మెగా ఫ్యామిలీతో సహజ నటి జయసుధకు బలమైన అనుబంధం ఉంది. మెగాస్టార్ చిరంజీవి, నాగబాబుతోనే కాకుండా పవన్ కల్యాణ్‌తో కలిసి ఆమె పలు చిత్రాల్లో నటించారు. వారి మాదిరిగానే ఆమె కాంగ్రెస్ పార్టీలో కొనసాగి రాజకీయ జీవితాన్ని ముందుకు కొనసాగించారు. సికింద్రాబాద్ ఎమ్మెల్యేగా సేవలు అందించారు. తాజాగా ఆమె రాజకీయాలకు దూరంగా ఉంటూ ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారు.సినిమా పరిశ్రమలో బలమైన పాత్రలు వేస్తూ నటిగా కొనసాగుతున్నారు. వివాదాలకు పూర్తిగా దూరంగా ఉండే ఆమె..తాజాగా ఏపీలో ఓ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె పవన్ కల్యాణ్ వ్యక్తిత్వం గురించి, ఆయన ప్రొఫెషనల్ విజన్ గురించి మంచి మాటలు చెప్పారు. ప్రస్తుతం ఆ వీడియో వైరల్ అవుతున్నది. జయసుధ చెప్పిన మాటల విషయానికి వస్తే..పవన్ కల్యాణ్ వండర్‌ఫుల్ మ్యాన్. ఆయన యాటిట్యూడ్ విషయంలో యాక్టింగ్ ఉండదు. ఇప్పుడు డిప్యూటీ సీఎం అయినా.. అప్పుడు ఎలా ఉన్నాడో ఇప్పుడు అలానే ఉన్నాడు. ఆయనలో ఎలాంటి మార్పు లేదు. సినిమా రంగంలో ఎవరికీ తలవంచలేదు. రాజకీయ రంగంలో కూడా ఎవరికి తలవంచడం



లేదు. తనకు ఓ స్టయిల్ ఉంది. తనకు కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి. తనకు పట్టుదల ఉంది కాబట్టే రాజకీయాల్లో అందర్నీ ఎదురించి నిలబడగలిగాడు. పవన్ కల్యాణ్ కాకుండా వేరే వాళ్లు ఉంటే.. ఇప్పటికే వెళ్లిపోయి ఉండే వారు అని సహజ నటి జయసుధ అన్నారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787